ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త


మంగళవారం 08, జూలై 2025 | 16 పేజీలు



## మొక్కలు నాటే కార్యక్రమంలో ప్రజలు పాల్గొనాలి

వనమహోత్సవంలో మొక్కలు నాటిన మంత్రి తుమ్మల

16వ పేజీలో...




# వారసత్వానికి వెళితే.. అవమానించారు

## ఎకరాకి 50వేలు కావాలన్నారు

**పినపాక నియోజకవర్గం/ప్రభాతవార్త :** మణుగూరు రెవెన్యూ లీలలు ఒకటొకటిగా బయటికొస్తున్నాయి. గడచిన రెండురోజులుగా ప్రభాతవార్త అందిస్తున్న కథనాల క్రమంలో ఈరోజు మందపాటి వీరవెంకట సత్యనారాయణరాజు అనే ఓ బాధితుడు బయటికొచ్చి తన ఆవేదన చెప్పుకున్నారు. ఈయన మాతృమూర్తి దివంగత మందపాటి సూర్యనారాయణమ్మ కు ఇక్కడి తిర్లాపురం రెవెన్యూ గ్రామ పరిధిలోని సర్వే నెంబర్లు 128,129,141/ఆ ల్లో 5.28 ఎకరాల పట్టాభూమి ఉన్నది. పాస్‌బుక్ నెంబర్:టి 27170090087 పై ఖాతా నెంబర్ : 360 కింద వీరి కుటుంబానికి ఇది ఎన్నో దశాబ్దాల కాలంగా ఉన్న ఆస్తి. కాగా 18.05.2023 న ఆమె మరణించారు. ఈమెకున్న ఒకే ఒక మగ సంతానం సత్యనారాయణరాజు. దీంతో తన తల్లి పేరిట ఉన్న పై భూమిని తనకు వారసత్వంగా రికార్డు హక్కులిమ్మని "ఆ" తహశీల్దార్‌ని కలిసి విజ్ఞప్తి చేశారు సత్యనారాయణ.

- మావి పూర్వపు పట్టాభూములు
- అయినా తహశీల్దార్ కనికరించలేదు
- కనీస మానవత్వంలేని అధికారి
- ఇలాటి దురాగతాలు కోకొల్లలు
- బాధితుడు ఎంవివిఎస్ రాజు ఆరోపణ



2 లో..




# ప్లాంటేషన్ పోడు వద్ద.. ఉద్రిక్తత

## పోడు సాగును అడ్డుకున్న ఫారెస్టు అధికారులు

**ప్లాంటేషన్ పోడును సందర్శించిన డీఎఫ్‌వో**

కారేపల్లి జులై 7 ప్రభాతవార్త

సింగరేణి మండలం మాణిక్యారరాఎర్రబోడు ఊటవాగు సమీపంలోని ప్లాంటేషన్ పోడు లో సోమవారం ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ప్లాంటేషన్ పోడుకు ప్రత్యామ్నాయం పోడు చూపుతామని 2020 సంవత్సరంలో 60 మంది పోడు దారుల నుండి 50 హెక్టార్ల పోడును సేకరించిన ఫారెస్టు అధికారులు, బాధితులకు ప్రత్యామ్నాయ పోడు చూపకుండా తాత్సర్యం చేయటంతో ఐదేండ్లుగా పోడు వివాదం రగులుతునే ఉంది. అధికారులు, ప్రజాప్రతినిధులు పోడు సమస్యకు పరిష్కారం చూపుతామని కాలం వెళ్లదీస్తుండటంతో చేసేది లేక పోడుదారులు తమ పోడును సాగు చేసుకోవటానికి ప్లాంటేషన్ ప్రాంతానికి చేరుకోని ప్లాంటేషన్ పోడులో అరకలు కట్టి సాగు ప్రారంభించారు. విషయం తెలుసుకున్న ఫారెస్టు అధికారులు ఆప్రాంతానికి వెళ్ళి పోడుసాగుదారులను అడ్డుకున్నారు. దీంతో పారెస్టు, పోడుదారుల మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. అదే క్రమంలో హక్కు పత్రాలు ఉన్న రైతు తమ పోడులో



2వ పేజీలో...

# కేటీపీఎస్ 5,6 దశల కర్మాగారాలను సందర్శించిన టి జి జెన్కో డైరెక్టర్లు

**పాల్వంచ, జులై 7 ప్రభాతవార్త:** పాల్వంచలోని కేటీపీఎస్ 5 6 దశల కర్మాగారాలను టీజీ జెన్కో డైరెక్టర్‌లు వై రాజశేఖర్ రెడ్డి, బి లక్ష్మయ్య సోమవారం సందర్శించారు కర్మాగారంలోని ఐదో దశలో ఇటీవల ఓవరాల్ కార్యక్రమాలు పూర్తి చేసిన నేపథ్యంలో నూతనంగా డైరెక్టర్



16 లో..

# వారసత్వానికి వెళితే అవమానించారు

(మొదటి పేజీ తరువాయి..)

"విరాసత్" కింద తన అబ్యర్ధన ఆమోదించాలని కోరారు. విరాసత్ అనే పదానికి ఆస్తి,సంపద,బాధ్యతల హక్కులు వారసత్వంగా (ఇన్‌హెరిటెన్స్) బదిలీ చేయమని అర్ధం. వాస్తవానికి ఈ ప్రాంతం షెడ్యూల్డ్ ఏరియాలోనిదైనప్పటికీ గిరిజనేతర కుటుంబ వారసత్వ హక్కు మార్పిడికి సైతం గిరిజన చట్టాలు వెసులుబాటు కల్పించాయి. అందువల్ల తనతల్లిగారి పేరిట ఉన్న 5.28 ఎకరాలను తనకు విరాసత్‌గా బదిలీ చేయాలని విజ్ఞప్తి చేయగా, "ఆ" తహశీల్దార్ కనీస కనికరం చూపకుండా, ఉన్నతకుటుంబాల వ్యక్తులు అందునా ఆయన 2005 దాకా ఎంపిటిసి గా పనిచేసిన అనుభవజ్ఞులనే స్పృహయినా లేకుండా "లంచం" డిమాండ్ చేశారా ఆఫీసర్. ఈవిషయాన్ని రాజు స్వయంగా ప్రభాతవార్త వద్ద ఆరోపించారు. ఎకరాకు రూ.50 వేలిస్తే మాత్రమే వారసత్వపు హక్కులు కల్పిస్తానంటూ తెగేసి చెప్పడంతో తాను బిత్తర పోయానని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సమాజంలో తానొక గౌరవ స్థానంలో ఉండగా తనకే ఇలాటి అవమానం జరిగిందంటే ఇక సామాన్యుల పరిస్థితి ఏమిటని రాజు ప్రశ్నించారు. తాను రెవెన్యూని కోరినది న్యాయబద్ధమైనప్పుడు, తన తల్లి ఆస్తి తనకు వారసత్వంగా సంక్రమించాల్సిన పరిస్థితుల్లో ఇలా లంచాలు తానెందుకివ్వాలని దుయ్యబట్టారు.

### పట్టువిడుపు లేనప్పుడే సమస్యలు

ఇంతకుముందు మేమిచ్చిన కథనాల్లో దొంగ పార్టేషన్లు లేదా బోగస్ వారసత్వాల ద్వారా ఏజన్సీలోని కొందరు గిరిజనేతరులకు అక్రమ పట్టాలిచ్చారనే అంశాన్ని బహిర్గతం చేశాం. అంత మాత్రాన చిన్న సన్న కారు రైతుల ప్రయోజనాలకు మేం వ్యతిరేకం కాదు. ఏజన్సీ చట్టాల వల్ల పేద గిరిజనులు అవస్థలు పడటం ధర్మం కానేకాదు. చట్టం వేరు ధర్మం వేరు. ప్రతీ చట్టం ధర్మాన్ని నిలబెడుతుందా అంటే ఏమో.,అవుననీ అనలేం. కాదనీ తోసిపుచ్చలేం. ఈ ధర్మ సంకటానికి సంపూర్ణ సమాధానం ఎప్పటికీ దొరకదు. సరే దీన్ని కాసేపు పక్కనపెడితే చట్టాల వల్ల పేద గిరిజన కుటుంబాలు భూహక్కులు లేకుండా ఇబ్బందులు పడకూడదు. ఎన్నో ఏజన్సీ మండలాల్లో బడా గిరిజనేతర భూస్వాములు పదుల సంఖ్యలో అక్రమంగా ఆర్ఓఆర్‌లు పొందుతున్నారు. అలాంటప్పుడు చిన్నచిన్న వారి జోలికి వెళ్లకూడదు. అందరూ సంతోషంగా జీవించాలి. మణుగూరుకి సంబంధించి మొన్న సోమవారం మేం అందించిన కథనంలోని వ్యక్తులు చిన్నకుటుంబాలవారే. కాబట్టి వీరేమీ దేశద్రోహనేరానికి పాల్పడ్డట్టు కానేకాదు. అది వారి కనీస అవసరం. అందుకు అందరం సహకరించాల్సిందే. ఐతే..ఎవరికైతే న్యాయంగా చట్టబద్ధంగా రెవెన్యూవారు పనిచేయాలో అలాంటి వారి విషయంలో కూడా ఇలా కఠినంగా వ్యవహరిస్తూ డబ్బుకోసం వ్యక్తిత్వాల్ని పోగొట్టుకున్నప్పుడు ఈ అధికారుల మీద తిరుగుబాటు మొదలవుతుంది. అప్పుడే వీళ్ల అవినీతి వీధినపడుతుంది. పట్టేచోట పట్టాలి..వదిలేచోట వదలాలి అనే సిద్ధాంతాన్ని పక్కనపెట్టేస్తే, ఇది అందరికీ అవస్థలు తెచ్చిపెడుతుంది. ఇప్పుడిదే జరిగింది. అన్ని హక్కులూ ఉన్న సత్యనారాయణరాజు ని లంచం డిమాండ్ చేసిన కారణంగా ఇలాంటివారింకెందరో ఉన్నందున, అందరూ కలిసి ఇప్పుడు "ఆ" తహశీల్దార్ వెంట పడుతున్నారు. ప్రతీదాన్నీ పదునైన గునపాలతో తవ్వితీస్తున్నారు. ఈ యుద్ధంలో చిన్నచిన్న వారు చిక్కుకుపోతారు. పట్టువిడుపు లేకపోతే ఇలాంటి సమస్యలే ఎదురవుతాయి. ఎల్‌టిఆర్ జడ్జిమెంట్లు పొందిన వారి హక్కుల్ని పక్కనెట్టి.,అర్హతలేని వారిని అందలం ఎక్కించారనేది మరేదో పెద్ద సమస్య కూడా తెరమీదికొచ్చే పరిస్థితులున్నాయి. పనిలో పనిగా ఐబి అధికారులు ఆరా తీస్తున్నారు. ప్రభుత్వ భూములకు సంబంధించి "ఆ" తహశీల్దార్ ఎన్నిచోట్ల ఎన్ని బోర్డులు పాతారు, ఎన్ని పీకారు, ఎందుకు పీకారు, అనే కోణంలో ఆరాతీస్తున్నట్లు తెలిసింది.



# తహసీల్దార్‌ను కలిసిన సిపిఐ మండల సమితి

చింతకాని ప్రభాతవార్త

చింతకాని మండల తాసిల్దార్ గా బాధ్యతలు చేపట్టిన టీ.కరుణాకర్ రెడ్డి గారిని సిపిఐ చింతకాని మండల సమితి ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి దూసరి గోపాలరావు సిపిఐ జిల్లా నాయకులు పావులూరి మల్లిఖర్జునరావు పగిడిపల్లి ఏసు కూచిపూడి రవి సింగారపు సత్యనారాయణ సిపిఐ మండల నాయకులు మార్గం శ్రీనివాసరావు దొబ్బల వెంగళరావు పదిలం వెంకటనరసయ్య కన్నెబోయిన నరసింహారావు కొల్లి రవి గోగుల ఆదినారాయణ ఆవుల పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

# ప్లాంటేషన్ పోడు వద్ద ఉద్రిక్తత

(మొదటి పేజీ తరువాయి..)

ఎరువులు వేయటానికి వెళ్లుతుండగా అతనిని సైతం ఫారెస్టు అధికారులు ఆపటంతో రైతులు అగ్రహంతో వాగ్వివాగం దిగారు. ప్లాంటేషన్ కు తమ పోడును ఇస్తే ఫారెస్టు అధికారులు తమను మోసం చేసి పేదలమైన తమకు పోడు భూమి లేకుండా చేశారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తాము గతంలో సాగు చేసిన పోడును తమకే కావాలని పట్టుపట్టారు. విషయం తెలుసుకున్న జిల్లా ఫారెస్టు అధికారు ప్లాంటేషన్ ప్రాంతానికి చేరుకోని విచారించారు. డీఎఫ్‌వో పోడుదారులు తమ సమస్యను విన్నవించారు. ప్లాంటేషన్ చుట్టు హక్కుపత్రాలు ఉన్న పోడు ఉందని వాటికి తమ భూములే రికార్డులలో హద్దులుగా ఉన్నాయని డీఎఫ్‌వో చూపారు. ప్లాంటేషన్‌కు కొంత భూమి ఇస్తే తమ సమస్య శాశ్వతంగా తీరుతుందని ఆశిస్తే ఫారెస్టు అధికారులు అసలుకే ఎసరు పేడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను కొత్తగా వచ్చానని రెండు రోజులలో దీనిపై విచారిస్తాని అప్పటి వరకు ప్లాంటేషన్ లోకి వెళ్లవద్దని పోడుదారులను కోరారు. తాము సాగు చేయకుండా ప్లాంటేషన్ వద్దనే ఉంటామని సమస్యలను త్వరితగతిని పరిష్కరించాలని కోరారు.ప్లాంటేషన్ పోడు బాధితులకు న్యాయం చేయాలి !! ప్రజాసంఘాలుప్లాంటేషన్ పోడు బాధితులకు ప్రత్యామ్నాయ పోడు చూపు వారి న్యాయం చేయాలని ప్రజాసంఘాల నాయకులు కొండెబోయిన నాగేశ్వరరావు, వజ్జా రామారావు, కే.నరేంద్ర లు డిమాంఢ్ చేశారు. ప్లాంటేషన్‌లో 23 మంది రైతులు నష్టపోయారని వారికి ప్రత్యామ్నాయం చూపాల్సిన ఫారెస్టు అధికారులు తాత్సర్యంలో సమస్య జఠిలం అయిందన్నారు. ప్రభుత్వం పోడు భూములకు పట్టాలిచ్చే క్రమంలో ప్లాంటేషన్ పోడు దారుల భూములను సైతం సర్వే చేశారని కాని వారికి పట్టాలివ్వలేదన్నారు. పేదలకు న్యాయచేయాలని లేదంటే వారికి మద్దతుగా అందోళనకు సైతం సిద్దమని హెచ్చరించారు.

# ఆర్థిక స్వావలంబన వైపు మహిళల అడుగులు

- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మహిళల చేత మహిళల కొరకు నిర్వహిస్తున్న ఇందిరా మహిళా శక్తి విజయోత్సవ సంబరాలు జిల్లాలో ఘనంగా జరగాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు.మహిళాశక్తి విజయోత్సవ సంబరాలను విజయవంతంగా నిర్వహించడానికి జిల్లా స్థాయిలో సోమవారం కలెక్టరెట్‌లో ఏర్పాటుచేసిన జిల్లా సమైక్య సమావేశానికి అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్‌తో కలిసి కలెక్టర్ హాజరై విజయోత్సవ సంబరాల ఆవశ్యకత అలాగే నిర్వహణ గురించి దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కోటి మహిళల్ని కోటీశ్వరులుగా చేయాలన్న సంకల్పంలో భాగంగా స్వయం సహాయక సంఘాల మహిళలను అన్ని అంశాల్లో సాధికారతపరచడానికి అలాగే స్వయం సహాయక సంఘాల సభ్యులను కోటీశ్వరులుగా మార్చడానికి అనేక జీవనోపాధి కార్యకలాపాలను అమలు చేయాడానికి ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాన్ని ప్రారంభించదన్నారు.ఇందులో భాగంగా స్వయం సహాయక సంఘాల సభ్యులకు రుణాలను అందిస్తూ వివిధ యూనిట్ల ఏర్పాటుకు ప్రభుత్వం సహకారం అందిస్తుందన్నారు.మహిళాశక్తి కార్యక్రమం ద్వారా లబ్దిపొందిన మహిళలను ఆదర్శంగా తీసుకోని జిల్లాలోని అన్ని సంఘాల మహిళలు ఆర్ధికంగా బలోపేతం కావాలన్నారు.ఈ ఉద్దేశ్యంతోనే జరగనున్న విజయోత్సవ సంబరాలు జిల్లాలో ఘనంగా జరగాలన్నారు.ఇందుకోసం.. సోమవారం జిల్లా జిల్లాస్థాయిలో. 8వ తేదీన మండల స్థాయిలో, 9వ తేదీన గ్రామస్థాయిలో సమావేశాలను ఏర్పరిచి సభ్యులకు అవగాహన కల్పించాలన్నారు.ఈనెల 10నుండి 16వ తేదీ వరకు జరిగే ఈ సంబరాల్లో నియోజకవర్గల వారీగా వడ్డీ లేని రుణాలు, ప్రమాద భీమా, లోన్‌భీమా కి సంబందించిన చెక్కుల పంపిణి, కళాజాత ద్వారా అవగాహన కార్యక్రమాలు ఉంటాయన్నారు. ఈ సంబరాల్లో మహిళా శక్తి పథకంద్వారా లబ్దిపొందిన మహిళలు తమ విజయాలను తోటి మహిళలతో పంచుకోవాలని, స్వయం సహాయక సభ్యులు ఆదర్శంగా తీసుకోని ఆర్ధిక స్వాలాంబన వైపు అడుగులు వేయాలన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు డిఆర్‌డిఏ నూరుద్దీన్, డిపిఎమ్‌లు, ఏపిఎమ్‌లు, స్వయం సహాయక సభ్యులు పాల్గొన్నారు.

# మందకృష్ణ ఉద్యమ స్ఫూర్తి అజరామరం

## ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలు



చింతకాని, ప్రభాతవార్త

గత 31ఏళ్లుగా అనేక సామాజిక మానవతా ఉద్యమాలతో తెలుగునేలను పునీతం చేసిన చరిత్ర ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి ఉందని, మందకృష్ణ ఉద్యమ స్ఫూర్తి అజరామరం అని ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పగిడిపల్లి రవీందర్ మాదిగ అన్నారు. మండల పరిధిలో నేరడ గ్రామంలో ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షులు కోట శంకర్ అధ్యక్షతన ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవం,మందకృష్ణ పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా సందర్భంగా మండల అధ్యక్షుడు చిర్ర ఉపేందర్ మాదిగ,ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కోట రవి హాజరై నూతన దిమ్మెను ప్రారంభించి దండోరా పథకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...పాలకుల కుట్రలను చేదిస్తు, ఉద్యమ ద్రోహుల వెన్నుపోట్లను భరిస్తూ, స్వార్థపరుల కల్పించే అడ్డంకులను ఎదుర్కొంటూ ఎమ్మార్పీఎస్ ఉద్యమం 30ఏండ్లుగా సజీవంగా నిలబడిందంటే మంద కృష్ణ మాదిగ సమర్థవంతమైన నాయకత్వమే కారణమన్నారు.సమాజంలో నెలకొని ఉన్న సామాజిక ఆర్థిక రాజకీయ అసమానతలను రూపుమాపి సాంఘిక సమానత్వం సాధించడమే ఎమ్మార్పీఎస్ ఉద్యమ గమ్యమని, సమాజహితం కోసం పునరంకితం అవుతామన్నారు.అనంతరం కేక్‌ను కట్ చేసి మిఠాయిలను పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో పెరిక నందు, ఏజోబు శంకర్, కోట శివాజీ, వంకాయల రాంబాబు, కనకపుడి శంకర్, కిన్నెర నాగయ్య, గుండెపోగు అకిల్, గుండెపోగు నరేష్, ఎమ్మార్పీఎస్ గ్రామ ఉపాధ్యక్షులు గుండెపోగు సురేష్, ప్రసార కమిటీ సభ్యులు పెరిక ప్రవీణ్, కనకపుడి సురేష్, ఏర్పుల ప్రశాంత్, మెరుగు శంకర్, కనకపుడి శివకృష్ణ, కనకపుడి శంకర్, నామవరపు వినోద్,గుండెపోగు ప్రభాకర్, గుండెపోగు మురళి కోట వీరయ్య, ఏసి పోగు రాంబాబు, కన్నెగంటి ముత్తయ్య, కోట నాగేశ్వరావు, గుండెపోగు అకిల్, కోట గాంధీ, వంకాయల ఆనంద్,తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తిపై హత్యాయత్నం

- మద్యం తాగించి బీరు బాటిల్‌తో విచక్షణారహితంగా దాడి
- అత్మూరులో ఆలస్యంగా వెలుగు చూసిన సంఘటన
- పోలీసుల అదుపులో నిందితుడు..?





మధిర జూలై 7 ప్రభాతవార్త :

తమ్ముడు పై ఉన్న అక్రమ సంబంధం ఆరోపణలు అన్నపై హత్యాయత్నానికి దారి తీసిన సంఘటన మండల పరిధిలోని ఆత్కూరు గ్రామంలో ఆదివారం రాత్రి జరిగింది. ఆలస్యంగా వెలుగు చూసిన ఈ సంఘటనకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. ఆత్కూరు గ్రామానికి చెందిన ఖమ్మంపాటి రవి (40) అనే వ్యక్తిపై ఇదే గ్రామానికి చెందిన మంద వీరయ్య అలియాస్ కరుణాకర్ అనే వ్యక్తి ఆదివారం రాత్రి మద్యం మత్తులో బీరు సీసాతో తలపై విచక్షణారహితంగా దాడి చేసినట్లు తెలిసింది. ఆదివారం సాయంత్రం నిందితుడు బాధితున్ని తీసుకొని వెళ్లి పూటుగా మద్యం తాగించి ఈ దాడికి పాల్పడినట్లు తెలిసింది. గ్రామ శివారులోని నిర్జన ప్రదేశంలో జరిగిన ఈ సంఘటన లో బాధితుడు రక్తస్రావంతో స్పృహ కోల్పోయి పడిపోవడంతో చనిపోయాడని నిందితుడు వదిలి వెళ్లిపోయినట్లు తెలిసింది. అపస్మారక స్థితిలోకి వెళ్ళిన బాధితుడు సోమవారం తెల్లవారుజామున స్పృహ లోకి రావడం, రోడ్డు పక్కన చెట్ల పొదల్లో మూలుగుతూ కనిపించడం తో తెల్లవారుజామున వాకింగ్ కి వెళ్తున్న వారు గుర్తించి, బాధితులు ఇచ్చిన సమాచారంతో వారి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. తక్షణమే కుటుంబ సభ్యులు సంఘటన స్థలాన్ని చేరుకొని 108 అంబులెన్స్ సమాచారం కు అందించి పట్టణంలోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. బాధితులు తలపై శరీరంపై పెద్ద ఎత్తున బలమైన గాయాలు కావడంతో వైద్యులు చికిత్స నిర్వహించారు. ఈ సంఘటన ఆలస్యంగా వెలుగు చూడడం తో పాటు బాధితుని కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం అందించడంతో హుటాహుటిన సోమవారం ఉదయం ఆసుపత్రికి చేరుకున్న పోలీసులు బాధితుడు రవి నుండి వివరాలు సేకరించారు. సంఘటనపై విచారణ నిర్వహించి నిందితుడైన వ్యక్తిని అదుపులోనికి తీసుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ సీఐ దోమల రమేష్ తెలిపారు. కాగా ఈ సంఘటనకు సంబంధించి ఒక అక్రమ సంబంధ వ్యవహారమే కారణమని గ్రామంలో చర్చ కొనసాగుతుండడం గమనార్హం.

# యూరియాపై అపోహలు సృష్టించొద్దు

- ఏడి తాతారావు
- ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని ఆకస్మిక తనిఖీ
- అధిక మోతాదులో యూరియా వాడకండి
- రైతులకు పలు సూచనలు చేసిన అధికారి



కరకగూడెం,ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని సోమవారం డివిజన్ వ్యవసాయ శాఖ అధికారి తాతారావు ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. సహకార సంఘం లో ఉన్న యూరియా ను రికార్డులను పరిశీలించారు. అనంతరం రైతుల తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. యూరియా కొరత ఉందని అపోహలు సృష్టించే మాటలు నమ్మకండి అని ఆయన అన్నారు. సహకార సంఘంలో కావల్సినంత యూరియా అందుబాటులో ఉందని వారు తెలిపారు. మొక్కజొన్న, మిర్చి, వరి పండించే రైతులు యూరియాను అధికమవుతాదిలో వినియోగించడం వలన భూమిలో ఉన్న భూమి సారాన్ని కోల్పోతుందని యూరియాని సరైన పద్ధతిలో రఘు మోతాదులో వాడాలని వారికి సూచించారు. ఏ ఏ పద్ధతిలో ఏ సమయాల్లో వాడాలో వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు నిత్యం అందుబాటులో ఉంటారని మీకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా వారు సలహాలు ఇస్తారని అన్నారు. యూరియా కొరత ఉందని కొంతమంది అపోహలు సృష్టిస్తున్నారని వాటిని ఎవరు నమ్మవద్దని మండలానికి సంబంధించి కావలసినంత యూరియా దానితోపాటు నానో యూరియా బాటిళ్ల అందుబాటులో ఉన్నాయని రైతులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. నానో యూరియా వలన కలిగే ఫలితాలను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు అనిల్, ప్రశాంత్, సహకార సంఘం స్టాఫ్ అసిస్టెంట్ చందా కాంతారావు, సిబ్బంది, రైతులు,తదితరులు పాల్గొన్నారు.

# కొణిజర్ల మండలంలో ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు..



కొనిజర్ల జూలై 07 ప్రభాతవార్త:



మండల పరిధిలో కొనిజర్ల మండల కేంద్రం తో పాటుగ, సిద్దిక్ నగర్, గుబ్బగుర్తి, అంజనాపురం, పెద్దగోపతి, తనికెళ్ల చిన్నమునగాల తదితర అన్ని గ్రామాల్లో ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ వేడుకల తో పాటు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో ముఖ్య అతిథులుగా ఖమ్మం జిల్లా ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి ఇన్చార్జ్ కందికట్ల విజయ మాదిగ, లీలీశ జిల్లా అధ్యక్షులు తూరుగంటి అంజయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు కొనిజర్ల మండలం ఇంచార్జ్ బెల్లంకొండ రవి మాదిగ స్థానిక మండల అధ్యక్షులు ఇలారపు మురళీ మాదిగ ఎమ్మార్పీఎస్ మండల అధికార ప్రతినిధి కొర్ల కంటి రవికుమార్ మాదిగ ఎం ఈ ఎఫ్ జిల్లా ప్రచార కార్యదర్శి తెల్లూరి యాదగిరి మాదిగ హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జులై 7, 1994 పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఏర్పాటైన ఎమ్మార్పీఎస్ మొదట్లో ఏబిసిడి వర్గీకరణకే స్థాపించబడిన ఆ తర్వాత ఎన్నో మానవీయ ఉద్యమాలకు పురుడు పోసి నేడు జాతికి ఎస్సీ వర్గీకరణ సాధించి పెట్టిన నాయకుడు మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ మాత్రమే నని వారు కొనియాడి, నేటికి 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటంలో ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి సహకరించినటువంటి అన్ని పార్టీ నాయకులను సన్మానించడం జరిగింది . దానిలో భాగంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సూరంపల్లి రామారావు, సిపిఐ జిల్లా నాయకులు మాజీ జెడ్పీటిసి దొండపాటి రమేష్, టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు బోడపోతుల బాబు , ఎమ్మెల్ పార్టీ జిల్లా నాయకులు ఎస్కే కాసిం లకు సభా వేదిక మీద సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమాలలో ఎంఆర్పీఎస్ మండల నాయకులు, కార్యకర్తలు మహిళలు గ్రామ పెద్దలు యువత, తదితరులు పాల్గొనడం జరిగింది.

# వీయం బంజర్‌లో చోరీ

పెనుబల్లి, జూలై 07, ప్రభాతవార్త:

శనివారం రాత్రి వీయం. బంజర్ లోని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకురాలు బుక్కా కృష్ణవేణి ఇంట్లో చోరీ జరిగింది. కృష్ణవేణి వీయం. బంజర్ పోలీస్ కు ఇచ్చిన ఫిర్యాదులో 74 గ్రాముల బంగారం, 1300 గ్రాముల వెండి చోరీకి గురైనట్లు ఆమె ఫిర్యాదులో పేర్కొన్నారు. తాను పని నిమిత్తం హైద్రాబాద్ వెళ్ళానని, ఇళ్ళో లేని సమయం చేసి చోరీ జరిగిందని ఆమె ఫిర్యాదులో పేర్కొన్నారు. వియం. బంజర్ ఎస్సై ఎన్. వెంకటేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## నేరాలు-దారుణాలు



# ఇద్దరు యువకుల మృతి..

- కొల్లాపురంలో విషాదం..





ఇల్లందు టౌన్ జూలై 7 ప్రభాతవార్త :

మండలంలోని కొల్లాపురం గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు మృతి చెందడంతో ఆ గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి.. గ్రామానికి చెందిన భీమల ప్రణీత్ (24) సొంత పని నిమిత్తం మండలంలోని కొత్తూరు గ్రామం నుండి కొల్లాపురం కు ద్విచక్ర వాహనంపై వస్తున్న క్రమంలో ఆదివారం రాత్రి 9:30 గంటల సమయంలో సుదిమల్ల గ్రామంలో ఆగి ఉన్న బోరు లారని ప్రమాదవశాత్తు వెనుక నుండి ఢీకొట్టడంతో అక్కడికక్కడే మరణించాడు. అదేవిధంగా ఇదే గ్రామానికి చెందిన పూనెం వంశీకృష్ణ (24) ఆదివారం రాత్రి ఇంట్లో గొడవపడి గడ్డి మందు తాగాడు. కుటుంబ సభ్యులు అతన్ని హుటాహుటిన ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. అయితే గ్రామానికి చెందిన ఈ ఇద్దరు యువకులు వాలీబాల్ ఆటలో ప్రతిభావంతులు. వ్యవసాయ పనులు చేసుకుంటూ జీవిస్తున్నారు. గ్రామంలో ఇద్దరు ఒకే రోజు మృతి చెందడం కుటుంబ సభ్యులను, గ్రామస్తులను కలిచి వేసింది. ఇద్దరు యువకులు అవివాహితులు. కాగా పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# ద్విచక్ర వాహనాలు ఢీకొని ఇద్దరికి గాయాలు

దమ్మపేట రూరల్ జూలై 7 ప్రభాతవార్త :





దమ్మపేట మార్కెట్ యార్డ్ బజార్ రోడ్డులో రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొన్న సంఘటనలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. ఇరువురిని స్థానికులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం అక్కడ నుంచి మెరుగైన వైద్యం కోసం సత్తుపల్లి తరలించారు పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ అరెస్ట్

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 07:

అశ్వాపురం మండలం నెల్లిపాక బంజర లో బ్రాంచ్ పోస్ట్మాస్టర్ గా పనిచేసిన జాటోత్ వెంకటేష్ ను అశ్వాపురం పోలీసులు అరెస్టు చేసి రిమాండ్కు తరలించారు. ఇందుకు సంబంధించి అశ్వాపురం సి ఐ అశోక్ రెడ్డి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. నెల్లిపాక బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ గా పనిచేసిన వెంకటేష్ పై సుమారు 23 లక్షల రూపాయలు ఖాతాదారుల డబ్బులను దుర్వినియోగం చేసినట్లు ఖాతాదారుల నుంచి వచ్చిన ఫిర్యాదుల ఆధారంగా సంబంధిత పోస్టల్ శాఖ అధికారుల దర్యాప్తులో ఖాతాదారుల సొమ్ము వెంకటేష్ దుర్వినియోగం చేసినట్లు తేలింది. ఈ కుంభకోణం పై సూపరింటెండెంట్ ఆఫ్ పోస్ట్ ఆఫీస్ ఖమ్మం డివిజన్ ఫిర్యాదు మేరకు అశ్వాపురం పోలీసులుకేసు నమోదు చేసి సోమవారం జాటోత్ వెంకటేష్ ను అరెస్ట్ చేసినట్లు తెలిపారు.

# గిరిపుత్రులకు కొండంత అండగా శ్రీనృసింహ సేవా వాహిని సంస్థ

**-పల్లెల్లో అక్షర జ్ఞానాన్ని పంచుతున్న పంతులయ్య**

**-విద్యతోనే పేదరికం పోతుంది.... డా. కృష్ణ చైతన్య స్వామి**





**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**
మన్యంలో అనేక సేవలు చేస్తున్న నృసింహ సేవా వాహిని సంస్థ గత కొన్ని సంవత్సరాల నుండి గిరిపుత్రులకు కొండంత అండగా నిలుస్తూ పేద బిడ్డలకు అక్షర జ్ఞానాన్ని అందిస్తుంది. ప్రతి సంవత్సరం విద్యావికాసం అనే కార్యక్రమం ద్వారా కొన్ని వేల మంది చిన్నారులకు నోట్ బుక్స్ తో పాటు బ్యాగులు ఇతర స్టేషనరి కిట్లు చేసి మన్యంలో పేద బిడ్డలకు ఓ వరంలా సేవలందిస్తున్నది శ్రీనృసింహ సేవా వాహిని. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపకులు డా. కృష్ణ చైతన్య స్వామి మాట్లాడుతూ .. మన్యం లో అనేక గ్రామాలు ఇంకా వెనుకబడి ఉన్నాయని, పేదరికం రూపుమాపే సాధనం విద్య అని విద్యతోనే అభివృద్ధి ఉంటుందనే సంకల్పం తో దారితెన్ను లేని మారు మూల పల్లెల్లో ఈ విద్యా సంవత్సరం సుమారు 1500 మంది చిన్నారులకు ఈ బ్యాగుల కిట్లను అందజేశామని అన్నారు. సోమవారం చర్ల మండలం లోని బూరుగుపాడు, చింతగుప్ప, ఆర్.కొత్తగూడెం గ్రామాలతో పాటు దుమ్ముగూడెం మండలం కొత్తదుమ్ముగూడెంలో సైతం చిన్నారులకు బ్యాగులు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. మేము సమాజ శ్రేయస్సు కోసం పని చేస్తున్నామని మేము చేస్తున్న సేవలు కనీసం ఒక్క కుటుంబం లో వెలుగులు నింపినా చాలని, ఇలా ప్రతి కుటుంబం లో మార్పులు వస్తే జన్మనిచ్చిన నేలకు సేవలు చేశామనే మా సంకల్పం నెరవేరుతుందని కేవలం విద్య ద్వారానే పురోగతి ఉంటుందని ఒక పేదవాన్ని ఉన్నతునిగా చేసే సాధనం విద్య మాత్రమేనని అన్నారు.సమాజ సేవే లక్ష్యంగా సాగుతున్న మా సేవా ప్రపంచంలో ఎంతో మంది ప్రత్యక్షంగా పరోక్షంగా సేవలందిస్తూ తరిస్తున్నారని నిజంగా హరిజన గిరిజన పల్లెల్లో ప్రతినిత్యం శ్రీనృసింహ భక్త కుటుంబం చేస్తున్న సేవలు అమోఘం అని అన్నారు.ఇంత చక్కని సేవలు మన్యం లో అందిస్తున్న సంస్థ సభ్యులకు మన్యం బిడ్డలు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకులు డా. కృష్ణ చైతన్య స్వామి, ట్రస్టీ శ్రీధర్ శర్మ,సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీని,ఎమ్మెల్యే,ఎంపీలను విమర్శించే స్థాయి బీఆర్ఎస్ నాయకులకు లేదు



**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**
కాంగ్రెస్ పార్టీని విమర్శించే స్థాయి బీఆర్ఎస్ పార్టీ నాయకులకు లేదని, తాలిపేరు ప్రాజెక్టుకు సంబంధించిన నిధులు కాంగ్రెస్ నాయకులు తినేసారని అనడం, నిర్ధారణ లేని విమర్శలు చేయడం, ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు పనితీరును విమర్శించడం సరైంది కాదని దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం ఆ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ .. నిత్యం ప్రజలలో ఉంటూ సంక్షేమం అభివృద్ధి రెండు సమానంగా ప్రజలకు అందేవిధంగా కృషిచేస్తున్నారని, అభివృద్ధి చూసి ఓర్వలేక నిర్ధారణ లేని విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. అనతికాలంలోనే ఎంపీ, ఎమ్మెల్యే నిధుల కింద సీసీ గ్రావెల్ రోడ్లుకు సుమారు రూ.30కోట్లు, తూరుబాక కల్వర్టుకు రూ.2.4కోట్లు నిధులు తీసుకురావడం జరిగిందన్నారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న 10 సంవత్సరాలు భద్రాచలంకు చేసిందేమీ లేదని దుయ్యబట్టారు. కనీసం అనవాయితీగా వస్తున్న భద్రాచలం రాముల వారి కళ్యాణానికి తలంబ్రాలు తెచ్చే ఆచారాన్ని సైతం తుంగలో తొక్కారని, అభివృద్ధికి రూ.100కోట్లు, రూ.1000కోట్లు అని వాగ్దానాలు చేసి ప్రజలకు మాయచేశారని పేర్కొన్నారు. అటువంటిది నియోజకవర్గం, దుమ్ముగూడెం మండల అభివృద్ధికి దోహదపడుతున్న ఎమ్మెల్యే, ఎంపీలపై లేని పోని విమర్శలు చేస్తే చూస్తూ సహించేది లేదని అన్నారు. సమావేశంలో దుమ్ముగూడెం మండల అధ్యక్షుడు లంక శ్రీనివాసరావు (అబ్బులు), మాజీ జడ్పీటీసీ అన్నెం సత్యాలు, ఎంపీటీసీ తిరుపతిరావు, మట్టా శివాజీ, చందు, వర్స చిన్నారావు, సేవాదళ్ అధ్యక్షులు పిలక వెంకటరమణరెడ్డి, సోడి చంటి,గడ్డం బాలాజీ, జీరి సత్యనారాయణ, కెల్లా శేఖర్, బొల్లి శేఖర్, పొడియం సుబ్బారావు, పాయం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# హక్కు పత్రాలు ఉన్న రైతులకు రైతు భరోసా, సోలార్ విద్యుత్ మంజూరు చేయాలి

**-టీఏజీఎస్ జిల్లా కార్యదర్శి కారం పుల్లయ్య**

**భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :**
భద్రాచలం ఐటిడిఏ కార్యాలయం ముందు తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పోడు రైతుల ధర్నా నిర్వహించి ఐటిడిఏ పిఒకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆ సంఘ జిల్లా కార్యదర్శి కారం పుల్లయ్య మాట్లాడుతూ ... దుమ్ముగూడెం మండలం మంగువాయ బాడవ గ్రామానికి చెందిన ఆదివాసి పోడు రైతులందరికీ సోలార్ విద్యుత్ మంజూరు చేయాలని, ఐటిడిఏ పిఓ కి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని అన్నారు. అదేవిధంగా ములకలపల్లి మండలం తిమ్మంపేట గ్రామానికి చెందిన ఆదివాసి రైతులకు అక్కుపత్రాలున్నప్పటికీ రైతు భరోసా రావడం లేదని వెంటనే రైతు భరోసా మంజూరు చేయాలని, పిఓ దృష్టికి తీసుకొని వెళ్ళారు. తాతల ముత్తాతల నుండి పోడు భూములు సాగు చేస్తున్న వారందరికీ హక్కుపత్రాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని అధికారులను కోరారు. సానుకూలంగా స్పందించిన ఐటిడిఏ పీవో మాట్లాడుతూ.. వీలైనంత త్వరగా మీరు చెప్పిన సమస్యలను పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు గౌరీ నాగేశ్వరరావు, సంఘం కార్యకర్తలు పోడు రైతులు కల్లూరి వీరభద్రం, తుర్రం సుబ్బారావు, రాజు, నాగబాబు ,గౌరీ వెంకటరమణ, పర్శిక వెంకయ్య, శ్రీను, రామారావు, నాగ, నాగమణి, భద్రమ్మ ఇంకా తదితరులు పాల్గొన్నారు.



# జూలై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**
సీపీయం పార్టీ కార్యాలయంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మర్మం చంద్రయ్య అధ్యక్షతన సోమవారం సీపంయ నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా యలమంచి వంశీకృష్ణ మాట్లాడుతూ .. కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, అలాగే కార్మిక,కర్షక,ప్రజా వ్యతిరేక విధానాలు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. మూడోవసారి అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం రాజ్యాంగ ప్రాథమిక హక్కుల పైన, లౌకిక ప్రజాస్వామ్యం పైన దాడికి ప్రయత్నిస్తు కార్పొరేట్ అనుకూల, మతోన్మాద చర్యలను మరింత దూకుడుగా అమలు చేస్తుందని అని ఆయన ఆరోపించారు. ఖనిజ సంపద, ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసీల్ని అడవుల నుండి వెళ్లగొట్టి అటవీ సంపదలు కార్పొరేట్‌లకు హస్తగతం చేసేందుకు ప్రయత్నిస్తుందని అన్నారు. టైగర్ జోన్ పేరుతో ఆదివాసీలను, ఆదివాసి గ్రామాలను అడవి నుండి దూరం చేసే కుట్ర జరుగుతుందని ఆయన ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే గ్రామీణ పేదలకు, భూమి లేని రైతులకు చేస్తానన్న సహాయం చేయాలని ఆయన కోరారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక చర్యలకు నిరసనగా జరుగుతున్న ఈ సమ్మెను ప్రజలందరూ జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కోర్స చిలకమ్మా కల్లూరు వీరభద్రం, కాక కృష్ణ, పెనుబల్లి ప్రసాద్, సోడి శ్రీను తదితరులు పాల్గొన్నారు.







# కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**



దుమ్ముగూడెం మండల పరిధిలోని రేగుబల్లి గ్రామంలో వెలసి ఉన్న శ్రీవెంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో సోమవారం ఆధ్యాత్మిక కార్యక్రమాలు భక్తులను అలరించాయి. తిరుమల తిరుపతి దేవస్థానములు ధర్మప్రచార పరిషత్ ధర్మాచార్య లక్ష్మీనగరం గ్రామానికి చెందిన కళాకారుడు పిలకా నాగేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో హిందూ ధార్మిక ఆధ్యాత్మిక కార్యక్రమాలు మూడు రోజుల పాటు జరగనున్నాయి. సోమవారం జరిగిన కార్యక్రమంలో ఆయన హనుమాన్ చాలీసా విశిష్టత, గోపూజ విశిష్టతపై ధార్మిక ఉపన్యాసాలను పిలకా నాగేందర్‌రెడ్డి భక్తులకు తెలిపారు. అలాగే రేగుబల్లి గ్రామానికి చెందిన కళ్యాణ వెంకటేశ్వర భజన బృందంచే హనుమాన్ చాలీసా పారాయణం, గోవిందనామాలు, భజన పాటలు నిర్వహించారు. కొంతమంది భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని తిలకించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షకుడు మోతుకూరి రఘు, పుల్లారావు, గోపాలకృష్ణ, తోటమళ్ళ సంగీతరావు, భజన మండలి అధ్యక్షురాలు తోటమళ్ళ వెంకటలక్ష్మి, వన్నాల వరలక్ష్మి, నాంచారి, సంధ్య, సంధ్యారాణి, జయలక్ష్మి, జ్యోతి, రాధ, తదితర భజన బృందం, పలువురు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# రిటైర్ కార్మికుడుకి సన్మానం

**బూర్గంపహాడ్ ,జూలై 8, ప్రభాతవార్త:**



బూర్గంపహాడ్ మండలం లోని ఐటీసీ పేపర్ బోర్డు పరిశ్రమలో గత 30 సంవత్సరాలు గా సేవలందించి రిటైర్మెంట్ అయిన అబ్దుల్ అజీజ్ భాయ్ ని జమాతే ఇస్లామీ హింద్ సారపాక శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అంకితభావంతో 30 సంవత్సరాలు కార్మికులుగా సేవలందించి కార్మిక అభివృద్ధితో పాటు పరిశ్రమ అభివృద్ధికి తోడ్పడినటువంటి అజీజ్ భాయ్ ఎందరికో ఆదర్శప్రాయులని కొని ఆడారు ముఖ్యంగా 30 సంవత్సరాల కార్మిక జీవితంలో ఐటిసి పేపర్ బోర్డులో వేతన ఒప్పందాల్లో సలహాలు సూచనలు చేస్తూ మంచి వేతన ఒప్పందాలు జరగటానికి ముఖ్య భూమిక పోషించారని అని అన్నారు. ఈ కార్యక్రమంలో జమాతే ఇస్లామి సభ్యులు, జనాబ్ అబ్దుల్ ముర్తాజ,దావత్ మస్జిద్ అధ్యక్షులు మహమూద్ ఖాన్, ఐటిసి పి ఎస్ పి డి కార్మిక నాయకులు షేక్ అబ్దుల్ సలీం, బషారత్,జమాతే ఇస్లామిక్ హింద్ సారపాక సభ్యులు జహీర్ పాషా, సైదుద్దీన్ కార్మిక సోదరులు అక్బర్, సోహెల్ పాషా,సాబీర్ బాబా,షేక్ ఇమామ్,మజీద్ భాయ్,బదిలీ అజిజ్,మోయిన్ పాషా, కార్మిక నాయకులు, కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

# సార్వత్రిక సమ్మెకు కదలిరండి

**చర్ల, ప్రభాతవార్త :**
జూలై 9 సార్వత్రిక సమ్మెకు అన్ని రంగాల కార్మికులు తరలి రావాలని సమ్మెలో కార్మిక కుటుంబాలు భాగస్వాములు కావాలని సిఐటియు చర్ల మండల కమిటీ పిలుపునిచ్చింది. సమ్మె జయప్రదం కోసం మండల కమిటీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని మండలంలో విస్తృతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కన్వీనర్ పాయం రాధాకుమారి మాట్లాడుతూ.. కేంద్ర బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోట్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. దేశ ప్రగతి కార్మిక సంక్షేమం ప్రజా సంక్షేమం కోసం జరుగుతున్న సార్వత్రిక సమ్మెను అన్ని వర్గాల ప్రజలు బలపరచాలని ఇంటింటి ప్రచారంలో సిఐటియు నాయకులు విజ్ఞప్తి చేశారు. ప్రతి ఇంటికి కరపత్రాలు పంచారు.ఈ ప్రచార కార్యక్రమంలో సిఐటియు నాయకులు పాలెం నాగమణి, అనసూయ, సావిత్రి, శ్యామల, సమ్మక్క, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి మనుగడ కోసం దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

## - జేఏసీ నాయకుల పిలుపు

**కొత్తగూడెం టౌన్ జూలై 7 (ప్రభాతవార్త):**

కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా జులై 9న జరిగే సమ్మెను జయప్రదం చేయాలని జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు. సోమవారం సత్తుపల్లి జే.వి.ఆర్ ఓసి, కిష్టారం ఓసి, జే.వి.ఆర్ సి.హెచ్.పిలలో జరిగిన సమావేశంలో ఏఐటీయూసీ, ఐఎన్టియూసి, సిఐటియు, టిబిజికెఎస్ నాయకులు హాజరైయ్యారు. జే.వి.ఆర్ ఓసి, కిష్టారం ఓసి, జే.వి.ఆర్ సి.హెచ్.పి ఐఎన్టియూసి పిట్ కార్యదర్శిలు రామారావు, బాలాజీ, నాగేశ్వరరావు ల అధ్యక్షతన జరిగిన జేఏసీ మీటింగ్‌లో ఐఎన్టీయూసీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజన్, ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతికుమార్ ఏఐటియుసి, సెంట్రల్ కమిటీ మెంబర్ జి.వీరస్వామి, బ్రాంచ్ కార్యదర్శి మల్లికార్జున్, సముద్రాల సుధాకర్, సిఐటియు బ్రాంచ్ కార్యదర్శి విజయగిరి శ్రీనివాస్, నరసింహారావు, టీబీజీకేఎస్ మాదాసి ఈశ్వర్, అశోక్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కొత్త లేబర్ కోడ్స్ ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేసారు. 44 కోడ్స్‌లను 4 కోడ్స్ కుదించి, విభజించి, కేంద్రంలోని మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చాక కొత్త లేబర్ కోడ్ లను అమలు చేయాలని ప్రయత్నాలు చేస్తుందని ఆరోపించారు. ఈ కొత్త లేబర్ కోడ్స్ కార్మిక హక్కులను హరిస్తాయని వీటి అమలు ప్రతిపాదనలను ఉపసంహరించుకోవాలని, దేశవ్యాప్తంగా కార్మిక వర్గం ఆందోళన చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్మికుల భవిష్యత్తు , వారి పిల్లల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని, సింగరేణి సంస్థను కాపాడుకుంటూ కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న నల్ల చట్టాలకు వ్యతిరేకంగా కేంద్ర కార్మిక సంఘాలు రాష్ట్ర, ప్రాంతీయ కార్మిక సంఘాలు కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా జరిగే ఈ సమ్మెను జయప్రదం చేయాలని ఈ కార్యక్రమం ముగింపు ధన్యవాదాలు తెలియజేసిన ఏఐటియూసీ నాయకులు ధార భీమయ్య, భరణి, ప్రసాద్ లు తెలియజేశారన్నారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఐఎన్టియూసీ, ఏఐటీయూసీ , సిఐటియు, టీబీజీకేఎస్ , ఐఎఫ్టియు నాయకులు, కార్యకర్తలు, ఉద్యోగులు పాల్గొన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# కార్మిక సోదరులారా ఆలోచించండి..!!

## - ఒక్కరోజు టోకెన్ సమ్మెతో కోల్పోనున్న వేతనాలు..!

## - ఈనెల 9న నిర్వహిస్తున్న రాజకీయ సంఘాలు చేస్తున్న సింగరేణిలో సమ్మెకు బి ఎం ఎస్ దూరం

## - దేశ వ్యాప్త సమ్మెకు బిఎంఎస్ దూరం

## - ఏబికేఎంఎస్ జాతీయ కార్యదర్శి మాధవనాయక్

**కొత్తగూడెం, జులై 7 (ప్రభాతవార్త):**


కార్మికులారా ఆలోచించండి... ఒక్కరోజు టోకెన్ సమ్మె కారణంగా బొగ్గు పరిశ్రమల పనిచేస్తున్న కార్మికుల తమ వేతనాలు కోల్పోవడమే తప్ప మరి ఇంకోటి ఉండదని, రాజకీయ స్వలాభం కోసం కొన్ని కార్మిక సంఘాలు బొగ్గు పరిశ్రమలు ఈనెల తొమ్మిదో తేదీన పిలుపునిచ్చాయని బి ఎం ఎస్ అనుబంధ ఏబీకేఎంఎస్ జాతీయ కార్యదర్శి పి మాధవ నాయక్ వ్యాఖ్యానించారు. గత 15 ఏళ్లుగా ఏడాదికి ఒక రోజు దేశవ్యాప్తంగా కార్మిక సమ్మె అని నిర్వహిస్తున్న రాజకీయ కార్మిక సంఘాలు సాధించింది ఏది ? ఎక్కు? ఎవరి కోసం సమ్మె చేస్తున్నారని కార్మికులకు చెప్పాల్సి న అవసరం ఉందని వ్యాఖ్యానించారు. కార్మిక రంగంలో కనుమరుగు అవుతున్నామని, కార్మికులను అడ్డంపెట్టుకొని స్వలాభాల కోసం, రాజకీయ అవసరాల కోసం సమ్మె చేస్తున్నారని ఎద్దేవా చేశారు . ఏడాదిలో ఒక్క రోజు సమ్మె వల్ల కార్మికులకు ఒరిగింది ఏమి ఉండదని, కార్మిక సంక్షేమమే ధ్యేయంగా కార్మికుల కోసం అయితే మీ జెండాలు, మీ ఎజెండాలు పక్కకు పెట్టి కార్మికుల కోసం పోరాడదాం అంటూ పిలుపునివ్వడం మీరు సిద్ధమా? అని బి.ఎం.ఎస్ ప్రశ్నిస్తుందని పేర్కొన్నారు. వీళ్లదంతా రాజకీయ పరంగా బీజేపీ పై పోరాటం తప్ప మరొకటి లేదని వ్యాఖ్యానించారు. రాజకీయ పార్టీలకు అనుబంధంగా ఉన్న కార్మిక సంఘాలు చెపుతున్న డిమాండ్లు ప్రధానంగా కనీస వేతనాలు పెంచాలని మాత్రమే తప్ప కార్మిక శ్రేయస్సు కానీ, సంస్థ పురోభివృద్ధికి కానీ ఏనాడు ముందుకు రాలేదని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం 2014లోనే కేంద్ర ప్రభుత్వం కనీస వేతనాలు పెంచారని,ఇప్పుడు కేంద్ర ప్రభుత్వరంగ సంస్థలో పని చేస్తున్న కార్మికులకు వి డి ఏ తో కనీస వేతనం రూ.21,000/, రాష్ట్ర పరిధిలో ఉన్న పరిశ్రమలలో కాంట్రాక్టు కార్మికులకు రూ. 12,300/లు మాత్రమే ఇస్తున్న విషయం రాజకీయ పార్టీలు గానీ ఆయా కార్మిక సంఘాల కాని తెలవదా అని వ్యాఖ్యానించారు . దీని గురించి గత 15 ఏళ్లుగా రాష్ట్ర ప్రభుత్వాలపై బిఎంఎస్ పోరాటం చేస్తుందని,వీరు రాష్ట్రంలో ఏ ప్రభుత్వం ఉన్నా ప్రక్కన చేరిపోతారని, ఇప్పుడు పోరాటం కేంద్ర ప్రభుత్వ కనీస వేతనం రూ.21,000/ చేసినందుకా సమ్మె ? చేయాలి అని వ్యాఖ్యానించారు. పని గంటలు పెరుగుతున్నాయని కార్మికులను తప్పుద్రోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. దేశ వ్యాప్తంగా పని గంటలు వారానికి 48 గంటలు మాత్రమేనని అంతకు మించి చేస్తే ఓటీ,సి ఆఫ్ అని కార్మికులకు తెలిసిందేనన్నారు. కేంద్ర ప్రభుత్వం రోజుకు 12 గంటల చొప్పున 4 రోజులు పని చేయాలని అలాగైనా వారానికి 48 గంటలు మాత్రమేనని పేర్కొన్నారు. మిగతా 3 రోజులు సెలవులు, దీని వల్ల కార్మికులకు సమయం, డబ్బులతో పాటు కుటుంబ సభ్యులతో గడపడానికి వీలు పడుతుందని పేర్కొన్నారు. ఈ నిర్ణయం, ఇది కూడా బలవంతంగా ఏమి కాదన్నారు. పరిశ్రమల యాజమాన్యాలదే తుది నిర్ణయమని ఇది అసలు కథని, దీనిని మార్చి పని గంటలు పెరుగుతున్నాయని చెప్పడం వీళ్ళ దివాళకోరు తనానికి నిదర్శనమని ఆరోపించారు. ఇకపోతే లేబర్ కోడ్ల గురించి ఆలోచించాల్సి న సమయం ఆసన్నమైందన్నారు. దేశంలో ఇప్పుడున్న కార్మిక చట్టాలు బ్రిటిష్ కాలము నాటివని, వీటి వల్ల కార్మికులకు ఎలాంటి న్యాయం జరగదం లేదని,రెండు దశాబ్దాలుగా దేశంలో అన్ని కార్మిక సంఘాలు కార్మిక చట్టాలను మార్చాలని డిమాండ్ చేశారని పేర్కొన్నారు. అందు వల్లనే కేంద్ర ప్రభుత్వం మార్పుదానికి ప్రయత్నిస్తుందని,బ్రిటిష్ కాలము నాటి కార్మిక చట్టాలతో సంఘటిత, అసంఘటిత రంగాలలో సుమారుగా 60 కోట్ల మంది కార్మిక రంగంలో పనిచేస్తుంటే ఇప్పుడు ఉన్న చట్టాలు కేవలం 6, 7 కోట్ల మందికే ఉపయోగపడుతున్నాయని వివరించారు. బిఎంఎస్ 4 కోడ్స్ లలో 2 కోడ్ లను స్వాగతించిందని. సామాజిక భద్రత కోడ్ 2020, దీనిలో మొదటి సారిగా దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలలో కేంద్ర ప్రభుత్వమే కనీస వేతనాన్ని నిర్ణయించే హక్కు ఉంటుందన్నారు . రాష్ట్ర ప్రభుత్వాలకు అంతకన్నా ఎక్కువ కనీస వేతనాన్ని పెంచే నిర్ణయాన్ని రాష్ట్రాలకే వదిలేస్తుందని, దీనితో రాష్ట్రాల ప్రభుత్వాలకు సంబంధం లేకుండా ప్రతి 5 సంవత్సరాల కు ఒకసారి పెంచాలని కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా కనీస వేతనాలను పెంచుతుందని దీనిని వీళ్ళు వ్యతిరేకిస్తున్నారని వివరించారు. సామాజిక భద్రత కోడ్ 2020, ఈ చట్టం క్రింద గిగ్, ప్లాట్ ఫామ్ కార్మికులకు మొదటి సారిగా సామాజిక భద్రతతో పాటు ఇ ఎస్ ఐ చందాదారుడు కాకపోయినా చికిత్సలు, సేవలు వర్తిస్తాయని అసంఘటిత రంగ కార్మికులకు కూడా లబ్దిచేకూరుతుందని పేర్కొన్నారు. ఈ 2 కోడ్స్ వలన కార్మిక రంగానికి మేలు జరుగుతుందని బి ఎం ఎస్ స్వాగతిస్తుందన్నారు. మిగతా రెండు కోడ్స్ లో కార్మికులకు వ్యతిరేకంగా ఉన్న సెక్షన్లను మార్చాలని, బిఎం ఎస్ కేంద్ర ప్రభుత్వం పై పోరాడుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ రెండు కోడ్స్ లలో తప్పకుండా సవరణలు చేయాల్సిందేనని, ఇది బి ఎం ఎస్ డిమాండని తెలిపారు. మిగతా కార్మిక సంఘాలు, కార్మికులకు లేబర్ కోడ్స్ లో ఉన్నవి చెప్పకుండా కల్లబొల్లి మాటలు నూరిపోసి రాజకీయ పబ్బం గడుపుకోవడానికి దేశవ్యాప్త రాజకీయ సమ్మె అంటూ నాటకాలు ఆడుతున్నారని విమర్శించారు. అందువల్లనే భారతీయ మజ్దూర్ సంఘ్ మద్దతు ఇవ్వడం లేదని స్పష్టంచేశారు.

# త్యాగానికి ప్రతీక మొహర్రం

**కొత్తగూడెం టౌన్ జూలై 7 (ప్రభాతవార్త):**



ప్రపంచవ్యాప్తంగా ముస్లింలు ప్రతి సంవత్సరం మొహర్రంను భక్తిశ్రద్ధలతో పాటిస్తారు. రంజాన్ తర్వాత ఇస్లాంలో అత్యంత పవిత్రమైన నెలల్లో ఇది ఒకటి. ఈ నెల ఇస్లామిక్ చంద్రమాన క్యాలెండర్‌కు ప్రారంభాన్ని సూచిస్తుంది. హిజ్రీ క్యాలెండర్‌లో రంజాన్ తర్వాత ఇది రెండవ అత్యంత పవిత్రమైన నెలగా పరిగణిస్తారు. దీని తర్వాత సఫర్, రబీఅల్‌థానీ, జుమాదా అల్‌అవ్వాల్, జుమాదా అత్‌థానియా, రజబ్, షాబాన్, రంజాన్, షవ్వాల్, జు అల్‌ఖదా (లేదా ధుల్ ఖదా), జు అల్ హిజ్జా (లేదా జిల్ హిజ్జా/ధుల్ హిజ్జా) అనే చాంద్రమాన నెలలు వస్తాయి. ఇస్లామిక్ క్యాలెండర్ ప్రకారం సంవత్సర ఆరంభం మొహర్రం నుంచే. ఈనెలలో ముస్లింలు ఎలాంటి మతపరమైన కార్యక్రమాలు నిర్వహించరు. ఇమామ్ హుస్సేన్, ఆయన అనుచరుల కోసం సంతాపదినాలు పాటిస్తారు. ఉపవాసం ఉంటారు. ప్రవక్త జీవితం గురించి బోధనల గురించి తెలుసుకుంటారు. మహ్మద్ ప్రవక్త మరణం తర్వాత హజరత్ అబూబకర్ సిద్దీఖ్, హజరత్ అలీ, హజరత్ ఉమర్ మంచి పాలన అందించారు. కానీ వీరి తర్వాత వచ్చి మావియా చక్రవర్తి ప్రజల్ని హింసించి ఆనందం పొందేవాడు. ఆ తర్వాత యజీద్ తనను తాను ఖలీఫాగా ప్రకటించుకుని క్రూరంగా పాలన సాగించాడు. ఆ సమయంలో హజరత్ హుసేన్ ప్రజల తరపున పోరాటం చేశాడు. శాంతికోసం హజరత్ చేసిన ప్రతిపాదన తిరస్కరించాడు యజీద్. పైగా యుద్ధం ప్రకటించాడు. మొహర్రం నెలలో మొదటి రోజు ఇరాక్ కర్బలా మైదానంలో యుద్ధం ఆరంభమైంది. ఇందులో యజీద్ సైన్యం హుసేన్ తో పాటు కుటుంబసభ్యులను, మహిళలను, పసిపిల్లల్ని సైతం దారుణంగా హతమార్చారు. మొహర్రం నెల ఆరంభమైనప్పటి నుంచి పదో రోజున అల్లాహ్‌ను స్మరించుకుంటూ నమాజ్ చేస్తున్న ఇమాం హుసేన్‌ను శత్రువులు చుట్టుముట్టారు. ఈ దాడిలోమహ్మద్ ప్రవక్త వంశానికి చెందిన దాదాపు డబ్బై మంది వరకు అమరులయ్యారు. ఈ సమయంలోనే హజరత్ హుసేన్ ఆ తెగకు ఎప్పటికీ మోక్షం ఇవ్వొద్దని ప్రార్థిస్తూ శాపం పెట్టి ప్రాణం విడిచాడు. యుద్ధం పూర్తైన తర్వాత యాజిద్ తెగవారు పశ్చాత్తాపం చెంది తమకు మోక్షం ప్రసాదించమని కోరుతూ గుండెలు బాదుకుంటూ ఏడుస్తూ కణకణమండే నిప్పులపై పాదాలకు చెప్పుల్లేకుండా నడిచారు. ఆ ఆచారం ఇప్పటికీ చాలా ప్రాంతాల్లో కొనసాగుతోంది. మహ్మద్ ప్రవక్త కుటుంబానికి చెందిన వారంతా..అమరులైన తమ పెద్దల్ని తలుచుకుంటూ రెండు రోజుల పాటు ఉపవాస దీక్షను పాటిస్తారు. ఈ నెల రోజులు ఎలాంటి శుభకార్యాలు నిర్వహించరు. తెలుగు రాష్ట్రాల్లో మొహర్రం వేడుకలను పది రోజుల పాటూ జరుపుకుంటారు. పదో రోజును ఆషురా దినంగా పాటిస్తారు. అంతకు ముందు రోజు ఉపవాస దీక్ష చేపడతారు. తెలుగు రాష్ట్రాల్లో చాలామంది హిందువులు కూడా ముస్లింలతో కలిసి పీర్ల పండుగను జరుపుకుంటారు. పీర్ అంటే మహాత్ముడు, ధర్మ దేశికుడు అని అర్థం. నిజాం పాలించిన ప్రాంతాల్లోనూ మొహర్రం పండుగను ముస్లింలతో పాటూ అంతా కలిసి జరుపుకుంటారు.



# ఎమ్మెల్యేను కలిసిన డిఎంహెచ్ఓ..

**కొత్తగూడెం ప్రభాతవార్త జూలై 7:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ జయలక్ష్మి నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావును కలిశారు. సమావేశంలో ఎమ్మెల్యేను హృదయపూర్వకంగా పలకరించారు. మొక్కను అందించారు. ప్రజారోగ్యం పట్ల ఆమె నిబద్ధతను ప్రశంసించారు. పేదల సంక్షేమం కోసం శ్రద్ధగా పనిచేయడం కొనసాగించాలని జిల్లాలో ఆరోగ్య సేవలను మెరుగుపరచడంపై దృష్టి పెట్టాలని ఆయన ఆమెను ప్రోత్సహించారు. ఆరోగ్య సంరక్షణ కార్యక్రమాలను బలోపేతం చేయడం, నాణ్యమైన వైద్య సేవలు సమాజంలోని వెనుకబడిన వర్గాలకు చేరేలా చూసుకోవడం యొక్క



ప్రాముఖ్యతను సమావేశంలో తెలిపారు.

# విత్తనాల సేకరణలో మండల స్థాయి ప్రథమ బహుమతి సాధించిన పాల్వంచ ఉన్నత పాఠశాల



పాల్వంచ జూలై 7 ప్రభాతవార్త:

విద్యార్థుల ద్వారా విత్తనాల సేకరణ క్లబ్ లో భాగంగా సోమవారం పాల్వంచ ఎంఆర్సి లో నిర్వహించిన పోటీలో మండల స్థాయిలో పాల్వంచ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రథమ స్థానంలో రూ 5000 రూపాయలు గెలుచుకున్నారు. ఈనెల 4వ తేదీన పాల్వంచ మండల పరిధిలోని ఐదు కాంప్లెక్స్ స్థాయిలో విత్తన సేకరణలో పోటీలు నిర్వహించడం జరిగింది ఇందులో ప్రథమంగా నిలిచిన ఐదు పాఠశాలలో ఇందులో పాల్గొనగా పాల్వంచ ఉన్నత పాఠశాలకు బహుమతి వరించింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ఆదేశాను ప్రకారం విద్యార్థులలో విత్తన సేకరణ దాని ప్రాముఖ్యతను తెలియజేయాలన్న ఉద్దేశంతో.. పాఠశాల స్థాయి నుంచి విద్యార్థులలో విత్తనాల సేకరించాలని తెలియచేయడం జరిగింది. వారి ఆదేశానుసారం కాంప్లెక్స్ స్థాయిలో విజేతగా పొందినటువంటి విద్యార్థులకు పాల్వంచ మండల స్థాయిలో పోటీ నిర్వహించడం జరిగింది. ఈ పోటీ నందు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాల్వంచ బోల్లూరిగూడెం గూడెం పాఠశాల విద్యార్థులు సుమారుగా 79 పైన విత్తన రకాలను 400 కేజీల పైన విత్తనాలను సేకరించి మండల స్థాయిలో ప్రథమ బహుమతి పొందడం జరిగింది. ఇలా విద్యార్థుల సేకరించటం ద్వారా విత్తనాల యొక్క రకాలను వాటి ప్రాధాన్యతను తెలుసుకోవడం జరిగింది. జిల్లా స్థాయిలో త్వరలో జరిగే పోటీలకు పాల్వంచ ఉన్నత పాఠశాల పాల్గొనుంది. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శ్రీరామ్మూర్తి, నోడల్ అధికారి బి ప్రకాష్ రావు ట్రైనింగ్స్ ఆర్ పి రాజశేఖర్, సి ఆర్ పి లు చందు, కిషన్, ప్రభాకర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




# ప్రభుత్వం 10 పని గంటలు పెంచుతూ జారీ చేసిన జీవోకి నిరసన...

**- సిఐటియు ఆధ్వర్యంలో జీఓ కాఫీలు దగ్ధం**

ములకలపల్లి, జూలై 7 ప్రభాతవార్త :



రాష్ట్ర ప్రభుత్వం 8 పని విధానాన్ని ఎత్తేసి 10 గంటలు పెంచుతూ తీసుకున్న నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలని సిఐటియు మండల కన్వీనర్ నిమ్మల మధు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని రహదారిపై సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీఓ కాఫీలను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా పోరాడి సాధించుకున్న 8గంటల పని విధానాన్ని ఎత్తేసి ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లో బాగంగా 10 గంటలకు పెంచుతూ జీఓ జారీ చేసిందని ఈ నిర్ణయాన్ని రేవంత్ రెడ్డి ప్రభుత్వం తక్షణమే వెనక్కి తీసుకోకపోతే రేవంత్ రెడ్డి సర్కార్ కి పతనం ఖాయమని హెచ్చరించారు. కార్మికుల కష్టం చెమట చుక్క రక్తపు బొట్టు నుంచి ఎందరో కార్మికుల బలిదానాలతో సాధించుకున్న 8గంటల పని విధానాన్ని ఈ రోజు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి పని గంటలు పెంచితే కార్మిక వర్గం చూస్తు ఊరుకోదని పెంచిన పని గంటలు తగ్గించే వరకు రాష్ట్ర ప్రభుత్వం పై పోరుకు సిద్ధం అవ్వాలని అన్నారు. పని గంటలు 8 గంటల పని విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. మోడీ ప్రభుత్వ విధానాలను కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అమలు చేస్తుందని అన్నారు. కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే ఉపసరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈనెల 9 న జరిగే సార్వత్రిక సమ్మె లో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు బుగ్గా వెంకటమ్మ నర్సమ్మ, సోయం కృష్ణ, మేకల రమేష్, మద్దూరి వెంకట్రావు, కాంపసాటి నాగరాజు, రాజు, లక్ష్మయ్య, కృష్ణ, రత్తమ్మ, మంగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లుపై ఏర్పడిన గుంతలకు మోక్షమెన్నడో..?

**- బిజెపి పార్టీ నాయకుడు రామకృష్ణ నిరసన**

**- రహదారులు భవనాలు శాఖ అధికారులు దృష్టి సారించి మరమ్మతులు చేయించండి**

అన్నపురెడ్డిపల్లి, జూలై 07,(ప్రభాతవార్త):



అన్నపురెడ్డిపల్లి మండలంలోని పలు రహదారులు గుంతల మాయమై దర్శనమిస్తున్నాయి. రోడ్లపై ఏర్పడిన గుంతలతో వాహనచోదకులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురైతున్నారు. అన్నపురెడ్డిపల్లి నుండి కొత్తగూడెం కు వెళ్ళే మండల కేంద్రంలోని రహదారి మార్గంలో భారీ గుంత ఏర్పడింది. జిల్లా కేంద్రంకు వెళ్లే ప్రజలు, వ్యాపారస్తులు, ఉద్యోగస్తులు. లోతైన గుంతలను చుసి భయభ్రాంతులౌతున్నారు. హెచ్పి పెట్రోల్ బంక్ సమీపంలో బ్రిడ్జి దగ్గర రోడ్డుకు ఇరువైపులా గుంతలు ఏర్పడి అధ్వానంగా మారాయి. నిత్యం రద్దీగా ఉండే ఇటువంటి రోడ్లపై ఎదురెదురుగా వచ్చే వాహనాలు తప్పుకునే పరిస్థితి లేకుండా ప్రమాదాలకు నిలయాలుగున్నాయి. మంచిగా ఉన్న రోడ్లు పైనే సంభవించే ప్రమాదాలు. ఎక్కడో ఒకచోట మనమందరం ప్రతి రోజూ వింటూనే వున్నాం. ఇటువంటి రోడ్లపై ప్రయాణించాలంటే వాహనదారులు జర జాగ్రత్త వహించాల్సిందే. గుంతలు వల్ల రోడ్డు ప్రమాదాలు జరగకముందే రహదారులు భవనాలు శాఖ అధికారులు దృష్టి సారించి రోడ్లపై ఏర్పడిన గుంతలకు తక్షణమే మరమ్మతులు చేయించి. ప్రయాణికులకు మోక్షం కలిగించాలని పలువురు కోరారు.

**- బిజెపి పార్టీ నాయకుడు నిరసన**



భారతీయ జనతా పార్టీ అన్నపురెడ్డిపల్లి మండల కార్యదర్శి మొగలి రామకృష్ణ రోడ్డుపై ఏర్పడిన గుంతలు కు సంబంధిత శాఖ అధికారులు తక్షణమే మర్మతులు చేపట్టించాలని. రోడ్డు పై కొద్ది సేపు బైఠయించి. సోమవారం నిరసన వ్యక్తం చేశాడు. రామకృష్ణ మాట్లాడుతూ ఈ రహదారులు పైనే స్కూల్ బస్సుల్లో విద్యార్థులు, వాహనాలపై ఉద్యోగాల రిత్యా ఉద్యోగులు, వ్యాపారస్తులు, పనులు నిమిత్తం ప్రజలు ప్రయాణిస్తుంటారని. ప్రమాదం జరిగి కుటుంబాలు శోకిస్తేనే గాని అధికారులు స్పందిచరా..! అని మండిపడ్డారు. రహదారులు భవనాల శాఖ అధికారులు. నిర్లక్ష్యం వహించకుండా ప్రజలు ప్రాణాలకు విలువుంచి. రోడ్లు మరమ్మతులు చేపట్టించాలన్నారు.

# సిపిఐ పాల్వంచ పట్టణ 19వ మహాసభను జయప్రదం చెయ్యండి..

**- పేదలు, కష్ట జీవులు, కార్మికుల పార్టీ సిపిఐ**

**- ప్రజాబలంతోనే వందేళ్లు మనగలిగాం**

**- ముత్యాల విశ్వనాథం సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు**

పాల్వంచ టౌన్, జూలై7 ప్రభాతవార్త:



జూలై 12న జరగనున్న సీపీఐ పాల్వంచ పట్టణ 19వ మహాసభను జయప్రదం చేయాలని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక చంద్ర రాజేశ్వరరావు భవన్ లో ఆహ్వాన సంఘ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలు, కష్టజీవులు, కర్షకులు, కార్మికుల పార్టీ సిపిఐ అని, సుదీర్ఘ పోరాటాలు, త్యాగాలతో నిర్మితమైన ఎర్ర జెండా పార్టీకి ఎదురులేదని, మరో వందేళ్లైనా చెక్కు చెదరకుండా అజేయంగా నిలుస్తుందని, నిరంతరం సమరశీల పోరాటాలు సాగిస్తున్న సిపిఐ ఒక ప్రాంతానికో, ఒక వర్గానికో పరిమితమైన పార్టీ కాదని స్పష్టం చేశారు. ప్రజలకు సేవలందించేందుకు పురుడుపోసుకున్న పార్టీకి ప్రతినిధులుగా పనిచేయడం అదృష్టంగా కార్యకర్తలు భావించాలన్నారు. పాల్వంచ ప్రాంతంలో సిపిఐకి ఎదురులేదని, ఇది ప్రజలకు అందించిన సేవల ఫలితమేనన్నారు. జూలై 12న పట్టణ పరిధిలోని లారీ అసోసియేషన్ హాల్ నందు మహాసభ నిర్వహించనున్నట్లు, పట్టణ పరిధిలోని ప్రతి వార్డు నుండి కార్యకర్తలు సానుభూతిపరులు అధిక సంఖ్యలో పాల్గొని పట్టణ మహాసభను జయప్రదం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి అడుసుమిల్లి సాయిబాబా మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు జిల్లా సమితి సభ్యులు బండి నాగేశ్వరరావు, వీ పద్మజ, డీ సుధాకర్, నాయకులు వీసంశెట్టి విశ్వేశ్వరరావు, చెన్నయ్య, అన్నారపు వెంకటేశ్వర్లు, ఇట్టి వెంకట్రావు, శనగారపు శ్రీనివాసరావు, నరహరి నాగేశ్వరరావు, ఉప్పుశెట్టి సునీల్, ఉపేంద్ర చారి, మన్నెం వెంకన్న, జకరయ్య, శీతి రెహమాన్, వాడే లక్ష్మీ, గాలి పద్మ, లక్ష్మీ, రాకేష్, ఓగిరి, కుర్రు రమేష్, వెంకట్రామయ్య, రవి, వెంకన్న, కరీం తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు


ములకలపల్లి జూలై 7 ప్రభాతవార్త :



మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ( ఎమ్మార్పీఎస్ ) ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మండల పరిధిలోని జగన్నదపురంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ కమిటీ మండల అధ్యక్షుడు బండ్ల మోహన్ రావు చేతుల మీదుగా జండా ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ జన్మదిన కేక్ కట్ చేసి వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కౌలురి ప్రసాద్, కనకం సాయిరాం, కనకం రాము, కనకం శ్రీనివాస్, కనకం చిన్నయ్య, పిడియాల నరేశ్, కనకం కృష్ణ, బండ్ల ప్రసాద్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మణుగూరులో రాపిడ్‌ఫీవర్ సర్వే

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 07 :



మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని అన్నిగ్రామాల్లో రాపిడ్‌ఫీవర్ సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా మణుగూరు పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ నిషాంత్‌రావు మాట్లాడుతూ.. వారంలో ఒక్కరోజు డ్రైడే పాటించాలని, ఇండ్ల పరిసర ప్రాంతాల్లో నీటినిల్వలు లేకుండా చూసుకోవాలని సూచించారు. అనంతరం హెల్త్‌క్యాంప్లు నిర్వహించి రక్తనమూనాలు సేకరించి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 9న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

## - ఏఐకేఎస్ జిల్లా కార్యదర్శి కొండపర్తి

**చింతకాని ప్రభాతవార్త జులై 7 :**

కేంద్ర ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ ఈనెల9న జరిగే దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని ఏఐకేఎస్ ఖమ్మం జిల్లా కార్యదర్శి కొండపర్తి గోవిందరావు పిలుపునిచ్చారు. సోమవారం చింతకాని మండల ఏఐకేఎస్ మండలకమిటీ సమావేశం దొబ్బల వెంగళరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో కొండపర్తి గోవిందరావు మాట్లాడుతూ దేశంలో ప్రస్తుతం కార్పొరేట్ అనుకూల కార్మిక, కర్షక వ్యతిరేక ప్రభుత్వం నడుస్తుందన్నారు. ఎన్నికలకు ముందు మూడు వ్యవసా నల్లచట్టాలపై తప్పుతెలుసుకున్నామని వాటిని రద్దుచేస్తామన్న మోడీ ఇంత వరకు వాటిని రదు చేయలేదన్నారు. వందేళ్లు పోరాడి సాధించుకున్న కార్మిక హక్కుల చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్లుగా విభజించి తీసుకురావడంలో మోడీ అంతర్యం ఏమిటో అర్ధమవుతుందన్నారు.సమగ్ర ఖర్చుల ప్రాతిపాదిక రైతులు పండించే పంటలన్నింటికీ కనీస మద్దతు ధర నిర్ణయించాలని స్వామినాధన్ కమీషన్ సిఫారసులను అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. నాలుగు లేబర్ కోడ్లను పూర్తిగా రద్దుచేసి వాటి స్థానంలో గతంలో




కార్మికులు పోరాడి సాధించుకన్న 44 చట్టాలను పునరుద్దరించాలని డిమాండ్ చేశారు. ఈనెల తొమ్మిదిన జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఏఐకేఎస్ జిల్లా నాయకులు వేపూరి రవీంద్రబాబు, పావులూరి మల్లిఖార్జునరావు, వ్యకాస జిల్లా అధ్యక్షులు పగిడిపల్లి ఏసు, రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కూచిపుడి రవి,, మండల అధ్యక్షుడు దొబ్బల వెంగళరావు, కార్యదర్శి పదిమల వెంకటనర్సయ్య, సిపిఐ మండల కార్యదర్శి దూసరి గోపాలరావు, సహాయ కార్యదర్శి మార్గం శ్రీను, వ్యకాస జిల్లా ఉపాధ్యక్షులు గోగుల ఆది, ఏఐవైఎఫ్ జిల్లా కోశాధికారి కొల్లి రవి, వ్యాకన జిల్లా సహాయ కార్యదర్శి సింగారపు సత్యనారాయణ, రైతు సంఘం నాయకులు కొండవర్తి బాలాజీ, సారిక వెంకటనర్సయ్య, బొడ్డు కొండలరావు, సింగారవు రామలింగం, అనిల్, శ్రీను, పుల్లయ్య, రాంబాబు,నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## - మండల వైద్యాధికారి డాక్టర్ అంకం అరుణాదేవి



**ప్రభాతవార్త ముదిగొండ:**

సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల వైద్యాధికారి డాక్టర్ అరుణాదేవి అన్నారు. సోమవారం ముదిగొండ మండల కేంద్రంలోని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆమె మాట్లాడుతూ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున, వైద్య, ఆరోగ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండి, ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా దోమల ద్వారా వ్యాపించే వ్యాధులను అరికట్టడానికి తగిన చర్యలు తీసుకోవాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ సీజన్ లో మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా వ్యాధులు వ్యాపించే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని మండల వైద్యాధికారి గారు తెలిపారు. వర్షాలు కురుస్తున్నందున, సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉంది, కాబట్టి వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆమె పేర్కొన్నారు. దోమల ఉత్పత్తిని అరికట్టడానికి తగిన చర్యలు తీసుకోవాలని, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని చెప్పారు. అలాగే, ప్రజలు కూడా వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, వేడి ఆహారాన్ని తీసుకోవాలని, నీటినిల్వలు లేకుండా చూసుకోవాలని ప్రజలను కోరారు.

# మాదిగ జాతి సంక్షేమమే ఎమ్మార్పీఎస్ లక్ష్యం

## - ఆవిర్భావ వేడుకల్లో అధ్యక్షుడు మేకలరాజా

**మధిర జూలై 7 ప్రభాతవార్త :**

మాదిగ జాతి సంక్షేమం అభివృద్ధి లక్ష్యంగా మందకృష్ణ మాదిగ నేతృత్వంలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భవించిందని ఎమ్మార్పీఎస్ మధిర మండల అధ్యక్షుడు మేకలరాజా అన్నారు సోమవారం ఎమ్మార్పీఎస్ 31 వ ఆవిర్భావ దినోత్సవం ను పురస్కరించుకొని మధిర పట్టణంలోని ఎస్సీ కాలనీలో మండల పరిధిలోని పలు గ్రామాల్లో పతాకావిష్కరణ నిర్వహించి, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా రాజాతో పాటు పలువురు మాట్లాడుతూ అణగారిన వర్గాల కు రాజ్యాంగం కల్పించిన హక్కులను రిజర్వేషన్లను అమలు చేయాలన్న లక్ష్యంతో మాదిగ జాతికి ఎస్సీ వర్గీకరణ ద్వారానే న్యాయం జరుగుతుందన్న ఆశయంతో ఉద్యమం నుండి పుట్టిన ఎమ్మార్పీఎస్ 30 ఏళ్ల తర్వాత లక్ష్యాన్ని ముద్దాడిందని అన్నారు. మందకృష్ణ మాదిగ నిస్వార్థంగా మాదిగలకు



మద్దతుగా అండగా నిలబడి చేసిన పోరాటాలు చరిత్రలో నిలిచిపోతాయన్నారు కేవలం మాదిగల కోసమే కాకుండా పేద బడుగు బలహీన వర్గాలు మైనార్టీల సంక్షేమం కోసం చేసిన పోరాటాల ద్వారా రాజీవ్ ఆరోగ్యశ్రీ లాంటి అనేక సంక్షేమ పథకాలకు రూపకల్పన జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్సపు ఏనుక మాదిగ, పల్లె పోగు స్వామి మాదిగ, రావూరి రాజా మాదిగ, ప్రకాష్ రావు గారు మాదిగ, గద్దల వెంకటేశ్వర్లు మాదిగ, గద్దల స్వామి మాదిగ, కాలనీ పెద్దలు, యువకులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

# సేంద్రియ వ్యవసాయమే రైతన్నకు అధిక లాభాలు..

## - ప్రకృతి వ్యవసాయంపై దృష్టి సారించాలి..

## - రైతుల అవగాహన సదస్సులో ఏడిఎ విజయచంద్ర..

**చింతకాని ప్రభాతవార్త జూలై 7:**

సుస్థిర సేంద్రియ వ్యవసాయం ద్వారా రైతన్నలు అధిక దిగుబడి పొంది లాభాలు పొందవచ్చని మధిర వ్యవసాయ సహాయ సంచాలకులు ఎస్ విజయ చంద్ర తెలిపారు మండల పరిధిలోని పాతర్లపాడు గ్రామంలో ప్రకృతి వ్యవసాయంపై సోమవారం రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా ఏ డీ ఏ విజయచంద్ర మాట్లాడుతూ భూమి జీవ శక్తి పెరగాలంటే కచ్చితంగా సేంద్రియ వ్యవసాయం ద్వారానే సాధ్యమవుతుందన్నారు భూసారాన్ని పెంచుకోవడమే కాకుండా మట్టి నాణ్యత మెరుగుపడుతుందని ఆరోగ్యవంతమైన పంట లభిస్తుందని ఆయన



అన్నారు అంతేకాకుండా పంటకు మంచి గిట్టుబాటు ధర ఉంటుందని చెప్పారు అనంతరం ఎన్జీవో మారయ్య మాట్లాడుతూ సేంద్రియ వ్యవసాయానికి జీవన ఎరువులు వర్మీ కంపోస్టు, గోమూత్రం ,పుల్లటి మజ్జిగ, బ్రహ్మాస్త్రం ,ద్రవజీవామృతం, ఘనజీవామృతం ,ప్రకృతిలో లభించే ఆకులతో తయారు చేసే కషాయాలు ద్వారా వ్యవసాయం సాగు చేయొచ్చని తద్వారా ఆరోగ్యవంతమైన పంటలతో పాటు భూసారాన్ని పెంచుకోవచ్చు అన్నారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సోములపల్లి మానస ఏఈఓలు తేజ కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి జూనియర్ పూట్ బాల్ పోటీలకు కలవరవేణి ఎంపిక

**చింతకాని ప్రభాతవార్త జూలై 7 :**

ఈనెల తొమ్మిదో తారీఖు నుండి 12వ తారీకు వరకు మంచిర్యాల జిల్లా రామకృష్ణాపురంలో జరిగే జూనియర్ బాలికల ఫుట్ బాల్ రాష్ట్ర స్థాయి పోటీలకు నేరడ జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్ కు చెందిన ఎనిమిదో తరగతి విద్యార్థిని ఎం కలవరవేని ఎంపిక ఎంపికయ్యారు.. మారుమూల ప్రాంతంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతోపాటు ఆటల్లో కూడా ఎంతో ప్రతిభ కనబరుస్తు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కవటం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు దుర్గ భవాని, యాజమాన్యం ఫిజికల్ డైరెక్టర్ ఈర్ల భాగ్యలక్ష్మి తదితరులు అభినందించారు.






# 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి

## - అఖిలపక్ష ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ

**మధిర జూలై 7 ప్రభాతవార్త :**



కేంద్ర ప్రభుత్వం దేశంలోని కార్మిక రంగానికి నష్టం కలిగించే విధంగా తీసుకువచ్చిన నల్ల చట్టాలను తక్షణమే ఉపసంహరించుకోవాలని కోరుతూ, ఈ నెల 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు పిలుపునిచ్చిన నేపథ్యంలో దానిని విజయవంతం చేయాలని కోరుతూ అఖిలపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలో భారీ మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మడుపల్లి గోపాలరావు, మల్లాది హనుమంతరావు, ఊట్ల కొండలరావు, మంద సైదులు, చెరుకూరి వెంకటేశ్వరరావు తదితరులు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం దేశంలో కార్పొరేట్ శక్తుల కు తొత్తుగా మారి సంఘటిత సంఘటిత రంగాల కార్మికుల హక్కులను నిర్వీర్యం చేస్తూ తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్లను తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వానికి దేశవ్యాప్తంగా ఉన్న కార్మిక శక్తి ని చాటి చెప్పే దిశగా అఖిలపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జూలై 9వ తేదీన తలపెట్టిన దేశావ్యాపిత సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.

# ఆయిల్ పామ్ సాగుతో రైతాంగానికి లాభదాయకం

## - పంటల సాగుకు ప్రభుత్వం ప్రోత్సాహం

**మధిర జూలై 7 ప్రభాతవార్త :**

ఆయిల్ ఫామ్ పంటలను సాగు చేయడం ద్వారా రైతాంగానికి ప్రభుత్వం నుండి ప్రోత్సాహంతో పాటు పూర్తి లాభదాయకంగా ఉంటుందని మధిర ఉద్యాన అధికారి ఎ.విష్ణు, వ్యవసాయ అధికారి, సాయిదిక్షిత్ ఆయిల్ ఫెడ్ ఫీల్డ్ ఆఫీసర్ రామ కృష్ణ తెలిపారు. సోమవారం మండల పరిధిలోని సిద్దినేనిగూడెం గ్రామంలో రైతు సురంశెట్టి కిశోర్ భూమిలో చేపట్టిన ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్ ప్రోగ్రామ్ లో అధికారులు పాల్గొన్నారు. సందర్భంగా ఉద్యాన అధికారి విష్ణు మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలో ఆయిల్ పామ్ పంట లాభదాయకమని ఒకసారి నాటితే 30 సంవత్సరాల వరకు ఆదాయాన్ని ఇచ్చే పంట అని,కోతుల నుండి ప్రకృతి వైపరీత్యాల నుండి హాని లేని పంట అని,చీడ పీడలు తక్కువగా ఆశించే పంట అని,మార్కెటింగ్ సౌకర్యం ఉన్న పంట అని తెలిపారు. ప్రభుత్వం 200 రూపాయల విలువ గల మొక్కని రాయితీ మీద 20 రూపాయల కి ఇవ్వడం తో పాటు 4 సంవత్సరం ల పాటు నిర్వహణ ఖర్చుల కింద ప్రతి సంవత్సరం ఎకరాకు రూ.4200 చొప్పున ఇస్తుందన్నారు. ఆయిల్ పామ్ పంటకు ఎస్టీ మరియు ఎస్టీలకు 100 శాతం,తీది లకు మరియు చిన్న సన్న కారు రైతులకు 90 శాతం,ఇతరులకు 80 శాతం రాయితీ పై డ్రిప్ పరికరాలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు., ఆయిల్ పామ్ మొక్కలకు, తోట నిర్వహణ ఖర్చులకు నాలుగు సంవత్సరాల వరకు, డ్రిప్ ఇరిగేషన్ కు, ఒక ఎకరానికి రూ.50,918లు ప్రభుత్వం సబ్సిడీ ఇస్తుందని తెలిపారు.



# ముమ్మరంగా రామాలయ మాఢవీధుల విస్తరణ పనులు

**-విస్తరణ పనుల అనంతరం దేవస్థానం అభివృద్ధికి పనులు ప్రారంభిస్తాం**

**-నష్టపోయే భూయజమానులకై షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి నా తరపున ప్రయత్నిస్తా**

**-రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**-సెంట్రల్‌లైటింగ్, డివైడర్ల నిర్మాణ పనులకు సంబంధించిన శిలాఫలకాన్ని ప్రారంభించిన మంత్రి**

**భద్రాచలం, ప్రభాతవార్త :**

దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానమును టెంపుల్ సిటీగా పాత పూర్వ వైభవంగా తేవడానికి భూ సమస్య ఉండుటవలన దేవస్థానం అభివృద్ధి చేయడానికి జాప్యం జరిగిందని, దేవాలయం మాడవీధుల చుట్టూ ఉన్న ఇంటి యజమానులు సమ్మతించటంతో కావలసిన నిధుల కోసం సీఎం దృష్టికి తీసుకుపోగా వెంటనే నిధులు విడుదల చేయడంతో మాడవీధుల విస్తరణ ప్రక్రియ ప్రారంభమై ముమ్మరంగా సాగుతుందని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ సహకార మరియు చేనేత జౌళి శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. సోమవారం భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం మాడవీధుల విస్తరణ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం అభివృద్ధి చేయడానికి భూ సేకరణ కోసం ఎన్నో సంవత్సరాల నుండి నివాసం ఉంటున్న మాడ వీధుల ఇంటి యజమానులను ఒప్పించడానికి రెవెన్యూ యంత్రాంగం అహర్నిశలు శ్రమించి ఎంతో కృషి చేసిందని అన్నారు. అందుకు వారిని ప్రత్యేకంగా అభినందిస్తూ, దేవస్థానం అభివృద్ధి నిధుల కోసం ఖమ్మం జిల్లాకు చెందిన తెలంగాణ మంత్రివర్యులు భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని నియోజకవర్గ శాసనసభ్యులు అందరం కలిసి మంత్రుల దృష్టికి తీసుకొని పోయి వారి ద్వారా సీఎం దృష్టికి తీసుకుపోగా వెంటనే భద్రాచలం దేవస్థానం అభివృద్ధి కొరకు మొదటి విడతగా రూ.33 కోట్ల రూపాయలు విడుదల చేశారని, ఇంకా నాలుగు కుటుంబాలు మిగిలిపోయాయని ,వారికి కూడా నిధులు ఇప్పించి మాడవీధుల విస్తరణ ప్రక్రియ పూర్తి స్థాయిలో చేసి దానికి సంబంధించిన ఫైలును సీఎం దృష్టికి తీసుకొని పోయి, దేవదాయ శాఖ ఆగమ పండితుల ప్రకారము దేవస్థానం అభివృద్ధికి పనులు ప్రారంభిస్తామని అన్నారు. దేవస్థానం అభివృద్ధికి మాడవీధుల విస్తరణ చేయడానికి అక్కడ నివాసం ఉంటున్న కుటుంబాలను జిల్లా కలెక్టర్, ఐటీడీఏ పీవో, ఆర్డీవో, తాసిల్దార్ సమిష్టిగా కుటుంబాల వారిని ఒప్పించి దేవస్థానం అభివృద్ధికి సహకరించారని అందుకు ఆ కుటుంబాల వారికి ధన్యవాదాలు తెలుపుతూ, జిల్లా అడ్మినిస్ట్రేషన్ కు నష్టం జరగకుండా మాడవీధులలో నివాసం ఉన్న కుటుంబాలకు మంచి జరిగేలా వారికి ఇండ్లు ఇప్పిస్తామని, జీవనోపాధి కొరకు షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేసుకోవడానికి అవకాశం కల్పించాలని మాడవీధుల యజమానులు కోరినట్లు తన దృష్టికి వచ్చిందని, తప్పకుండా షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి నా తరపున ప్రయత్నాలు చేస్తానని, దేవస్థానం అభివృద్ధికి సహకరించిన ఆ కుటుంబాల వారికి జీవనోపాధి కల్పించడానికి తప్పనిసరిగా ప్రయత్నిస్తానని అన్నారు. అంతకుముందు భద్రాచలం పట్టణంలోని అంబేద్కర్ సెంటర్లో అంబేద్కర్ సెంటర్ నుండి చర్ల రోడ్డు వరకు స్పెషల్ డెవలప్మెంట్ నిధులతో కోటి 15 లక్షల వ్యయంతో సెంట్రల్ లైటింగ్, డివైడర్లు నిర్మాణం చేపట్టే శిలాఫలకాన్ని ఆయన శంకుస్థాపన చేసి, దేవస్థానం మాడవీధుల విస్తరణ పనులను పరిశీలించి మాడవీధుల పక్కన ఉన్న హోటల్లో జిల్లా అధికారులతో కలిసి టీ తాగుతూ కాసేపు సేద తీరారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ బి పాటిల్, ఐటీడీఏ పీవో బి రాహుల్, ఏ ఎస్ పి విక్రాంత్ కుమార్ సింగ్, శిక్షణ కలెక్టర్ సౌరబ్ శర్మ, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, ఆర్డీవో దామోదర్ రావు, భద్రాచలం తాసిల్దార్ జగదీష్ ప్రసాద్, పంచాయతీరాజ్ ఈ ఈ సత్యనారాయణ, డి ఈ ఇర్ఫాన్, ఏఈ శ్రీరామ్, మిషన్ భగీరథ ఏఈఈ రాజారావు, జి పి ఈవో శ్రీనివాస్ మరియు ఇతర శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.





# ఎం.వి.టి.సిలో ఈ.పీ ఆపరేటర్స్, మోటార్ వెహికల్ డ్రైవర్స్ కు భద్రతపై అవగాహన సదస్సు

**రుద్రంపూర్, జులై 7 ప్రభాతవార్త:**

ఉపరితల గనులలో ప్రమాదాలు జరగకుండా భద్రతతో కూడిన బొగ్గు ఉత్పత్తి, ఉత్పత్తి అయిన బొగ్గు రవాణా చేయుటకు సేఫ్టీ మేనేజ్మెంట్ ప్లాన్(ఎస్.ఎం.పి) ఇంప్లిమెంటేషన్ పై అవగాహన కలిగించేందుకు కొత్తగూడెం ఏరియాలోని రుద్రంపూర్ మైన్స్ ఒకేషనల్ ట్రైనింగ్ సెంటర్ (ఎం.వి.టి.సి) నందు ఈ.పీ ఆపరేటర్స్, మోటార్ వెహికల్ డ్రైవర్స్ కు భద్రతపై రెండు రోజుల అవగాహన సదస్సు ను నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా కొత్తగూడెం ఏరియా జీఎం ఎం. షాలేం రాజు, జీఎం (సేఫ్టీ) చింతల శ్రీనివాస రావులు హాజరైన్నారు. వారికి ముందుగా పుష్ప గుచ్చంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కొత్తగూడెం ఏరియా జీఎం ఎం. షాలేం రాజు మాట్లాడుతూ... మైన్స్/ ఉపరితల గనులలో ఈ.పీ ఆపరేటర్స్ మోటార్ వెహికల్ డ్రైవర్స్ వాహనాలు నడిపినప్పుడు స్పీడ్ లిమిట్ ను తప్పక పాటించాలని అలాగే బొగ్గు రవాణా చేస్తున్నప్పుడు కూడా తప్పక స్పీడ్ లిమిట్ ను పాటించాలని అన్నారు. అలాగే వర్షాకాలంలో బొగ్గు ఉత్పత్తి కి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఈ అవగాహన సదస్సు ను ఈ.పీ ఆపరేటర్స్ మోటార్ వెహికల్ డ్రైవర్స్ సద్వినియోగం చేసుకొని ప్రమాదాలు జరుగకుండా బొగ్గు ఉత్పత్తి చేయాలని అవగాహన సదస్సు కు హాజరైనా వారికి తెలియజేశారు. జీఎం (సేఫ్టీ) సిహెచ్. శ్రీనివాసరావు మాట్లాడుతూ... మైన్స్, ఉపరితల గనుల ఆవరణంలో తిరిగే వాహనాలను తప్పక మెయింటెనెన్స్ వర్క్ చేయించాలని తద్వారా ప్రమాదాలను అరికట్టవచ్చుని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ వి. మల్లికార్జునరావు, ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్, జీకేఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎం శ్రీ రమేష్, ఎస్ ఓ టు జీఎం జీవీ కోటిరెడ్డి, ఏరియా ఇంజనీర్ కే. సూర్యనారాయణ రాజు, డిజీఎం (ఐఎస్ఓ) జీ.వీ.ఎం.ఎస్ విజయకుమార్, డిజీఎం (పర్సనల్) జి.వి. మోహన్ రావు, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ ఏం వెంకటేశ్వరరావు, ఎంవిటీసీ మేనేజర్ జి.లక్ష్మణ్ ఎంవిటీసీ ఆఫీసర్ కె.చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# మారేళ్లపాడు లిఫ్ట్‌ఇరిగేషన్ పనులను త్వరగా పూర్తిచేయాలి

**- రాష్ట్ర వ్యవసాయశాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**మణుగూరు, ప్రభాతవార్త, జూలై 07 :**



మారేళ్ల పాడు లిఫ్ట్ఇరిగేషన్ పనులను త్వరగా పూర్తిచేయాలని వచ్చేసీజన్ నాటికి పిన పాక నియోజకవర్గంలో 25వేల ఎకరాలకు సాగునీరు అందించాలని రాష్ట్ర వ్యవసాయశాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఆయన సోమవారం అశ్వాపురం మండలంలోని మారేళ్లపాడు లిఫ్ట్ఇరిగేషన్ పనులు పరిశీలించారు. ఈ లిఫ్ట్ఇరిగేషన్ పనులు పూర్తయితే తుమ్మలచెరువు ద్వారా అశ్వాపురం మండలంలో 15ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందుతుందన్నారు. పనులు ప్రారంభించి ఏడాది గడిచినా పనుల్లో పురోగతి సరిగ్గాలేదని, పనుల్లో జాప్యం ఎందుకు జరుగుతుందని అధికారులపై మండిపడ్డారు. ప్రభుత్వం నుంచి గానీ, టెక్నికల్‌గా కానీ ఎటువంటి అడ్డంకులు లేవని, అన్ని అనుమతులున్నాయని పనులు వేగవంతంగా పూర్తిచేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఆర్డీవో దామోదర్, ఇరిగేషన్ అధికారులు రవికుమార్, తెల్లం వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు పండ్లు పంపిణీ చేసిన ఎంఆర్‌పిఎస్

**చర్ల, జూలై 7 ( ప్రభాతవార్త) :**

ఎంఆర్‌పిఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సోమవారం చర్లలోని వనవాసీ కళ్యాణ పరిషత్ కొమరం భీం విద్యార్థి నిలయం విద్యార్థులకు సంఘం మండల అద్యక్షుడు మచ్చా రాజా నేతృత్వంలో పండ్లు, మిఠాయిలను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల అభ్యన్నతికి మంద కృష్ణ చేసిన పోరాటం మరువలేనిదని అన్నారు. బడుగు బలహీన వర్గాలవకొరకు కృషి చేసిన సంస్ద ఆవిర్భావం సందర్భంగా విద్యార్థులకు వితరణ అందించడం సంతోషకరమని పేర్కొన్నారు. విద్యార్థులు శ్రద్ధతో చదివి ఉన్నత స్దితికి చేరుకోవాలని ఆకాంక్షించారు. అంతకుముందు జిపి పల్లిలో ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో వేల్పుల రామారావు, చెన్నం రామ్మూర్తి, పూసం ముత్యాలరావు, కొప్పుల రాంబాబు, బోయిల ప్రవీణ్, గుద్దేటి నాగరాజు, అలవాల చంద్రయ్య, పూసం సోమరాజు, మచ్చా వెంకటేశ్వర్లు, కూరపాటి వీర్రాజు, వరికిల్ల రమణయ్య, మచ్చా బాబు, ఇల్లందుల రమేష్ పాల్గొన్నారు.



# దుమ్ముగూడెం గ్రామవాసికి దక్కిన అరుదైన గౌరవం

**-గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా మూడు గోల్డ్ మెడల్స్ అందుకున్న లంక కనక దుర్గ దేవి**

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**



దుమ్ముగూడెం మండలంలోని దుమ్ముగూడెం గ్రామ వాసికి అరుదైన గౌరవం దక్కింది. బీఆర్ఎస్ పార్టీ మండల యువజన అధ్యక్షుడు లంక శివ సతీమణి లంక కనకదుర్గదేవీ ఎంఎస్సీ (మాథ్స్) సబ్జెక్టుకు గాను యూనివర్సిటీలో అత్యధిక మార్కులు సాధించిన సందర్భంగా వరంగల్‌లోని స్నాతకోత్సవం కన్వెన్షన్ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ చేతులమీదుగా ఒకేసారి మూడు గోల్డ్‌మెడల్స్ అందుకున్నారు. ఈ సందర్భంగా దుమ్ముగూడెం మండలం వాసులు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.



# 15 ప్రభుత్వ పాఠశాలలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలి

-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

-స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ద్వారా అభివృద్ధి పనులు చేపట్టాలి

-ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ వారం రోజులలో పూర్తి చేయాలి

-జి ప్లస్2 విధానంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ప్రణాళిక

ఇందిరమ్మ ఇండ్లు, విద్యా శాఖ, తదితర అంశాలపై సమీక్షించిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం బ్యూరో జూలై 07, ప్రభాత వార్త :**

జిల్లాలో 15 ప్రభుత్వ పాఠశాలలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని, దీనికి అవసరమైన పటిష్ట ప్రణాళికలు తయారు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి ఇందిరమ్మ ఇండ్లు, విద్యా శాఖ, తదితర అంశాలపై సోమవారం సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ.. జిల్లాలో 15 ప్రభుత్వ పాఠశాలలను ఎంపిక చేసి, పైలెట్ ప్రాజెక్టు క్రింద వాటిని సంపూర్ణంగా అభివృద్ధి చేయాలని అన్నారు. తెలంగాణ విద్య కమీషన్ చైర్మన్ ఆకునూరి మురళీతో సమన్వయం చేసుకుంటూ ఈ కార్యక్రమం చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. 15 ప్రభుత్వ పాఠశాలలను పైలెట్ గా అభివృద్ధి చేయాలని, ఎటువంటి పొరపాట్లు రాకుండా ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని, దీనికి అవసరమైన నిధులను ప్రత్యేకంగా ఎస్.డి.ఎఫ్, సిఎస్ఆర్ నిధుల ద్వారా మంజూరు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రతి పాఠశాలకు ప్రత్యేక అభివృద్ధి ప్రణాళికలు తయారు చేయాలని, ఎటువంటి నిర్లక్ష్యానికి ఆస్కారం ఉండకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రస్తుతం ఉన్న 12 కోట్ల సిఎస్ఆర్ నిధులతో పనులు ప్రారంభించాలని కలెక్టర్ తెలిపారు. 15 ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టే అభివృద్ధి పనుల ప్రతిపాదనలు తయారు చేసి తెలంగాణ విద్యా కమీషన్ చైర్మన్ ఆమోదం తీసుకుని అవసరమైన పరిపాలన ఉత్తర్వులు జిల్లా స్థాయిలో జారీ చేయాలని కలెక్టర్ సూచించారు. స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ద్వారా ఈ అభివృద్ధి పనులు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. మధిర పట్టణంలో జి+2 మోడల్ లో ఇందిరమ్మ ఇండ్లు నిర్మించే ప్రతిపాదనలు తయారు చేయాలని అన్నారు. 13 ఎకరాల స్థలం గుర్తించామని, అక్కడ 427 ఇండ్లు నిర్మించడానికి ప్రణాళికలు అందించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. గుడిసెల్లో ఉంటున్న పేదలను ఎంపిక చేసి ఇండ్లు మంజూరుకు మొదటి ప్రాధాన్యత కల్పించాలని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం అర్బన్ మండలం, సత్తుపల్లి, వైరా, పాలేరు అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో కూడా పెండింగ్ ఇండ్ల మంజూరు కోసం లబ్దిదారుల ఎంపిక బఫర్ జాబితాతో కలిపి సిద్ధం చేయాలని అన్నారు. ఇందిరా మహిళా డైరీ క్రింద అవసరమైన షెడ్స్ ఉపాధి హామీ క్రింద నిర్మించాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, హౌసింగ్ పిడి భూక్యాశ్రీనివాస్, విద్యాశాఖ ప్లానింగ్ కో ఆర్డినేటర్ రామకృష్ణ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులు సత్వరమే పరిష్కరించాలి

-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

-ప్రజావాణి పట్ల ప్రజలలో విశ్వాసం కల్పించాలి

-మండల స్థాయిలో అధిక సమస్యలు పరిష్కారం కావాలి

**ఖమ్మం, జూలై, 07, ప్రభాత వార్త :**

ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ.. 2025 జనవరి నుండి ఇప్పటి వరకు పెండింగ్ ఉన్న185 ప్రజావాణి దరఖాస్తులను 7 రోజుల్లో పరిష్కరించాలని అన్నారు. ప్రజావాణి కార్యక్రమంపై ప్రజలలో నమ్మకం కలిగించాలని తెలిపారు. జిల్లా అధికారులు ప్రతి వారం మండల అధికారులతో ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారం పై సమీక్షించాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో ప్రజావాణి కార్యక్రమం మండల స్థాయిలో సమర్థవంతంగా చేపట్టాలని, ప్రజల సమస్యలు చాలా వరకు మండలంలోనే పరిష్కారం కావాలని అన్నారు. ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామ ప్రజలకు సంబంధించిన సామూహిక సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతతో చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం అధికారులు ఒక అడుగు ముందుకు వేసి పని చేయాలని అన్నారు. జిల్లా అధికారులు క్షేత్ర స్థాయిలో ప్రభుత్వ పాఠశాలలను తనిఖీ చేస్తూ అక్కడ ఉన్న గ్యాప్స్ ను గుర్తించాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి అధికారి చెక్ లిస్ట్ తయారు చేసుకొని ప్రభుత్వ పాఠశాలల పనితీరుపై ఫీడ్ బ్యాక్ అందించాలని కలెక్టర్ తెలిపారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏ.ఓ. కె. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# నేటితో ముగియనున్న ఎప్ సెట్ స్లాట్ బుకింగ్ కౌన్సిలింగ్

-సెకండ్ ఫేజ్ ప్రక్రియ 25 నుంచి ప్రారంభం

**ఖమ్మం విద్యా విభాగం జూలై7, ప్రభాత వార్త:**



గత వారం రోజులు గా ఎస్.ఆర్.బి.జి.ఎన్.ఆర్ కళాశాల లో జరుగుతున్న ఎప్ సెట్ 2025 ప్రవేశాల కౌన్సిలింగ్ నేటి తో ముగియనున్నదని కళాశాల ప్రిన్సిపాల్ డా.మొహ్మద్ జాకిరుల్లా తెలిపారు. సోమవారం800 మంది స్లాట్ బుకింగ్ చేసుకోగా 760మంది హాజరయ్యారని కౌన్సిలింగ్ కోఆర్డినేటర్ డా.చందా సుధాకర్ వెల్లడించారు. ఈ నెల ఒకటి నుంచి ప్రారంభమైన స్లాట్ బుకింగ్ సర్టిఫికెట్ వెరిఫికేషన్ ఫేస్ వన్ నేటితో ముగియనుంది. ఈనెల 6 నుంచి 10వ తేదీ వరకు వెబ్ ఆప్షన్ చేసుకునేందుకు అవకాశం ఉంది. మొదటి విడతలో కౌన్సిలింగ్ కు హాజరై సర్టిఫికెట్ వెరిఫికేషన్ ,వెబ్ ఆప్షన్ పెట్టుకున్న విద్యార్థులకు ఆయా కళాశాలలో సీట్లు లభించాయో లేదో తెలుసుకునేందుకు ఈనెల 13న ర్యాంకుల వారిగా సీట్ల కేటాయింపు వివరాలు వెల్లడించనున్నారు. ఈనెల 14 నుంచి 15 వరకు సీటు రాని అభ్యర్థులు లేదా బ్రాంచ్ ను, కళాశాలను మార్చుకోవాల్సి ఉన్న విద్యార్థులు ఆయా వివరాలు మార్చుకునేందుకు అవకాశం కల్పించారు. సెకండ్ ఫేజ్ సర్టిఫికెట్ వెరిఫికేషన్ స్లాట్ బుకింగ్ కోసం ఈ నెల 25 నుంచి ప్రారంభం కానుంది. ఫైనల్ ఫేజ్ ఆగస్టు 5న కొనసాగనుంది. అదేవిధంగా ఆగస్టు 23న స్పాట్ అడ్మిషన్స్ ప్రక్రియ కొనసాగును ఉంది.

# రోటరీ క్లబ్ ఆఫ్ ఖమ్మం నూతన అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేసిన వల్లభనేని రామారావు

**ఖమ్మం కల్చరల్ జూలై 7 ప్రభాతవార్త:**

ఖమ్మం గట్టయ్య సెంటర్ రోటరీ క్లబ్ లో రోటరీ క్లబ్ ఆఫ్ ఖమ్మం 50వ సంవత్సరం గోల్డెన్ జూబ్లీ అధ్యక్షులుగా వల్లభనేని రామారావు ప్రమాణ స్వీకారం చేశారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రోటరీ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 3150 గవర్నర్ ఎలక్ట్ ఉదయ్ పిలని పాల్గొని రోటరీ క్లబ్ నూతన అధ్యక్షుడితో మరియు సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు . అసిస్టెంట్ గవర్నర్ పి.శ్రీ మహా లక్ష్మి 11 మంది నూతన కార్యవర్గ సభ్యులను రోటరీ క్లబ్ లోకి ఆహ్వానించారు . ఈ సందర్భంగా ముఖ్య అతిథి మాట్లాడుతూ ఖమ్మం రోటరీ క్లబ్ అగ్రస్థానంలో ఉన్నదని , రోటరీ లింబ్ సెంటర్ ద్వారా కృత్రిమ పాదాలు అందించడమే కాకుండా రోటరీ డయాగ్నస్టిక్స్ సెంటర్ ద్వారా సరసమైన రేట్లతో ప్రజలకు సేవ అందించడం గౌరవ దగ్గ విషయమని ప్రసంశించారు . రోటరీ క్లబ్ 50వ సంవత్సరంలోకి అడుగుబెడుతున్న సందర్భంగా ( గోల్డెన్ జూబ్లీ సంవత్సరం ) లో ప్రజలకు ఉపయోగపడే విధంగా ఒక గొప్ప ప్రాజెక్టును పంపించవలసిందిగా కొత్త సభ్యులకు తెలిపి జిల్లాలోను , ప్రపంచంలోను రోటరీ యొక్క సేవలు గురించి వివరించమన్నారు . ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు నల్లమోతు రవీంద్రనాథ్ , ట్రస్టు కార్యదర్శి దొడ్డపనేని సాంబశివరావు , కో ఆర్డినేటర్ పసుమర్తి రంగారావు , ఐ రామకృష్ణ , బి సుధాకర్ రావు , పి నాగేశ్వరరావు , మహమ్మద్ అలీమ్ తదితరులు పాల్గొన్నారు .






# వికాస్ స్కూల్ విద్యార్థినికి పురస్కారం

-వికాస్ స్కూల్ కరస్పాండెంట్ లావణ్య హర్షం

**ఖమ్మం విద్యా విభాగం జూలై 7, ప్రభాత వార్త:**



ఖమ్మం పట్టణం లో వి.డి.ఓ.స్ కాలనీ లోని వికాస్ స్కూల్ విద్యార్థినికి పురస్కారం లభించింది. నాట్య కళా వెల్ఫేర్ సొసైటీ ఆద్వర్యంలో రవీంద్రభారతిలో ఆదివారం గురుదేవోభవ కార్యక్రమాన్ని నిర్వహించారు. రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య చేతుల మీదుగా వికాస్ స్కూల్ లో 4 వ తరగతి చదువుతున్న జ్ఞాన సహస్ర కు కళా మయూరి పురస్కారం అందజేశారు. ఈ సందర్భంగా తమ పాఠశాల విద్యార్థినికి పుష్కరం లభించడం పట్ల వికాస్ స్కూల్ కరస్పాండెంట్ వై. లావణ్య హర్షం వ్యక్తం చేశారు. పుష్కరం పొందిన విద్యార్థిని జ్ఞాన సహస్ర ను ఉపాధ్యాయినులు, సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు అభినందించారు.

# రేషన్ కార్డుదారులు రేషన్ షాపులలో ఈకెవైసి చేయించుకోవాలి

జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి చందన్ కుమార్వాణిజ్య

**ఖమ్మం, జూలై, 07, ప్రభాత వార్త :**

ప్రభుత్వ ఆదేశాలనుసారం ఆహారభద్రత కార్డుదారులు అందరూ రేషన్ షాపులలో ఈకెవైసి చేయించుకోవాలని జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి చందన్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని 4,15,905 ఆహార భద్రత కార్డులకు 12,03,943 మొత్తం యూనిట్లకు గాను 9,64,236 యూనిట్లు మాత్రమే ఈకెవైసి చేయించుకున్నారని, మిగిలిన సభ్యులు అందరూ వెంటనే ఈకెవైసి చేయించాలని తెలిపారు. ఎన్ఫోర్స్మెంట్ స్టాఫ్ తనిఖీలలో ఖమ్మం నగరంలో వాణిజ్య సముదాయాలలో అనగా హోటల్స్, హాస్టల్స్, రెస్టారెంట్లలో గృహ ఉపయోగానికి వాడాల్సిన గ్యాస్ సిలిండర్లను ఉపయోగిస్తున్నట్లు తెలిసి, వారిపై 6 ఏ కేసు నమోదు చేస్తూ గ్యాస్ సిలిండర్లను స్వాధీనం చేసుకొన్నట్లు తెలిపారు. వాణిజ్య అవసరాలకు నాన్ డోమెస్టిక్ సిలిండర్లను ఉపయోగించాలని, లేని యెడల అట్టి వారిపై చట్టరీత్యా చర్యలు చేపట్టనున్నట్లు జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# మృతుల కుటుంబాలకు అండగా మన పొంగులేటి ఆత్మీయ భరోసా

**ఖమ్మం కార్పొరేషన్ జూలై 7 ప్రభాత వార్త.**



జూన్ నెలలో మరణించిన ఎనిమిది కుటుంబాలకు డివిజన్ కాంగ్రెస్ నాయకులు బట్టపూతల సతీష్ చేతుల మీదుగా సోమవారం పంపిణీ చేశారు. మృతి చెందిన కుటుంబాలు గార్లపాటి ప్రభాకర్, తుమ్మెట్ల పుల్లమ్మ షేక్ హమాంబి, షేక్ ఆదం, చల్ల మరియమ్మ, షేక్ పాషా, బండారు వెంకన్న ,వేంకట కృష్ణ మృత్యువాత పడినారు అట్టి కుటుంబాలను పరామర్శించి ఓదార్చి వారికి మనోధైర్యం కల్పించి వారిలో ఆత్మస్థైర్యం నింపి వారి కుటుంబానికి ఆర్థిక సహాయంగా పదివేల రూపాయలమన బట్టపోతుల సతీష్, పాసని కృష్ణ గౌడ్ డివిజన్ నాయకుల చేతులు మీదగా అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో కాసు మల్లేషు యాదవ్ పెద్దినేని హనుమంతరావు కోర్ని యేసు లింగారెడ్డి గడ్డం భాను మేడబోయిన మల్లయ యాదవ్ మేరె వెంకన్న దొరేపల్లి వీరన్న తదితరులు పాల్గొన్నారు .

# ఒక్కరోజు సమ్మెకు దూరంగా ఉండాలి

**- ఈ నెల 9న విధులకు హాజరుకావాలి**

**- మణుగూరు ఏరియా కార్మికసంఘాలతో ఏరియా ఇన్‌చార్జి జీఎం టి.లక్ష్మిపతిగౌడ్**



**మణుగూరు, ప్రభాతవార్త, జూలై 07 ః**

ఈ నెల 9న దేశవ్యాప్త సమ్మెకు సింగరేణి కార్మికులు దూరంగా ఉండాలని మణుగూరు ఏరియా ఇన్‌చార్జి జీఎం టి.లక్ష్మిపతిగౌడ్ అన్నారు. ఆయన సోమవారం మణుగూరు ఏరియా జీఎం కార్యాలయం కాన్ఫిరెన్స్‌హాలు నందు ఏరియా కార్మికసంఘాల నేతలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఒక్కరోజు సమ్మెచేయడం వలన కంపెనీకి సుమారు రూ.76కోట్ల ఉత్పత్తి నష్టం జరుగుతుందన్నారు. అదేవిధంగా కార్మికులు సుమారు రూ.13.07కోట్ల వేతనం కోల్పోతారని, 1.92లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తికి నష్టం జరుగుతుందన్నారు. ఈ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని సింగరేణి కార్మికులు ఉద్యోగులు సమ్మెకు దూరంగా ఉండాలన్నారు. సంస్థ ప్రయోజనాల కోసం యూనియన్ల నేతలు సమ్మె నిర్ణయం తీసుకోవడం సరైనదికాదని, కార్మికులు విధులకు హాజరయ్యేలా చూడాలని కోరారు. మణుగూరు ఏరియాలో 2025-26 వార్షిక ఉత్పత్తి లక్ష్యం 14.9మిలియన్ టన్నుల లక్ష్యసాధనపై ఈ సమ్మె వలన తీవ్ర ప్రభావం చూపేఅవకాశం ఉందన్నాడు. ప్రస్తుత పోటీలో సంస్థ పురోగతికి సహాయపడే, ఉద్యోగుల సంక్షేమాన్ని కూడా చూసుకునే సంస్థలో పారిశ్రామిక శాంతి, సామరస్యాన్ని నెలకొల్పడానికి అన్ని కార్మిక సంఘాలు కృషిచేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ఏరియా ఎస్వోటూ జీఎం డి.శ్రీనివాసచారి, ఏరియా ఇంజనీరు ఆర్.శ్రీనివాస్, డీజీఎం(ఐఈడీ) సీహెచ్ సీతారాంబాబు, డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ డీవీ.రామారావు, మణుగూరుఓసీ పీవో కె.చంద్రశేఖర్, డీవైసీఎంవో జ్యోతీర్మయి, ఎంఎన్‌జీఓసీ ప్రాజెక్టు మేనేజర్ రమేష్‌బాబు, డీజీఎం(కేసీహెచ్‌పీ) మదన్‌నాయక్, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు వై.రాంగోపాల్, వి.కృష్ణంరాజు, యూనియన్ల నాయకులు నాగెల్లి వెంకటేశ్వర్లు, వి.వెంకటరత్నం, కొడిపల్లి శ్రీలత, నాసర్‌పాష, మేకల ఈశ్వర్‌రావు, రామనర్సయ్య, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ వి.రామేశ్వరరావు, డీవైఎస్‌ఈ(సివిల్) డీవీఎస్ఎన్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్‌సి వర్గీకరణ సాధకుడు మందాకృష్ణ మాదిగ

**- ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు వల్లెపోగు**



**పినపాక ప్రభాతవార్త, జూలై 7:**

30 సంవత్సరాల ఎస్సీ వర్గీ కరణ ఉద్యమ సాధకుడు మందకృష్ణమాదిగ అని బహుజన నాయకుడిగా అనేక ఉద్యమాలు చేసి పేదల పక్షాన నిలిచాడని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు వల్లెపోగు వెంకటేశ్వర్లు అన్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక నాయకులు మందా కృష్ణ మాదిగ జన్మదినం పురస్కరించుకొని సందర్భంగా ఇ బయ్యారం క్రాస్ రోడ్ లో కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. కార్యక్రమానికి బిజెపి మండల అధ్యక్షుడు శివప్రసాద్,టిడిపి మండల అధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు, ధర్మరాజుల శంకర్ హాజరయ్యారు. అనంతరం ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ చేసి పలువురు మాట్లాడారు.సామాజిక ఆర్థిక రాజకీయ అసమానతలు లేని నూతన సమాజ నిర్మాణం కోసం కాంక్షిస్తూ ఎమ్మార్పీఎస్ ఉద్యమం తన ప్రయాణాన్ని కొనసాగిస్తుందని వారు అన్నారు. మాదిగ సమాజానికి దక్కవలిసిన రిజర్వేషన్ హక్కుల కోసం పోరాడుతూ వర్గీకరణ సాధించారన్నారు. మరోవైపు నిరాదరణకు గురైన వర్గాలైన వికలాంగులు, వృద్దులు, వితంతువుల కోసం పోరాడి వారికి పెన్షన్ల పెంపుదలకై మందా కృష్ణ మాదిగ ఉద్యమం నిర్వహించారని గుర్తు చేశారు.గుండె జబ్బుల చిన్నారులకు ఆరోగ్యశ్రీ పథకంలో ఉచిత ఆపరేషన్లు, అయ్యేలా కృషి చేశారని గుర్తు చేశారు.ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల ప్రమోషన్లలో రిజర్వేషన్లు, తెలంగాణ అమరుల కుటుంబాలకు ఉద్యోగాలు,మహిళ భద్రత కోసం ఫాస్ట్ ట్రాక్ కోర్టులు,తెల్ల రేషన్ కార్డు ప్రజలకు ఆకలి కేకలు అనే కార్యక్రమం నిర్వహించి అప్పటి ప్రభుత్వంతో పోరాడి నాలుగు కిలోల నుండి 6కిలోల బియ్యం పెంపుదలకై ఉద్యమం నిర్వహించారని అన్నారు.సాధించిన ఫలాలు కేవలం మాదిగల కోసం చేసినవి కావని, అన్ని వర్గాల సంక్షేమం కోసం సామాజిక బాధ్యతతో చేసిన ఉద్యమలని అన్నారు.సమాజ హితమే ధ్యేయంగా ఎమ్మార్పీఎస్ పోరాడుతుందని అన్ని వర్గాల ప్రజలు గుర్తించాలని అన్నారు.మాదిగల కోసం గత 30 సంవత్సరాల నుండి అలుపెరుగని పోరాటాలు ధర్నాలు, రాస్తారోకోలు చేసి వర్గీకరణ సాధించామని అన్నారు.రాజీలేని పోరాటం విజయవంతమై ఆంధ్రప్రదేశ్, తెలంగాణాలో ఎస్సీ, వర్గీకరణ అమలు జరుగుతుందని అన్నారు. విజయానికి కారణం ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి అన్ని వర్గాల ప్రజలు అందించిన సహకారమేనని అన్నారు. సమాజానికి కృతజ్ఞతగా భవిష్యత్ ఉద్యమ కార్యాచణతో ముందుకు సాగు తామని అన్నారు. కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జ్, ములకలపల్లి రవి మాదిగ,బిజెపి నాయకులు సీతారామరాజు , సిపిఎం పార్టీ నాయకులు నిమ్మల వెంకన్న , ఎమ్మార్పీఎస్ మండల నాయకులు, వరికిల్ల వీర్రాజు , ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కొంపల్లి తిరుపతి మాదిగ,మాదిగలు, మాదిగ ఉపకులాల సభ్యులు పాల్గొన్నారు.

# అలుపెరగని పోరాటయోధుడు మందకృష్ణ మాదిగ

**- బోయిళ్ళ వెంకటేశ్వర్లు**

**- గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ**



**కరకగూడెం,ప్రభాతవార్త:**

మందకృష్ణమాదిగ ఆలుపెరుగని పోరాట యోధుడని, బహుజన నాయకుడిగా అనేక ఉద్యమాలు చేసి పేదల పక్షాన నిలిచాడని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు బొయిళ్ళ వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం మండల పరిధిలోని చిరుమళ్ళ ఎస్సీ కాలనీలో మంద కృష్ణ మాదిగ జన్మదినాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు, అనంతరం ఎమ్మార్పీఎస్ ఆవిర్భవించి 31 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఎమ్మార్పీఎస్ జెండాను బోయిల వెంకటేశ్వర్లు, గ్రామ కమిటీ నాయకులు ఆవిష్కరణ చేసి అనంతరం వారు మాట్లాడుతూ.సామాజిక ఆర్థిక రాజకీయ అసమానత లు లేని నూతన సమాజ నిర్మాణం కోసం కాంక్షిస్తూ ఎమ్మార్పీఎస్ ఉద్యమం తన ప్రయాణాన్ని కొనసాగిస్తుందని అన్నారు. మాదిగ సమాజానికి దక్కవలిసిన రిజర్వేషన్ హక్కుల కోసం పోరాడుతూ వర్గీకరణ సాధించారన్నారు. మరోవైపు నిరాదరణకు గురైన వర్గాలైన వికలాంగులు, వృద్దులు, వితంతువుల, కోసం పోరాడి వారికి పెన్షన్ల పెంపుదలకై ఉద్యమం నిర్వహించారని గుర్తు చేశారు.గుండె జబ్బుల చిన్నారులకు ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఉచిత ఆపరేషన్లు, అయ్యేలా కృషి చేశారని గుర్తు చేశారు. ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల ప్రమోషన్లలో రిజర్వేషన్లు, తెలంగాణ అమరుల కుటుంబాలకు ఉద్యోగాలు, మహిళ భద్రత కోసం ఫాస్ట్ ట్రాక్ కోర్టులు, తెల్ల రేషన్ కార్డు ప్రజలకు ఆకలి కేకలు అనే కార్యక్రమం నిర్వహించి అప్పటి ప్రభుత్వంతో పోరాడి నాలుగు కిలోల నుండి 6, కిలోల బియ్యం పెంపుదలకై ఉద్యమం నిర్వహించారని అన్నారు.. ఈ ఫలాలు కేవలం మాదిగల కోసం చేసినవి కావని, అన్ని వర్గాల సంక్షేమం కోసం సామాజిక బాధ్యతతో చేసిన ఉద్యమలని అన్నారు. కాబట్టి సమాజ హితమే ధ్యేయంగా ఎమ్మార్పీఎస్ పోరాడుతుందని అన్ని వర్గాల ప్రజలు గుర్తించాలని అన్నారు. మాదిగల కోసం గత 30 సంవత్సరాల నుండి అలుపెరుగని పోరాటాలు ధర్నాలు, రాస్తారోకోలు చేసి వర్గీకరణ సాధించామని అన్నారు. రాజీలేని పోరాటం విజయవంతమై ఆంధ్రప్రదేశ్, తెలంగాణాలో ఎస్సీ, వర్గీకరణ అమలు జరుగుతుందని అన్నారు. ఈ విజయానికి కారణం ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి అన్ని వర్గాల ప్రజలు అందించిన సహకారమేనని అన్నారు. దేశంలో ఎన్నో కుల ఉద్యమాలు పుట్టిన ప్పటికీ లక్ష్యం సాధించే వరకు ఏ ఉద్యమం నిలబడలేక పోయాయని అన్నారు. ఎమ్మార్పీఎస్ మాత్రమే సజీవంగా నిలబడి లక్ష్యం చేరిందని దానికి సమాజం ఇచ్చిన సహకారమే ప్రధాన కారణమని అన్నారు. సమాజానికి కృతజ్ఞతగా భవిష్యత్ ఉద్యమ కార్యాచణతో ముందుకు సాగు తామని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ ఉపాధ్యక్షులు ఇల్లందుల కృష్ణ, ఇల్లందుల ఏసుబాబు, శ్రీను, సమ్మయ్య, వెంకటేశ్వర్లు,సర్వేశ్వరరావు, నరేష్, సుకుమార్, వెంకటేష్, అర్జున్, అన్నపూర్ణ, నాగలక్ష్మి, సమ్మక్క, రోహిణి, మాదిగలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




# డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలి

**- సీపీఎం ఆధ్వర్యంలో ర్యాలీ**

**మణుగూరు, ప్రభాతవార్త, జూలై 07 ః**



మండలంలో డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలని, మురికి కాల్వలను శుభ్రంచేసి బ్లీచింగ్‌పౌడర్ చల్లాలని డిమాండ్ చేస్తూ సీపీఎం ఆధ్వర్యంలో మణుగూరులో సోమవారం ర్యాలీ నిర్వహించారు. అనంతరం సమితిసింగారం పంచాయతీ కార్యాలయం నందు ధర్నా నిర్వమించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి సత్రపల్లి సాంబశివరావు, కొడిశాల రాములు, దామల్ల వెంకన్న, నిర్మల, కమలమ్మ, విజయ, పద్మ, ముత్యాలు, నర్సయ్య, నాగేశ్వరరావు, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# మణుగూరు ఏరియా జీఎంకు సమ్మెనోటీసు అందించిన కార్మికసంఘాల నాయకులు

**మణుగూరు, ప్రభాతవార్త, జూలై 07 ః**



నాలుగు లేబర్‌కోడ్‌లను వ్యతిరేకిస్తూ ఈనెల 9న దేశవ్యాప్తసమ్మె నిర్వహించనున్నట్లు మణుగూరు ఏరియా అఖిలపక్ష కార్మికసంఘాల నాయకులు సోమవారం ఏరియా ఇన్‌చార్జి జీఎం టి.లక్ష్మిపతిగౌడ్‌కు సమ్మెనోటీసు అందజేశారు. ఈ కార్యక్రమంలో కొడిపల్లి శ్రీలత, ఎస్డీ నాసర్‌పాష, ఆంగోత్ మంగీలాల్, ఎండీ రకీబ్, కె.వెంకటనారాయణ, టి.రామకృష్ణ, కె.నాగరాజు, తులసీ, గిరిప్రసాద్, రమణ తదితరులు పాల్గొన్నారు.

# సైడ్‌కాల్వల్లో పూడికతీయాలి

**- సీపీఐ మణుగూరు పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్**

**మణుగూరు, ప్రభాతవార్త, జూలై 07 ః**

మణుగూరు మున్సిపాలిటీలోని సైడ్‌కాల్వల్లో పూడికతీయాలని సీపీఐ మణుగూరు పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్ అన్నారు. ఆయన సోమవారం మణుగూరు మున్సిపాలిటీలోని బాపణకుంట గ్రామంలో పర్యటించి సైడ్‌కాల్వను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వర్షంపడితే రోడ్లమీద, సైడ్‌డ్రైన్లలో నీరుచేరి ఇబ్బందికరంగా మారుతున్నాయన్నారు. రోడ్లన్నీ చెరువులను తలపిస్తున్నాయని, మున్సిపాలిటీ అధికారులు వెంటనే సైడ్‌కాల్వల్లో పూడికతీసేలా చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ సహాయకార్యదర్శి దశరథం తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులకు శ్రీకారం

ఇల్లందు అర్బన్, జూలై 7, ప్రభాతవార్త:

పట్టణంలోని 16వ వార్డులో ఇందిరమ్మ లబ్ధిదారులైన మిట్టపల్లి స్వరూప ఇంటి నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. సోమవారం వార్డు ఆఫీసర్ గిరీష హాజరై ప్రభుత్వ నిబంధనల ప్రకారం కొలతలు వేసి ముగ్గు పోయించారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలకు సంబంధించిన నియమ నిబంధనలను లబ్ధిదారులకు వివరించారు. ఈ సందర్భంగా వార్డు ఇంచార్జ్ ఉలింగ సతీష్ మాట్లాడుతూ 16వ వార్డు నందు 15 ఇండ్లు మంజూరు అయ్యాయని, ఇప్పటివరకు 7 ఇండ్లకు నిర్మాణ పనులు ప్రారంభించారన్నారు. మిగతా లబ్ధిదారులు కూడా త్వరతగతిన ఇంటి నిర్మాణం పనులు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ మెంబర్స్ గుడివాడ వీరభద్రం, లింగంపల్లి శీను, మనోజ్, లబ్ధిదారులు పాల్గొన్నారు.



## జులై 9 సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి: ఐఎఫ్‌టియు

**- హమాలి కార్మికులు భవన కార్మికులు ఆటో అండ్ మోటార్ కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్**

గుండాల జూలై 7 ప్రభాతవార్త :

కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, కనీసవేతనం నెలకు26వేల రూపాయలు ఇవ్వాలని తదితర డిమాండ్స్ పరిష్కారానికి జులై 9న కార్మిక సంఘాలు తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ గుండాల లో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐ ఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు దీ.ప్రసాదన్న ఐఎఫ్టియు మండల ఏరియా అధ్యక్ష కార్యదర్శులు యాసారపు వెంకన్న, యనగంటి రమేష్ మాట్లాడుతూ హమాలి కార్మికులకు ఆటో, మోటార్, గ్రామపంచాయతీ కార్మికులను పర్మనెంట్ చేయాలని కనీసవేతనం నెలకు 26వేల రూపాయలు చెల్లించాలని పెండింగ్ లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. జూలై 9న జరుగు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఐఎఫ్టియు ఏరియా కమిటీ నాయకులు గడ్డం నాగేష్. సత్తు ధనరాజ్ .మొక్క నరేష్. చంద్యా. వానపాకుల లాలయ్య .గంధసిరి కలం .చేబోతు రవి,పూసం నాగరాజు ,ఎరుకల సురేష్. తాటి కృష్ణ .ఆవుల సదయ్య, తదితరులు పాల్గొన్నారు.




## నూతనంగా ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శులు

**- ఐఎఫ్టియు ఇల్లందు ఏరియా నూతన కమిటీ ఎన్నిక**

ఇల్లందు అర్బన్, జూలై 7, ప్రభాతవార్త :

ఐఎఫ్టియు కార్యాలయంలో నిర్వహించిన ఐఎఫ్టియు ఇల్లందు ఏరియా కమిటీ సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. సోమవారం జరిగిన నూతన కమిటీ ఎన్నికల్లో ఇల్లందు ఏరియా కమిటీ అధ్యక్షులుగా రావూరి ఉపేందర్ రావు, ఉపాధ్యక్షులుగా కొప్పుల శ్రీనువాస్,టి.యు.యం. చారి,ప్రధానకార్యదర్శిగా డి.మోహన్ రావు,సహాయ కార్యదర్శులుగా నరాటి వెంకటేశ్వర్లు,కొండపల్లి శ్రీనివాస్,కోశాధికారిగా తోగర సామెల్ తో పాటు మరో 18మంది కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని సంఘం బాధ్యులు తెలిపారు . ఈ సందర్భంగా ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు కొక్కు సారంగపాణి రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎండి.రాసుద్దిన్ పాల్గొని మాట్లాడాతు, కమిటీ సభ్యులకు ఎవరు ఎన్నికైన కార్మిక సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. నూతనంగా ఎన్నికైన వారికి అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు.




## 10 గంటల పనిదినం జీవో 282ను ఉపసంహరించుకోవాలి

**- జిల్లా అదనపు కలెక్టర్‌కి వినతి పత్రం అందజేసిన కార్మిక సంఘాల నాయకులు**

కొత్తగూడెం టౌన్ జూలై 7 ప్రభాతవార్త:

కేంద్ర బిజెపి తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని ప్రధాన డిమాండ్ తో జులై 9 న దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె సన్నాహకాలు చివరి దశకి చేరుకున్న సమయం లో తెలంగాణా రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం లేబర్ కోడ్ లలో భాగంగా ఉన్న పని గంటల పెంపుని అమలు చేయాలని జిఒ. ఇవ్వడం చూస్తుంటే కార్మిక వర్గాన్ని దోపిడీ చేయడం లో బీజేపీ, కాంగ్రెస్ లు రెండు దొందు దొందే అని రుజువు అవుతున్న దని ఐఎఫ్టియు రాష్ట్ర అధ్యక్షుడు జిల్లా కార్యదర్శి ఎజె రమేష్, సీఐటీయూ రాష్ట్ర నాయకులు బండి నాగేశ్వర్ రావు, బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు శంకర్ రెడ్డి లు అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు తెలంగాణా ప్రభుత్వం తెచ్చిన పది గంటల పని దినమ్ జిఒ. ని వ్యతిరేకిస్తూ ధర్నా జరిగింది.ఈ ధర్నా సందర్భంగా వివిధ కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ… 158 సంవత్సరాల క్రితం పోరాడి సాధించుకున్న 8 గంటల పని దినం చట్టాన్ని 12 గంటలకు పెంచుతూ కేంద్ర బిజెపి నిర్ణయం తీసుకున్నదని,ఈ నిర్ణయాన్ని అమలు లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం 10 గంటల పని దినాన్ని అమలు చేస్తూ జిఒ తీసుకురావడం కార్మికవర్గాన్ని దోపిడీ చేయడం తో పాటు,రాబోయే కాలం లో పని గంటలను 12 గంటలుగా పెంచడం మార్గాన్ని సులభతరం చేయనునుకోవడమేనని అన్నారు.కార్మిక విభాగం అంశం రాష్ట్ర పరిధిలో ఉంటే రాష్ట్రాల సంప్రదింపులు, అభిప్రాయాలు తీయనుకోకుండా కేంద్ర ప్రభుత్వం ఏక పక్షంగా 29 కార్మిక చట్టాలను రద్దు చేసి,నాలుగు లేబర్ కోడ్ లని టీసుకువస్తే రాష్ట్ర ప్రభుత్వం ఏమీ మాట్లాడకపోవడం,కేంద్రం దారిలోనే రాష్ట్ర ప్రభుత్వం నడవడం కార్మికులను దోపిడీ చేసి,కార్పొరేట్ శక్తుల ఆస్తులను,ఆదాయాలను పెంచడం తప్ప మరొకటి కాదన్నారు.పని గంటలు పెంచడం ద్వారా కార్మికుడి ఆరోగ్యం ప్రమాదం లో పడుతుందని, ముదు షిఫ్ట్ లు ఉండే దగ్గర రెండు షిఫ్ట్ లు ఉంటాయాని, దీనితో ఒక షిఫ్ట్ ఎత్తేసి కార్మికులను మిగులుగా తేల్చి,ఉన్న ఉద్యోగాన్ని,కొలువును తీసేస్తారని అన్నారు.తక్షణమే రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పది గంటల పని దినం జిఒ రద్దు చేయాలని,లేని యెడల పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని హెచ్చరించారు.సభ అనంతరం రాష్ట్ర ప్రభుత్వం 10 గంటల పని దినం జిఒ ని దగ్గం చేశారు.జిల్లా జాయింట్ కలెక్టర్ కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమం లో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు దొడ్డా రవి కుమార్, సహాయ కార్యదర్శి కె సత్య, జిల్లా కార్యదర్శి నగేష్,పాల్వంచ పట్టణ కార్యదర్శి అన్నారూ. ఐఎఫ్టియు అధ్యక్షులు సారంగపాని,గౌని నాగేశ్వర్రావు, సంజీవ్,మల్లిఖార్జున్, బి ఆర్ టి యు జిల్లా నాయకులు రామిరెడ్డి, నరసింహారావు,నగేష్ తదితరులు పాల్గొన్నారు.



## మండల సిపిఐ కార్యదర్శిగా దామాల దయాకర్‌రావు

కల్లూరు, జులై 07, ప్రభాతవార్త

కల్లూరు మండల భారత కమ్యూనిస్టు పార్టీ నూతన కార్యదర్శిగా దామాల దయాకర్‌రావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కల్లూరులో సోమవారం ఏర్పాటైన మండల మహాసభలో ఆయన ఏకగ్రీవంగా ఎన్నిక కావడంతో పాటు మరో పదిమంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు. గౌరవ సలహాదారుగా వేము రాంబాబు, కార్యవర్గ సభ్యులుగా వేము నాగమణి, దామాల జ్యోతి, పాగా సత్యవతి, యద్దనపూడి పిచ్చయ్య, పోగల భద్రయ్య, కంభంపాటి వెంకట లక్ష్మి, కోలా మాధవరావు, ఉబ్బన నాగమణి, రేణుకతో పాటు మండల కమిటి ఎన్నికైంది.




ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## జీవో నంబర్ 282 సర్కులర్లను తగలబెట్టిన జేఏసీ

ఇల్లందు అర్బన్, జూలై 7 ప్రభాతవార్త :



కార్మికులను శ్రమదోపిడి కు గురి చేసే పది గంటలకు సంబంధించిన జీవో నెంబర్ 282 సర్క్యులర్ పత్రాలను కార్మిక జేఏసీ నాయకులు తగలబెట్టి నిరసన వ్యక్తం చేశారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న జేఏసీ నాయకులు బిజెపి ప్రభుత్వం ప్రధాని మోడీ కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ ఈనెల 9 పెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు మున్సిపల్, హమాలి, సింగరేణి జైకే సివిల్ గేట్ మీటింగ్ లు నిర్వహించడం జరిగింది. అనంతరం ఎల్ఐసి, బ్యాంకులు, పోస్ట్ ఆఫీస్, లలో ఆయా మేనేజర్లకు సమ్మె నోటీస్ అందజేశారు. అనంతరం జరిగిన ఈ సమావేశం ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి దేవరకొండ శంకర్ అధ్యక్షత జరిగిన సమావేశంలో సిపిఐ ఇల్లందు పట్టణ కార్యదర్శి భాస శ్రీను వాస్ సిఐటియు మండల కన్వీనర్ తాళ్లూరి కృష్ణ, టి యు సి ఐ జిల్లా కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి ఇఫ్టు జిల్లా సహాయ కార్యదర్శి ఎండి రాసుద్దీన్ పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో కూడా మోడీ కార్మిక వ్యతిరేక విధానాలను అమలు అమలు జరుపుతున్నారు. పోరాడి సాధించుకున్న 8 గంటల పని విధానాన్ని రద్దు చేసే దానిలో భాగంగానే 10 గంటల పని విధానాన్ని ప్రవేశపెట్టే విధంగా రాష్ట్రంలో 282 జీవోను ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. కార్మిక శాఖ మాత్యులు గడ్డం వివేక్ 282 జీవో సంగతేందో చెప్పాలని ప్రశ్నిస్తున్నాం. మోడీ విధానాలను బలంగా ప్రతిఘటించాల్సిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అమలు జరిపే విధంగా అడుగులు వేయడం దురదృష్టకరం. పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను కాల రాస్తే కార్మిక వర్గం క్షమించదన్నారు. దేశవ్యాప్తంగా మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక కర్షక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జూలై 9వ తేదీన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు పిలుపునివ్వడం జరిగిందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ముఖ్యమంత్రి, మంత్రివర్యులు, ఎమ్మెల్యేలు ఎంపీలు, జూలై 9 సార్వత్రిక సమ్మెకు మద్దతు తెలిపాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. రాష్ట్ర ప్రభుత్వం 10 గంటల పనివిధానాన్ని ప్రవేశ పెడుతూ జారీ చేసిన జీవో నెంబర్ 282 దేశభక్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. సంఘటిత అసంఘటిత కార్మికులంతా జూలై 9 సార్వత్రిక సమ్మెలో పాల్గొని ఐక్యతను ప్రదర్శించాలని విజ్ఞప్తి చేశారు. ఇంకా ఈ గేట్ మీటింగ్, జీవో కాపీల దగ్ధం కార్యక్రమంలో కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు, జిల్లా అధ్యక్షులు కే సారంగపాణి, ఇల్లందు ఏరియా అధ్యక్ష కార్యదర్శులు పాయం వెంకన్న మల్లెల వెంకటేశ్వర్లు, సిఐటియు నాయకులు, నాగరాజు, మహమూద్, ఇఫ్టు జిల్లా నాయకులు నరసింహారావు రావూరి ఉపేందర్, తదితర జేఏసీ కార్మికులు నాయకులు పాల్గొన్నారు.



# పట్వారిగూడెంలో ఎంఆర్‌పిఎస్ ఆవిర్భావ దినోత్సవం

**దమ్మపేట, జూలై 7 ప్రభాతవార్త:**

ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవం, మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను మండల పరిధిలోని పట్వారిగూడెంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కటింగ్ చేసి స్వీట్స్ పంచారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దిశ కమిటీ సభ్యురాలు యేసుమణి, మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కొయ్యల అచ్యుతరావు, పట్వారి గూడెం సొసైటీ డైరెక్టర్ గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోలికొండ నాగేశ్వరరావు, ఎంఆర్‌పిఎస్ తెలంగాణ రాష్ట్ర సెక్రెటరీ కొలికి పోగు కాంతారావు తదితరులు పాల్గొని మాట్లాడుతూ పద్మశ్రీ



మందకృష్ణ మాదిగ అలుపెరగని పోరాట యోధుడని దళిత పక్షపాతి అని ఇలాంటి మహనీయుడిని కలిగిన దళిత జాతి అదృష్టమని ఇలాంటి పుట్టినరోజు వేడుకలు అనేకం జరిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాంబాబు, నరేష్, సతీష్, షేక్ నజీర్, ఎంఆర్‌పిఎస్ కార్యకర్తలు, నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

# బేతిని కుటుంబరావు సేవలు మరువలేనివి

**దమ్మపేట, జూలై 7 ప్రభాతవార్త:**

సిపిఎం పార్టీకి కామ్రేడ్ బేతిని కుటుంబరావు సేవలు మరువలేనివని సిపిఎం జిల్లా నాయకులు మోరంపూడి పాండురంగారావు పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని నాచారం గ్రామంలో సిపిఎం పార్టీ సభ్యులు అమరజీవి కామ్రేడ్ బేతిని కుటుంబరావు సంస్కరణ సభ మండల కమిటీ సభ్యులు పిల్లి నాయుడు అధ్యక్షతన జరిగింది. ఈ సంస్కరణ సభలో పాల్గొన్న పాండురంగారావు మాట్లాడుతూ బేతిని కుటుంబరావు తన ప్రాణం ఉన్నంత వరకు సిపిఎం పార్టీ జెండాను ఎత్తుకొని కార్మికుల కోసం, రైతుల సమస్యలపై తన బాధ్యతలను నాచారం గ్రామ శాఖలో నిజాయితీగా నిబద్ధత క్రమశిక్షణగా జరిపారని, సిపిఎం పార్టీ అభివృద్ధికి కృషి చేశారని ఘనంగా నివాళులర్పించారు. కుటుంబరావు తండ్రిఅయిన అమరజీవి కామ్రేడ్ బేతిని రాఘువయ్య కష్టజీవుల సమస్యల కోసం జీవితాంతం ఎర్ర జెండా పట్టుకుని ప్రాణం ఉన్నంత వరకు సిపిఎం ఎదుగుదలకు కృషి చేసిన



మహానుభావుడు అని అన్నారు. ఆ తండ్రి కొడుకులు చివరి వరకు ఎన్ని కష్టాలు వచ్చినా సిపిఎం పార్టీ ఎదుగుదలకు పనిచేశారని ఘనంగా నివాళులర్పించారు. ఈ సంస్మరణ సభలో సిపిఎం ఎంద్రాతి అప్పారావు, రావుల రాజబాబు, కొత్త సత్యనారాయణ, బాల బుచ్చియ్య, చరాన్సీ, మోరంపూడి వెంకటరావు, కొండారు ఎల్లమంద, మొరంపూడి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# హోటల్స్‌ను తనిఖీ చేసిన ప్రత్యేక అధికారి

**- నిబంధనలు పాటించని వారికి నోటీస్‌లు**

**దమ్మపేట, జూలై 7 ప్రభాతవార్త:**

దమ్మపేట ప్రత్యేక అధికారి రవీంద్రరెడ్డి సోమవారం స్థానికంగా గల పలు హోటల్స్‌ను తనిఖీ చేశారు. వర్షాకాలం నేపథ్యంలో హోటల్స్ వద్ద చేపడుతున్న శానిటేషన్, పరిసరాల పరిశుభ్రత, ఇతర అంశాలను పరిశీలించారు. ముఖ్యంగా పరిశుభ్రమైన నూనె వాడకం, ఎప్పటికప్పుడు వంటకు ఉపయోగించే పరికరాలు, ఆవరణను పరిశుభ్రంగా ఉంచాలని హోటల్ యజమానులకు సూచించారు. ఈ విషయంపై హోటల్



యజమానులకు నిబంధనలకు సంబంధించిన నోటీస్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతీ ఒక్కరు కనీసం ఒక్క మొక్క నాటాలి

**- స్వచ్ఛమైన గాలి పచ్చని మొక్కలతోనే**

**- ఎమ్మెల్యే జారె ఆదినారాయణ**

**అశ్వారావుపేట రూరల్, జూలై 7 ప్రభాతవార్త:**






ప్రతీ ఒక్కరూ కనీసం ఒక్క మొక్క నాటి సంరక్షించాలని, మనకు స్వచ్ఛమైన ప్రాణవాయువును పచ్చని మొక్కలతోనే సాధ్యమని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పేర్కొన్నారు. నియోజకవర్గ కేంద్రమైన అశ్వారావుపేటలో సోమవారం హరితహారం వనమహోత్సవ కార్యక్రమం ఓ పండుగ వాతావరణంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొనగా ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు కళాశాలల విద్యార్థులు ఉపాధ్యాయులు అటవీశాఖ పోలీస్ శాఖలతో పాటు పలు శాఖల అధికారులు కార్యక్రమంలో భాగమయ్యారు. పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంచే లక్ష్యంతో స్థానిక ప్రధాన వీధులలో ర్యాలీ నిర్వహించి పెంపకం ప్రాముఖ్యతను తెలియజేశారు. విద్యార్థులు నినాదాలు చేస్తూ గ్రీన్ ఇండియా కలను నెరవేర్చే దిశగా ముందడుగు వేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మొక్కలు నాటి విద్యార్థులకు ప్రోత్సాహం కలిగించారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన హరితహారం పై నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కనీసం ఒక్క మొక్క నాటి దానికి సంరక్షణ బాధ్యత తీసుకుంటే భవిష్యత్తు తరాలకు ఆక్సిజన్ అందించగలమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల సృజనాత్మక ప్లకార్డులు బాటిల్ గార్డెనింగ్ ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో పాల్వంచ డీఎఫ్ఓ దామోదర్ రెడ్డి, దమ్మపేట, అశ్వారావుపేట ఎఫ్ఆర్ఓలు మురళీ, శ్రీనివాసరావు, రెండు మండలాల క్షేత్రస్థాయి సిబ్బంది, తహశీల్దార్ సిహెచ్‌వి రామకృష్ణ, మండల పరిషత్ ప్రత్యేక అధికారి పశుసంవర్ధక శాఖ ఏడీ డాక్టర్ ప్రదీప్, ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ నాగరాజు, ఎంఈఓ పొన్నగంటి ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

# విత్తన సేకరణలో అశ్వారావుపేట ఉన్నత పాఠశాల

**అశ్వారావుపేట టౌన్, జూలై 7 ప్రభాతవార్త:**

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పాఠశాలల్లో విత్తన సేకరణ చాలెంజ్ నిర్వహించారు. ఇందులో భాగంగా అశ్వారావుపేట కాంప్లెక్స్ పరిధిలో నిర్వహించిన విత్తన సేకరణ ఛాలెంజ్‌లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు 20 కేజీల విత్తనాలను సేకరించి సముదాయ స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచారు. పాఠశాల స్థాయిలో అధికంగా విత్తనాలు సేకరించిన 7వ తరగతి చదువుతున్న రామ సత్య సతీష్ ప్రథమ స్థానంలో నిలి చాడు. సోమవారం పాఠశాలలో నిర్వహించిన వన మహోత్సవ కార్యక్రమంలో ఈ విద్యార్థి కి స్థానిక శాసనసభ్యులు జారే ఆదినారాయణ చేతుల మీదుగా



బహుమతిని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విత్తన సేకరణ లో విద్యార్థులు పాల్గొనడం అభినందనీయమని ప్రతి ఒక్క విద్యార్థి ఒక మొక్కను నాటి ఆ విషయాన్ని పదిమందికి తెలియచేయాలని తద్వారా మొక్కలు నాటే ఉద్యమంలో ప్రతి ఒక్కరు పాల్గొనేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు హరిత, మండల అధికారులు, అటవీ సిబ్బంది, ప్రజాప్రతినిధులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.




# పంచాయతీ కార్యాలయం వద్ద కార్మికుల రిలే దీక్షలు

**దమ్మపేట, జూలై 7 ప్రభాతవార్త:**



ఆకారణంగా తొలగించిన పారిశుధ్య కార్మికులను వెంటనే పనిలోకి తీసుకోవాలని కోరుతూ గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం పంచాయతీ కార్యాలయం వద్ద రిలే దీక్షలు ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్ మాట్లాడుతూ తొలగించిన కార్మికులను పనికిలోకి తీసుకునేంతవరకు రిలే దీక్షలు చేపట్టనున్నట్లు తెలిపారు. బయట వ్యక్తులు గ్రామ పంచాయతీ కార్యాలయంలోకి జొరబడటమే గాక విధులు నిర్వహిస్తున్న సీపర్స్ పై దాడి చేసిన ఖండిరచాల్సిన గ్రామపంచాయతీ అధికారులు పారిశుధ్య కార్మికులను బాధ్యులను చేస్తూ పనిలో నుండి తొలగించటం ఏమిటని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికులు విజయలక్ష్మి, యశోద, వెంకటమ్మ, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# న్యాయ శాస్త్రంలో మూడు బంగారు పథకాలు

**దమ్మపేట రూరల్ జూలై 7 ప్రభాతవార్త :**



దమ్మపేట మండలం మందలపల్లి గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ గారపాటి సూర్యనారాయణ కాకతీయ యూనివర్సిటీలో న్యాయ శాస్త్రంలో మూడు బంగారు పథకాలు సాధించారు. 20 20 బ్యాచ్ టాపర్ గా నిలిచిన ఆయన జులై 7న 23వ స్నాతకోత్సవంలో గవర్నర్ విష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా పథకాలు అందుకున్నారు. న్యాయ శాస్త్రం పై ముక్కుతో ఎం ఎం ఎల్ పూర్తి చేసిన ఆయన త్వరలో డాక్టరేట్ కూడా పూర్తి చేస్తానని ఒకేసారి మూడు బంగారు పతకాలు అందుకోవటం ఆనందంగా ఉందని గారపాటి తెలిపారు. కార్యక్రమంలో యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ ప్రతాపరెడ్డి, ఐ ఐ సి టి డైరెక్టర్ శాంతి స్వరూప్ ,భట్నాగర్ అవార్డు గ్రహీత డి. శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



**- ప్రముఖుల అభినందనలు...**

అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ తాత మధు, ప్రజా ప్రతినిధులు విద్యావేత్తలు పలువురు గారపాటిని అభినందించారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తాం

- సకాలంలో ఇంటి నిర్మాణాలు పూర్తి చేయాలి
- లబ్ధిదారుల సమస్యలు తెలుసుకోవాలని అధికారులకు సూచన
- వైరా శాసనసభ్యులు మాలోతు రామదాసు నాయక్

కారేపల్లి జూన్ 7 ప్రభాతవార్త :



అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని దశలవారీగా నిరుపేద కుటుంబాలకు సహకారం ఉంటుందని సకాలంలో లబ్ధిదారులు ఇంటి నిర్మాణాలు పూర్తిచేయాలని వైరా శాసనసభ్యులు మాలోతే రామదాసు నాయక్ అన్నారు. సింగరేణి మండలం గేటు రేలకాయలపల్లి ఫైల్ తండా తవిసిబోడు గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు వైరా శాసనసభ్యులు మాలోత్ రామదాసు నాయక్ సోమవారం ఇంటి నిర్మాణ పనులు ప్రారంభించారు. గేటు రేలకాయలపల్లి మాజీ సర్పంచ్ నక్రు నాయక్ సతీమణి ఇటీవల మృతి చెందడంతో బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాల్లో



ఎమ్మెల్యే మాట్లాడుతూప్రభుత్వం ఇళ్లు లేనినిరుపేదలైన లబ్ధిదారులందరికీ ఇళ్లు నిర్మించి ఇస్తుందని,వెంటనే నిర్మాణాలు ప్రారంభించి తొందరగా పూర్తిచేసుకోవాలని తెలిపారు. నిబంధనలకు అనుగుణంగానాణ్యతతో నిర్మాణ పనులు పూర్తి చేయాలన్నారు.లబ్ధిదారులందరూ సకాలంలో నిర్మాణపు పనులు చేపట్టిఇళ్ల ను నిర్మించుకునేందుకు తోడ్పాటు అందించాలనిఅధికారులకు సూచించారు. ప్రజా ప్రభుత్వం ఇల్లు లేని పేదలందరికీ ఇండ్లు ఇవ్వాలనే దృఢ సంకల్పంతో పని చేస్తుందని, అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడమే ధ్యేయమని అన్నారు.గత టీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో ఇల్లు లేని నిరుపేదలు దగాపడ్డారని డబుల్ బెడ్ రూం లు కట్టిస్తామని నీటిమీద రాతలాంటి మాయ మాటలు చెప్పి మోసపుచ్చారని విమర్శించారు. నేడు అన్ని గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను ఎంపిక చేసి ఇంటి నిర్మాణాలు పూర్తయ్యేల ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సురేందర్ ఎం పి ఓ రవీంద్ర ప్రసాద్ హౌసింగ్ ఏఈ నాగేందర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తలారి చంద్రప్రకాష్ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ నాయకురాలు పగడాల మంజుల జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతిరావు మండల మహిళా కాంగ్రెస్ నాయకురాలు ఈసాల ఛాయాదేవి వెంకటేశ్వర్లు మేదరి వీర ప్రతాప్ టోనీ పా టి నరసయ్య మాజీ ఎంపీపీ భాను దేవుళ్ళ నాయక్ బానోతు రామ్మూర్తి నాయక్ అడ్డగోడ ఐలయ్య హనీఫ్ ధారావత్ వినోద్ నాయక్ భీముడు నాయక్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో కార్యదర్శిలు సహకరించాలి

- అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ఇందిరమ్మ ఇల్లు
- స్థానిక సంస్థల ఎన్నికలకు సమాయత్తం కావాలి
- వైరా ఎమ్మెల్యే

కారేపల్లి జూలై 7 ప్రభాతవార్త :

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో ఆయా గ్రామ పంచాయతీల కార్యదర్శులు లబ్ధిదారులకు అవగాహన కల్పిస్తూ సహకరించాలని వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ అన్నారు. మండల కేంద్రమైన కారేపల్లిలో సోమవారం పంచాయతీ కార్యదర్శులు వివిధ శాఖల సిబ్బంది ఇందిరా కమిటీ సభ్యులు లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలో ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి 450 మందికి పైగా లబ్ధిదారులు చేపడుతున్న నిర్మాణ పనులను విరామంకంగా కొనసాగేలా చూడాల్సిన బాధ్యత కార్యదర్శులపైనే ఉందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో ఎంపీడీవో సురేందర్ ఎంపీవో రవీంద్ర ప్రసాద్ ల సహకారాన్ని అభినందించారు. ప్రస్తుత నియోజకవర్గంలో 4500 పైగా



ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఉచిత విద్యుత్తు రైతు భరోసా రుణమాఫీ లాంటి సంక్షేమ పథకాలను అమలు చేసిందని తెలిపారు. వర్షాకాలం సీజన్లో గ్రామాల్లో ప్రజల ఆరోగ్య పరిరక్షణకు మండల వైద్య సిబ్బంది ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జి సురేందర్ ఎంపీ ఓ రవీంద్ర ప్రసాద్ మండల వైద్యాధికారి సురేష్ మండల విద్యాశాఖ అధికారి జయరాజు సిడిపిఓ నారపరాజు దయామని మండల వ్యవసాయ అధికారి బట్టు అశోక్ కుమార్ బి వెంకట్ నాయక్ ఇన్చార్జి తాసిల్దార్ కృష్ణయ్య రాష్ట్ర మహిళా కాంగ్రెస్ నాయకురాలు పగడాల మంజుల పెడమర్తి వెంకటేశ్వర్లు డబ్ల్యూ ఎస్ ఏ ఈ సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు మాజీ ఎంపీపీ దేవల నాయక్ జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతిరావు నరేంద్రరావు గుగులోతు భీముడు నాయక్ మేదరి వీర ప్రతాప్ టోనీ అడ్డగోడు ఐలయ్య రామ్మూర్తి నాయక్ వీఆర్ఏఈ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# వానాకాలంలో అధిక సాంద్రత పత్తి సాగుపై వీడియో కాన్ఫరెన్స్

- రైతులంతా పాల్గొనాలి
- కామేపల్లి ఏవో బి.తారాదేవి

కామేపల్లి, జూలై 7 ప్రభాతవార్త:

కామేపల్లి మండల పరిధిలోని కామేపల్లి,కొమ్మినేపల్లి,పాత లింగాల రైతు వేదికలలో రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ ను మంగళవారం ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి బి.తారా దేవి సోమవారం తెలి పారు.వానాకాలంలో అధిక సాం ద్రత పత్తి సాగు,ఉద్యాన వ్యవ సాయ విద్యాలయం,ఆయిల్ పామ్ సాగు పై రైతులకు శాస్త్ర వేత్తల సలహాలు,సూచనలు చేస్తారని తెలిపారు.మండల పరిధిలోని రైతులు పాల్గొని రైతు నేస్తం వీడియో కాన్ఫరె న్స్ ను విజయవంతం చేయాల ని కోరారు. రైతులు తమ సందే హాలను కూడా నివృత్తి చేసుకో వచ్చని అన్నారు. ఈ సదవకా శంను సద్వినియోగం చేసుకో వాలని ఆమె కోరారు.



# తల్లిదండ్రులు పిల్లలపై జాగ్రత్త వహించాలి

- తహసీల్దార్ అరుణ

కొణిజర్ల జూలై 07 ప్రభాతవార్త:

వర్షాల దృష్ట్యా ప్రజలు, రైతులు,తల్లిదండ్రులు తమ పిల్లలపై జాగ్రత్తలు తీసుకోవాలని స్థానిక కొణిజర్ల మండల తహసీల్దార్ నారపోగు అరుణ సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వారి ఆదేశాల్లో భాగంగా సోమవారం తహసీల్దార్ అరుణ మాట్లాడుతూ ప్రస్తుత వర్షాకాల సీజన్ అనగా జూలై, ఆగస్టు, సెప్టెంబర్ మాసములలో వర్షాలు అధికముగా పడుతాయని, తల్లిదండ్రులు మీమీ పిల్లలను వాగులు, చెరువులు, వర్షాధార బావులు,కరెంటు స్తంభాలు, ఇనుప వస్తువులను వాటి వల్ల కలిగే అనర్థాలను పిల్లలకు అర్థమయ్యే రీతిలో చెప్పి అవగాహన కల్పించి, కట్టడి



చేయాలని,వర్షాలు వచ్చినపుడు వాగులు దాటడం, వాగులు , చెరువులు దగ్గర సెల్ఫీలు దిగడం, చెరువులు దగ్గర చేపలు పట్టడం , ఈతకు వెళ్ళడం,పశువుల మేతకు చెరువులు, వాగుల దగ్గరికి పిల్లలను పంపడం వంటి పనులను ప్రోత్సహించ వద్దని,కచ్చితంగా పిల్లల రక్షణ బాధ్యతను తల్లిదండ్రులు తీసుకొని వారి విలువైన ప్రాణాలు కాపాడుకోవాలని కోరి, ప్రజలు రైతులు కూడా వర్షాల పట్ల తగు జాగ్రత్తలు వహించాలని, ప్రజలందరూ మీ వంతు బాధ్యతగా అన్ని గ్రామాలలో అందరికి అర్థమయ్యేలా అవగాహన కల్పించి కృషి చేయాలని కోరినారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

# పువ్వాళ్ళ దుర్గాప్రసాద్‌కు స్వాగతం పలికిన వైరా పట్టణ కాంగ్రెస్ నాయకులు

వైరా, జూలై 07, ప్రభాతవార్త:



ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ స్థానిక సంస్థల ఎన్నికల గురించి జిల్లావ్యాప్తంగా మండల కేంద్రాల నుంచి గ్రామస్థాయిల్లో సమీక్ష సమావేశాలు నిర్వహించాలని ఖమ్మం జిల్లా కేంద్రాల నుంచి భారీ కాన్వాయ్‌తో బయల్దేరారు. వైరా మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు కాంగ్రెస్ నాయకులు స్వాగతం పలికి హారతిచ్చి సన్మానం చేశారు. ఈ సందర్భంగా పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, ఎమ్మెల్సీ రాయల నాగేశ్వరరావు, పిసిసి ప్రధాన కార్యదర్శి నూతి సత్యనారాయణతో కలిసి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానని, ప్రజా సంక్షేమాల కోసం పనిచేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, బోళ్ళ గంగారావు, పమ్మి అశోక్, పల్లపు కొండలు, ఫనితి శ్రీను, శీలం చంద్రశేఖర్‌రెడ్డి, గుడిపూడి సురేష్, దార్న రాజశేఖర్, బత్తుల శ్రీను, వీరంశెట్టి సీతారాములు, తోటకూర గోపి, తేళ్ళూరి వీరయ్య, ఆది ఆనందరావు, బందారు నాగరాజు, నారపోగు రవి, మెరుగు వెంకటి, దురిశెట్టి నర్సింహారావు, భూక్యా రాముడు తదితరులు పాల్గొన్నారు.

# స్నేహితుని కుటుంబానికి లక్ష మూడు వేలు ఆర్థిక సహాయం



కారేపల్లి జూలై 7 ప్రభాతవార్త:

తమతో పాటు చదువుకున్న స్నేహితుడు అనారోగ్యంతో మృతి చెందడంతో వారి కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు 10వ తరగతి స్నేహితులు. సింగరేణి మండల పరిధిలోని గుంపెల్ల గూడెం గ్రామానికి చెందిన బాధావత్ వీరన్న (36) గత నెల 6 న అనారోగ్యంతో మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న స్నేహితులు, తమతో పాటు మాదారం కె.వి విద్యానికేతన్ లో పదవ తరగతి వరకు చదువుకున్న స్నేహితులందరూ కలిసి రూ.1 లక్ష 3 వేలు ఆర్థిక సహాయం అందించారు. ఆ పైకాన్ని స్నేహితుడి భార్య కవిత పేరు మీద మాదారం ఎస్బిఐ నందు గ్రామ పెద్దల సమక్షంలో ఫిక్స్ డిపాజిట్ చేయించారు.ఎన్నారై స్టూడెంట్స్ వద్దే ఉపేందర్, ఉన్నం ఉపేందర్, ఉదయ్ కుమార్, నాగండ్ల లక్ష్మణ్, స్పందన, రజిని, పావని, రమేష్ నరేష్, సత్యనారాయణ, సురేష్, లచ్చు, వీరు, బాలు, నాగేష్, చక్రం వీరన్న, గోవిందు, ఉమారావు, కోటేష్, డా. రవి, కిషోర్, రఘు, బోద రమేష్, రాజేష్, పోలీస్ రమేష్ తదితరులు సహాయం అందజేశారు.



# రైతు మహిళా కూలీలతో కలిసి భోజనం చేసిన... డాక్టర్ మట్టా

**- ఇందిరమ్మ పాలనలోనే పథకాలు అందుతున్నాయి మహిళలు**

*సత్తుపల్లి జూలై ప్రభాతవార్త :*





సత్తుపల్లి నియోజకవర్గం పరిధిలోనికల్లూరు మండల పర్యటన లో సోమవారం రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద విజయ్ కుమార్ కల్లూరు నుండి కప్పలబంధం మార్గ మధ్యలో వ్యవసాయ పనులు చేస్తున్న రైతు మహిళా కూలీలతో ఆగి వారితో కలిసి వారు తెచ్చుకున్న క్యారేజీ భోజనం చేసి వారితో కొద్దిసేపు ముచ్చటించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో వారికి అందుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి మహిళలను అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు, 200 యూనిట్లు వరకు ఉచిత కరెంట్, ఉచిత బస్సు ప్రయాణం,500 రూపాయలకే గ్యాస్ బండ ఇలా అన్ని పథకాల గురించి మహిళలని అడగగా వారు అన్ని అందుతున్నాయని ఆనందంగా డాక్టర్ మట్ట దయానంద్ విజయకుమార్ కు వివరించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన పథకాలు గురించి మహిళల చాలా ఆనందంగా, కాంగ్రెస్ ప్రభుత్వం లోనే నిజమైన పేదవాడికి పథకాలు అందుతున్నాయని, గత బి ఆర్ ఎస్ పార్టీ పాలన లో పేదవాడికి ఒక్క పథకం కూడా అందలేదని, నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో పది సంవత్సరాల తర్వాత పేద వాడి ఇంటి కల నెరవేర్చారు అని, కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అన్ని అర్హులు గల ప్రజలకు గ్రామాల్లో పట్టణాల్లో అందుతున్నాయని, ప్రతి గ్రామంలో అభివృద్ధి జరుగుతుందని అని మహిళా కూలీలు డాక్టర్ మట్టా దయానందుకు సంతోషంగా తెలియజేసారు.అలా సరదాగా కాసేపు వారితో గడిచిన తర్వాత ఒక అన్నలాగా కూలీ పనికి వచ్చిన మహిళలతో కలిసి వారు తెచ్చుకున్నటువంటి క్యారేజీ లోని అన్నం ను ప్రేమగా తిన్న డాక్టర్ మట్టా దయానంద్ సత్తుపల్లి నియోజకవర్గంలో నిత్యం 24 గంటలు ప్రజల్లో అందుబాటులో ఉంటూ, ప్రజలను ప్రేమతో పలకరిస్తూ, వారి కష్టనష్టాల సుఖాల్లో తోడుగా ఉంటున్న సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ లు ఈ నియోజకవర్గం లో మాతో కలిసి ఉండటం మా అదృష్టం అని వ్యవసాయ మహిళా కూలీలు ఆనందాన్ని వ్యక్తం చేశారు.కడుపునిండా ప్రేమతో భోజనం పెట్టిన అక్కాచెల్లెళ్లకు డాక్టర్ దయానంద్ ధన్యవాదాలు తెలియజేశారు. ఆయన వెంట కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ చౌదరి, స్థానిక కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.




# లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలి...

**- జూలై 9 సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి....**

**- వామపక్ష, సిఐటియు, ఆధ్వర్యంలో మోటార్ సైకిల్ ర్యాలీ...**

*పెనుబల్లి, జూలై 07, (ప్రభాతవార్త :*



లేబర్ కోడ్ లను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ స్థానిక చలమల సూర్యనారాయణ భవనం నుండి రింగ్ సెంటర్ మీదుగా అంబేద్కర్ విగ్రహం నుండి హై స్కూల్ గవర్నమెంట్ హాస్పిటల్ నుండి ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్, నుండి సెంటర్ వరకు సిపిఐ, సిపిఎం, యం యల్, మాస్ లైన్ అఖిలపక్షాల ఆధ్వర్యంలో మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని ఉద్దేశించి సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు చలమాల విఠల్ రావు మాట్లాడుతూ నాలుగు లేబర్ కోడ్ వెంటనే రద్దు చేయాలని, నెలకు కనీస పెన్షన్ 9000 ఇవ్వాలని, అసంఘటిత కార్మికులు, వ్యవసాయ కార్మికులతో సహా అన్ని తర్వాత కార్మికులకు సామాజిక భద్రత కల్పించాలన్నారు. కనీస వేతనం 26,000గా నిర్ణయించాలని, పాత పెన్షన్ పథకాన్ని పునరుద్ధరించాలని, ఎన్. పి. ఎస్, యు.పి.ఎస్ రద్దు చేయాలన్నారు. విద్యుత్ సవరణ బిల్లు 2022ను ఉపసంహరించుకోవాలని, విద్యుత్ ప్రైవేట్ ఆపాలని, ప్రీ పెయిడ్ స్మార్ట్ మీటర్లు పెట్టకూడదన్నారు. ఈ సమస్యల పరిష్కారం కోసం జులై 9న జరిగే సమ్మెను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్ మాస్ లైన్ జిల్లా కమిటీ సభ్యులు బీరెల్లి లాజర్, సిపిఐ మండల నాయకులు పొదిలి భాస్కర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు గాయం తిరుపతరావు, తడికమళ్ళ చిరంజీవి, రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు చలమాల నరసింహారావు, నల్లమల్ల అరుణ ప్రతాప్, కండే సత్యం, సిఐటియు నాయకులు గుడిమెట్ల బాబు,తాండ్ర రాజేశ్వరరావు, చిట్టి మొదలు కృష్ణ, మేకల బాజీ, రవీంద్ర, చిల్లి ముంత సీతారాములు, పోతిని సత్యనారాయణ, మిద్దె స్వామి తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి...

**- జేపీసీ నాయకుల పిలుపు జే.వి.ఆర్ ఓసి, కిష్టారం**

**ఓసి, జే.వి.ఆర్ సి.హెచ్.పిలో గెట్ మీటింగ్**

*సత్తుపల్లి జూలై 7 ప్రభాతవార్త :*



కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా జులై 9న జరిగే సమ్మెను జయప్రదం చేయాలని జేపీసీ నాయకులు పిలుపునిచ్చారు. సోమవారం సత్తుపల్లి జే.వి.ఆర్ ఓసి, కిష్టారం ఓసి, జే.వి.ఆర్ సి.హెచ్.పి లలో జరిగిన సమావేశంలో ఏఐటీయూసీ, ఐఎన్టియూసి, సిఐటియు, టిబిజికెఎస్ నాయకులు హాజరైయ్యారు. జే.వి.ఆర్ ఓసి, కిష్టారం ఓసి, జే.వి.ఆర్ సి.హెచ్.పి ఐఎన్టియూసి పిట్ కార్యదర్శిలు రామారావు, బాలాజీ, నాగేశ్వరరావు ల అధ్యక్షతన జరిగిన జేపీసీ మీటింగ్‌లో ఐఎన్టీయూసీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజన్, ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతికుమార్ ఏఐటియుసి, సెంట్రల్ కమిటీ మెంబర్ జి.వీరస్వామి, బ్రాంచ్ కార్యదర్శి మల్లికార్జున్, సముద్రాల సుధాకర్, సిఐటియు బ్రాంచ్ కార్యదర్శి విజయగిరి శ్రీనివాస్, నరసింహారావు, టీబీజీకేఎస్ మాదాసి ఈశ్వర్, అశోక్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కొత్త లేబర్ కోడ్స్ ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేసారు. 44 కోడ్స్‌లను 4 కోడ్స్ కుదించి, విభజించి, కేంద్రంలోని మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చాక కొత్త లేబర్ కోడ్‌లను అమలు చేయాలని ప్రయత్నాలు చేస్తుందని ఆరోపించారు. ఈ కొత్త లేబర్ కోడ్స్ కార్మిక హక్కులను హరిస్తాయని వీటి అమలు ప్రతిపాదనలను ఉపసంహరించుకోవాలని, దేశవ్యాప్తంగా కార్మిక వర్గం ఆందోళన చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్మికుల భవిష్యత్తు, వారి పిల్లల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని, సింగరేణి సంస్థను కాపాడుకుంటూ కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న నల్ల చట్టాలకు వ్యతిరేకంగా కేంద్ర కార్మిక సంఘాలు రాష్ట్ర, ప్రాంతీయ కార్మిక సంఘాలు కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా జరిగే ఈ సమ్మె ను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఐఎన్టీయూసీ, ఏఐటీయూసీ, సిఐటియు, టీబీజీకేఎస్, ఐఎఫ్టియు నాయకులు, కార్యకర్తలు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# దేశ వ్యాప్త సమ్మెకు కార్మికులంతా సంఘటితం

**- ఏఐటీయూసి**

*కల్లూరు, జులై 07, (ప్రభాతవార్త:*



కల్లూరులో సోమవారం ఏఐటియూసి ఆధ్వర్యంలో కార్మిక సంఘాల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు వేము రాంబాబు, సిపిఐ మండల కార్యదర్శి దామాల దయాకర్‌రావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగ లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా జులై 9న జరిగే దేశ వ్యాప్తంగా జరిగే సమ్మెను కార్మికులు ఏకమై జయప్రదం చేయాలని కోరారు. ఈ సందర్భంగా సోమవారం మధ్యాహ్న భోజన కార్మికులు, పారిశుద్ధ్య కార్మికులు, ఆసుపత్రి కార్మికులు సమ్మె నోటీసును అధికారులకు అందజేసి సమ్మె సైరన్ మోగించారు. ఈ కార్యక్రమంలో ఊడల కృష్ణ, చింతపంటి శ్రీనివాసరావు, మారేష్, అంజలి, రాధా, రఘు, జగదీష్, శ్రీనివాసరావు, విఓఏల సంఘం నాయకులు నాగమణి, నీలవేణి, కార్మికులు సత్యవతి, రాణి, కుమారి, అనూష, భద్రయ్య, పిచ్చయ్య, రమ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు బ్యాక్‌లు, ప్లేట్స్ అందజేసిన మట్టా దయానంద్

**- ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణ పనులు పరిశీలన**





*కల్లూరు, జులై 07, (ప్రభాతవార్త:*

మండల పరిధిలోని కప్పలబంధం గ్రామంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణ పనులను రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్ సోమవారం పరిశీలించారు. అలాగే కప్పలబంధం గ్రామ ప్రభుత్వ పాఠశాలలో పెద్దలు, దాత జిల్లేళ్ళ భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్, ప్లేట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఎఎంసి చైర్మన్ భాగం నీరజా ప్రభాకర్ చౌదరి, పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.



## 8న జరిగే పిడిఎస్‌యు జిల్లా జనరల్ కౌన్సిల్‌ను జయప్రదం చేయండి

**- పిడిఎస్‌యు జిల్లా నాయకులు జి.ప్రసాదు**

నేలకొండపల్లి, జూలై 7 ప్రభాతవార్త :

ఈ నెల 8వ తేదీన ఖమ్మంలో జరుగనున్న పి.డి. ఎస్. యు జిల్లా జనరల్ కౌన్సిల్ సమావేశంను జయప్రదం చేయాలని పి.డి.ఎస్ .యు జిల్లా నాయకులు జి.ప్రసాదు పిలుపు నిచ్చారు. సోమవారం నేలకొండపల్లి నందు స్థాని క పి.డి.ఎస్ .యు కమిటీ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పి.డి.ఎస్. యు జిల్లా నాయకులు జి. ప్రసాదు మాట్లాడుతూ విద్యార్థుల సమస్యల పరిష్కారించడంలో పాలక ప్రభుత్వాలు తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని ఆయన విమర్శించారు. సమస్యల పరిష్కారం కోసం విద్యార్థులు ఉద్యమించాలని




ఆయన చెప్పారు. పి.డి.ఎస్ .యు జిల్లా జనరల్ కౌన్సిల్ సమావేశంలో విద్యావంతులు ,సామాజిక వాదులు ,విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్ .యు మండల నాయకులు ప్రేమ్ కుమార్, వేణు, దీపక్, ప్రదీప్, యశ్వంత్, వినయ్, పృథ్వి, సందీప్, ప్రసాద్,అశోక్ స్టాలిన్, నరేందర్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మగూడెం ప్రభుత్వ పాఠశాలకు రూ.20 వేలు విలువ గల నోటు పుస్తకాలు వితరణ

నేలకొండపల్లి, జూలై 7 ప్రభాతవార్త :

అమ్మగూడెం ఎం.పీ.పీ.ఎస్ పాఠశాలకు ఖమ్మం నగరంకు చెందిన దాత చిక్కుళ్ళ శ్రీకాంత్ స్వచ్ఛందంగా పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు సోమవారం రూ.20 వేలు విలువ గల నోటు పుస్తకాలు వితరణగా అందచేసారు. దాత చిక్కుళ్ళ శ్రీకాంత్ ను నేలకొండపల్లి మండల విద్యాశాఖ అధికారి బి.చలపతిరావు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి. వెంగళరావు,



ఉపాధ్యాయులు జ్యోతిర్మయి, అమ్మగూడెం పంచాయతీ కార్యదర్శి హరీష్, గ్రామ పెద్దలు, విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## తప్పిదాలకు తావు లేకుండా ఓటర్ జాబితాను పకడ్బందీగా నిర్వహించండి

**- పాలేరు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి రాజేశ్వరి**

తిరుమలాయపాలెం, జూలై 07 (ప్రభాతవార్త):

ఓటర్ జాబితాను ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని పాలేరు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి రాజేశ్వరి అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఓటర్ జాబితాను పకడ్బందీగా నిర్వహించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం ఢిల్లీలో నిర్వహించిన అవగాహన సదస్సు కు తెలంగాణ రాష్ట్రంలో పలు జిల్లాల కలెక్టర్లతోపాటు ఖమ్మం జిల్లా కలెక్టర్ దురిశెట్టి నవదీప్ పాల్గొన్నారు అని ఆమె తెలిపారు. ఓటర్ జాబితాలో ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా పకడ్బందీగా ఓటర్ జాబితాను సిద్ధం చేసేందుకు బిఎల్ఓ లకి జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఆమె తెలిపారు. తిరుమలాయపాలెం రైతువేదికలో మండల పరిధిలోని 32 మందికి బిఎల్ఓ లకు అవగాహన సదస్సులో ఆమె పాల్గొని బిఎల్ఓ లకు పలు సూచనలు చేశారు. గతంలో చేసిన ఓటర్ జాబితాలో తప్పులు మళ్ళీ పునరావృతం కాకుండా పకడ్బందీగా నిర్వహించాలని ఆమె సూచనలు ఇచ్చారు. కొత్త ఓటర్లు మృతి చెందిన ఓటర్ వివరాలు స్థాన చలనం కలిగిన ఓటర్ల వివరాలు ప్రతి ఒక్కటి ఓటర్ జాబితాలో పొందుపరచాలని తుది జాబితాను



సిద్ధం చేసేందుకు అధికారులు అంతా సంసిద్ధం కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ లూథర్ విల్సన్, డిప్యూటీ తాహసిల్దార్ సుధీర్, పంచాయతీ కార్యదర్శులు అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.



## 10 గంటల పనిదినాల జీవో 282ను ఉపసంహరించుకోవాలి

**-జీవో కాపీలను దగ్ధం చేసిన అఖిలపక్ష పార్టీలు, కార్మిక ప్రజాసంఘాలు**

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :

కేంద్ర ప్రభుత్వం అమల్లోకి తెచ్చిన 10 దినాలను రాష్ట్ర ప్రభుత్వం అమలుపరుస్తూ జీవో విడుదల చేయడం కార్మిక చట్టాలను కాల రాయడమేనని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక సంక్షేమాన్ని గాలికి వదిలి వారి శ్రమను కార్పొరేట్లకు దోచిపెడుతున్నాయని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎం.బి.నర్సా రెడ్డి, పట్టణ కన్వీనర్ బండారు శరత్ బాబు, ఏఐటీయూసీ పట్టణ కన్వీనర్ కే.శ్రీనివాసరావులు అన్నారు. తక్షణం జీవో నెంబర్ 282ను ఉపసంహరించుకోవాలని అఖిలపక్ష పార్టీలు కార్మిక సంఘాలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో 10 గంటల పని దినాలు పెంచుతూ ఇచ్చిన జీవో 282జీవో కాపీలు దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, సిపిఐ పట్టణ కన్వీనర్ మా రెడ్డి శివాజీ, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నాయకులు కెచ్చల కల్పన, టిఆర్ఎస్ పట్టణ నాయకులు తుమ్మలపల్లి ధనేశ్వరరావు, సిపిఐ పట్టణ కార్యదర్శి మా రెడ్డి శివాజీ, బిఆర్ఎస్ పట్టణ సిఐటియు పట్టణ, ఐఎన్ టి యు సి పట్టణ నాయకులు మాధవరావు, ఏఐటీయూసీ పట్టణ కన్వీనర్ కంభంమెట్టు శ్రీనివాసరావు, ఐద్వా జిల్లా అధ్యక్షులు డి సీతాలక్ష్మి,టిఆర్ఎస్ నాయకులు కోటగిరి ప్రమోద్‌కుమార్, జై ప్రేమ్ కుమార్, కే.సీతామహాలక్ష్మి, సిపిఐ నాయకులు ఏపూరి వెంకటేశ్వరరావు, శోభన్ బాబు, చంటి, ఉమాదేవి, ఐద్వా నాయకులు నాదెళ్ల లీలావతి,పూర్ణ, గౌతమి,సుబ్బలక్ష్మి, సిఐటియు నాయకులు వై వెంకట రామారావు, నాగరాజు, అజయ్ కుమార్, భూపేంద్ర,పెయింటర్ వర్కర్ సీనియర్ నాయకులు జాకీ, రాడ్ బెండింగ్ నాయకులు రాజబాబు, బిల్డింగ్ వర్కర్ సీనియర్ నాయకులు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## రైతు పొలంలో గంజాయి ప్యాకెట్‌లు లభ్యం

**- స్వాధీనం చేసుకున్న పోలీస్‌లు**

దమ్మపేట, జ్యూలై 7 ప్రభాతవార్త:

మండల శివారు ఓ రైతు పామాయిల్ తోటలో సోమవారం 44 గంజాయి ప్యాకెట్‌లు లభ్యమయ్యాయి. అచ్యుతాపురం గ్రామానికి చెందిన గుజ్జుల వెంకటేశ్వరరావు అనే రైతు పామాయిల్ తోటలో గల పంటకాలువ నందు ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు గంజాయి పడేశారని గుర్తించి పోలీస్‌లకు సమాచారం ఇవ్వడం జరిగింది. దీంతో ఎస్ఐ సాయికిషోర్ రెడ్డి సిబ్బందితో ఆ తోట ప్రదేశానికి వెళ్ళి ఎన్‌డిపిఎస్ చట్టం ప్రకారం గంజాయిని



సీజ్ చేశారు. 44 ప్యాకెట్‌లకు సంభంధించి 92 కేజీలు ఉండగా దీని విలువ రూ.46లక్షల వరకూ ఉంటుందని పోలీస్‌లు తెలిపారు.




## కార్మిక రాజ్యస్థాపనే కమ్యూనిస్టుల లక్ష్యం

**- వర్గ పోరాటాల ద్వారానే సోషలిస్టు సమాజ నిర్మాణం సాధ్యం**

**- సిపియం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, పాలేరు డివిజన్ ఇంచార్జ్ బండి రమేష్ వెల్లడి**

నేలకొండపల్లి, జూలై 7 ప్రభాతవార్త :




కార్మిక రాజ్యస్థాపనే కమ్యూనిస్టుల లక్ష్యమని సిపియం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, పాలేరు డివిజన్ ఇంచార్జ్ బండి రమేష్ వెల్లడించారు. సోమవారం నేలకొండపల్లి లోని రావెళ్ళ సత్యనారాయణ భవన్ నందు జరుగుతున్న రెండవ రోజు శిక్షణా కార్యక్రమంలో భాగంగా ఖిపార్టీ కార్యక్రమం విశిష్టతఖి అనే అంశంపై ఆయన తరగతి బోధించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ కమ్యూనిస్టు పితామహులు కారల్ మార్క్స్ ఎంగేల్స్ రచించిన ప్రణాళికనే ప్రపంచ మానవాళి విముక్తికి దిక్సూచి అని ఆయన అన్నారు. వర్గ పోరాటాల ద్వారానే కార్మిక రాజ్యస్థాపన సాధ్యమవుతుందన్నారు. ప్రజాస్వామిక విప్లవం సాధన లక్ష్యంగా కార్యకర్తలు కార్మిక వర్గ దృక్పథంతో ముందుకు సాగాలన్నారు. తద్వారా పార్టీ విశిష్టతను మరింత పెంచాలన్నారు. దేశంలో రాష్ట్రంలో పాలక ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై కార్యకర్తలు ప్రజలను చైతన్యవంతం చేస్తూ వర్గ పోరాటాలను విస్తృతంగా నిర్వహించాలని పిలుపు నిచ్చారు. అనంతరం పార్టీ నిర్మాణం అనే అంశంపై సిపియం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్ర శ్రీనివాసరావు మాట్లాడుతూ అనేకమంది అమరవీరుల త్యాగాల పునాదులపై నిర్మితమైందే కమ్యూనిజం అన్నారు. కమ్యూనిస్టులు తాత్కాలిక అవసరాల కోసం కాకుండా సమ సమాజ నిర్మాణమైన లక్ష్యంగా దీర్ఘకాలిక ప్రయోజనాల కోసం ముందుకు సాగుతారన్నారు. రానున్న కాలంలో పాలక ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక, కర్షక ప్రజావ్యతిరేక విధానాలపై ఉధృతమైన ఉద్యమాలను నిర్మించేందుకు కార్యకర్తలు కంకణ బద్దులు కావాలని పిలుపు నిచ్చారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ అంతర్జాతీయ కార్మిక సంఘాలు, వివిధ పార్టీలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 9న చేపట్టిన సార్వత్రిక సమ్మెలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేసేలా కార్యకర్తలు కృషి చేయాలని ఆయన చెప్పారు. ఈ శిక్షణా తరగతులలో పార్టీ జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కేవీ రామిరెడ్డి, ఏటుకూరి రామారావు, రచ్చ నరసింహారావు, పకిడికత్తుల నాగేశ్వరరావు, బెల్లం లక్ష్మి, డేగల వెంకటేశ్వరరావు, దండా సూర్యనారాయణ, శీలం అప్పారావు, దుగ్గి నరసింహారావు, బొడ్డు మధు, రాసాల నవీన్, మందడపు మురళీకృష్ణ, కూరపాటి అప్పారావు, బలుసు ప్రమీల, భూక్య కృష్ణ, ఆలగడప అంజయ్య, వల్లంచెట్ల భాస్కరరావు, మందడి కోదండ రామారావు, చావా రామయ్య, సామాల మల్లిఖార్జునరావు, వివిద గ్రామాల సిపియం శాఖ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



# మొక్కలు నాటే కార్యక్రమంలో ప్రజలు పాల్గొనాలి





## వనమహోత్సవంలో మొక్కలు నాటిన మంత్రి తుమ్మల

**లక్ష్మీ మ్రదేవిపల్లి జూలై 7 ప్రభాతవార్త:**
"వనమహోత్స వం" కార్యక్రమ ప్రారంభోత్సవం సందర్భంగా తెలంగాణ అగ్రికల్చర్ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో లక్ష్మి మ్రదేవిపల్లి మండలం, హేమచంద్రాపురం బీట్, చాతకొండ సెక్షన్, కొత్తగూడెం రేంజ్ , డివిజన్, భద్రాద్రికొత్తగూడెం జిల్లా పరిధిలోగల 110 ఎకరాలలో మొక్కలు నాటడం జరిగినది. ఆనంతరం తెలంగాణ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ... తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన పచ్చదనం కోసం ప్రతిష్టాత్మకంగా మొదలుపెట్టిన "వనమహోత్స వం" కార్యక్రమంలో పాల్గొనడం చాల సంతోషంగా వుంది, అటవీ అధికారులు పచ్చదనం పెంపొందించడంలో ఎంతో కృషి చేస్తున్నారు. ప్రజలందరూ పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమము ఏర్పాటు చేసిన అటవీ శాఖ అధికారులకు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమములో స్థానిక శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ... అటవీ అధికారుల సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ కి పార్టీ జిల్లా అటవీ అధికారి కృష్ణ గౌడ్ జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్ కోటేశ్వరరావు పాల్గొన్నారు.

# దరఖాస్తులకు క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలి

## గ్రీవెన్స్ డేలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్



**కొత్తగూడెం జూలై 7 ప్రభాతవార్త:**
ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తు క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ వేణుగోపాల్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందనతో కలిసి ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల నుండి దరఖాస్తులు స్వీకరించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేశారు.

**గ్రీవెన్స్ లో వచ్చిన ఫిర్యాదులు కొన్ని...**

1. కొత్తగూడెం సన్యాసి బస్తీకి చెందిన గోళ్ల రాహుల్ తాను శారీరక వికలాంగుడనని 2020 సంవత్సరం లో డిగ్రీ పూర్తి చేసి ఉన్నప్పటికీ ఉపాధి అవకాశాలు లేక కుటుంబం ఆర్థికంగా చాలా ఇబ్బందుల్లో ఉన్నదని తన పరిస్థితిని అర్థం చేసుకొని ఏదైనా ఉపాధి అవకాశం కల్పించాలని చేసిన దరఖాస్తును పరిశీలించిన అదనపు కలెక్టర్ తగు చర్యల నిమిత్తం జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారి కి ఎండార్స్ చేశారు. 2. ఇల్లందుకు చెందిన బైరి అనసూర్య తన ఇల్లు శిథిలావస్థలో ఉన్నదని, ఇందిరమ్మ ఇల్లు కొరకు దరఖాస్తు చేసుకున్నానని, మంజూరు చేసిన ఇల్లును తనకు 60 సంవత్సరాలు అని రద్దు చేశారని, తన స్థానంలో తన కుమారుడికైనా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం గృహ నిర్మాణ శాఖ పి డి కి ఎండార్స్ చేశారు. 3. పినపాక మండలం పోట్లపల్లి గ్రామానికి చెందిన ఆంబోజు వెంకటేశ్వర్లు గృహ జ్యోతి పథకం క్రింద ఉచిత కరెంటుకు దరఖాస్తు చేసుకొన్నానని కానీ ఇంతవరకు ఉచిత కరెంటు ఇవ్వడం లేదని తనకు గృహజ్యోతి పథకం కింద ఉచిత కరెంటు జీరో బిల్లు వర్తింప చేయగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్య నిమిత్తం విద్యుత్ శాఖ ఎస్ఈకి ఎండార్స్ చేశారు. 4. లక్ష్మీ మ్రదేవిపల్లి మండలం మైలారం గ్రామానికి చెందిన వంక లక్ష మ్రయ్య గ్రామపంచాయతీలో సర్వే నంబర్ 97/అ6 లో తనకున్న 1:20 కుంటలలో వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నానని సదరు భూమిలో కొంత భాగం ఇతరులు ఆక్రమించుకొని మమ్మల్ని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అట్టి భూమిని సర్వే చేయించగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్య నిమిత్తం లక్ష్మీ మ్రదేవిపల్లి తహసిల్దార్ కి ఎండార్స్ చేశారు. 5. మణుగూరు కు చెందిన బత్తుల రాములు సర్వే నెంబర్ 138/1559 లో ఒక ఎకరం 20 కుంటల భూమి ఉన్నదని దానికి రైతు భరోసా డబ్బులు కూడా వస్తున్నాయని అట్టి పొలం ప్రభుత్వ మెడికల్ కళాశాల ఏర్పాటులో పోతున్నదని తనకు వ్యవసాయమే జీవనాధారం మని, కావున తన భూమిని తనకు ఇప్పించగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్య నిమిత్తం ఓఎస్ ఈ సెక్షన్ పర్యవేక్షులకు ఎండార్స్ చేశారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కమిషనర్ గురుకుల హాస్టల్స్ సందర్శన

## - వసతులపై సమీక్ష జరిపిన మున్సిపల్ కమిషనర్



**ఖమ్మం కార్పొరేషన్ జులై 7 ప్రభాతవార్త**
ఖమ్మం నగరపాలక సంస్థ కమిషనర్ అభిషేక్ అగస్త్య సోమవారం పలు గురుకులాలను ప్రత్యక్షంగా సందర్శించారు. ఈ సందర్శనలో హాస్టల్‌ల్లో ఉన్న వసతులను సమగ్రంగా పరిశీలించడమే కాకుండా, అక్కడి విద్యార్థుల అవసరాలు, తగిన సౌకర్యాల లభ్యత వంటి అంశాలపై సవివరంగా సమీక్ష నిర్వహించారు. కమిషనర్ విద్యార్థులతో ప్రత్యక్షంగా మాట్లాడి, వారికి ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అనేది అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా హాస్టల్ లో టాయిలెట్లు, బాత్రూంల స్థితిగతులు, పడుకోడానికి బెడ్స్ అందుబాటులో ఉన్నాయా లేదా అనే విషయాలను తనిఖీ చేశారు. కొన్ని హాస్టల్స్ లో బాత్రూంలు సరిపడా లేవని గుర్తించడంతో, అక్కడ అదనంగా నిర్మించడానికి స్థలం ఉన్నదో లేదో స్వయంగా పరిశీలించారు. కమీషనర్ అధికారులకు హాస్టల్‌లో తక్షణం అవసరమైన సామగ్రి , బెడ్స్, , తాగునీరు, విద్యుత్ సదుపాయం, వంటి సౌకర్యాలపై పూర్తిస్థాయి నివేదిక సిద్ధం చేయమని ఆదేశించారు. అలాగే ఉన్న వసతులు మరింత మెరుగుపడేలా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్శనలో మున్సిపల్ అధికారులతో పాటు సంబంధిత విభాగాల అధికారులు కూడా పాల్గొన్నారు. విద్యార్థులు చదువుకు ప్రాధాన్యత ఇస్తూ, ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేలా అవసరమైన వసతులు ఉండేలా చూడాలని అన్నారు



# ప్రకృతి వైద్యానికి దక్కిన గౌరవం

## పాల్గొన్న ఎమ్మెల్యే, కలెక్టర్

**కొత్తగూడెం టౌన్ జూలై 7 ప్రభాతవార్త:**
గత పది సంవత్సరాల నుండి ప్రకృతి వైద్యం ద్వారా పేదలకు ఉచితంగా వైద్యాన్ని అందిస్తున్న హీలర్ జి. సుగుణారావును ప్రజాసంఘాల వేదిక ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి ఘనంగా పూలదండలతోసత్కరించి, శాలువాతో ఘనంగా సన్మానించారు. వివిధ రంగాలలో విశేష సేవలు అందించిన వారికి కొత్తగూడెం లోని కొత్తగూడెం క్లబ్లో ఏర్పాటు చేసికార్యక్రమానికి ముఖ్య అతిథి గా వైరా ఎమ్మెల్యే మాలోతు రామ్ దాసు నాయక్, గౌరవ అతిధి భద్రాద్రి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ప్రజా కవి జయరాజు, ప్రముఖ వైద్యులు వాసిరెడ్డి రమేష్ బాబు, వేదిక కన్వీనర్ జెబి శౌరి, నిర్వహణ కమిటీ సభ్యులు మారపాక రమేష్, యెర్ర కామేష్, కూసపాటి శ్రీనివాస్ అతిధులు బిక్కసాని నాగేశ్వరరావు, ధర్మారావు, నాగ సీతారాములు, మండే వీర హనుమంతరావు, మేదర వెంకట ముత్యం, గడ్డం రాజశేఖర్ తదితరుల చేతుల మీదుగా జ్ఞాపికను అందించారు. చిన్నారులు నైనిక రజ్వా , మహమ్మద్ ఆఫాన్ లు మొక్కలను అందించారు. కాగా తొలుత కన్వీనర్ జెబి శౌరి మాట్లాడుతూ.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో ప్రకృతి ఆశ్రమాన్ని నిర్వహిస్తూ ఆల్టర్నేటివ్ తెరపిస్టుగా ఉచితంగా వైద్యాన్ని సామాన్యులకు చేరువ చేయడమే కాకుండా సామాజిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నందుకు ఎంపిక చేసామని వెల్లడించారు.

# కేటీపీఎస్ 5,6 దశల కర్మాగారాలను సందర్శించిన టి జి జెన్కో డైరెక్టర్లు

**పాల్వంచ, జులై 7 ప్రభాతవార్త:**





పాల్వంచలోని కేటీపీఎస్ 5 6 దశల కర్మాగారాలను టీజీ జెన్కో డైరెక్టర్ లు వై రాజశేఖర్ రెడ్డి, బి లక్ష మ్రయ్య లు సోమవారం సందర్శించారు కర్మాగారంలోని ఐదో దశలో ఇటీవల ఓవరాల్ కార్యక్రమాలు పూర్తి చేసిన నేపథ్యంలో నూతనంగా డైరెక్టర్ నియమితుల డైరెక్టర్లుగా నియమితులైన ఇద్దరు మొట్టమొదటిసారిగా కేటీపీఎస్సీ సందర్శించారు. ఈ సందర్భంగా కర్మాగారంలోని ఉత్పత్తి పై ఇంజనీర్ తో సమావేశమయ్యారు యూనిట్ల పనితీరులు తదితర అంశాలపై క్షుణంగా చర్చించారు. డైరెక్టర్ల వెంట జనరేషన్స్ సి.ఈ రత్నాకర్, కే టి పి ఎస్ 5,6 దశల సిఈ ఎం ప్రభాకర్ రావు ఇంజనీర్లు కార్మికులు తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

## బి.ఎడ్ కళాశాలలో డీ.ఎడ్ సీట్లు అదనంగా పెంచాలి

**-ఎమ్మెల్యేకు జీఎస్‌పీ నాయకుల వినతి**



భద్రాచలంటౌన్, ప్రభాతవార్త ::

రాష్ట్రంలో ఒకే ఒక బీఏడ్ కళాశాల భద్రాచలంలో ఉన్నందున షెడ్యూల్ ఏరియాల నుండి అర్హులైన గిరిజన విద్యార్థిని విద్యార్థులు బీఈడీ, డీ.ఎడ్, టిటిసి కోర్సులు చదువుకోవడానికి వస్తున్న సందర్భంగా డీఎడ్‌లో అదనంగా సీట్లు పెంచాలని సోమవారం భద్రాచలం ఎమ్మెల్యే వెంకట్రావుకు గోండ్వానా సంక్షేమ పరిషత్ నాయకులు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ మాట్లాడుతూ .. డీ.ఎడ్ సీట్లు సరిపడా లేనందున పేద విద్యార్థులు ప్రైవేట్ కాలేజీలో పెద్ద మొత్తంలో ఫీజులు కట్టలేక మధ్యలోనే చదువును ఆపివేసే పరిస్థితి ఉన్నందున తక్షణమే ట్రైబల్ వెల్ఫేర్ గిరిజన సంక్షేమ శాఖ భద్రాచలం బిఈడి కళాశాలకు అదనంగా డీఎడ్ 50 సీట్లు పెంచేందుకు కృషి చేయాలని కోరారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే డా.తెల్లం ... ట్రైబల్ వెల్ఫేర్ కమిషనర్ హైదరాబాద్‌కు లేఖ రాస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో ఇర్పా ప్రకాష్, పూనెం వరప్రసాద్,పాలెం నాగరాజు పాల్గొన్నారు.

## కుసుమ హరినాథబాబా ఆలయం కూలిపోకుండా ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోండి



**-ఎమ్మెల్యే డా.తెల్లంకు దేవాలయ ట్రస్ట్‌బోర్డు నాయకుల వినతి**

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

రామాలయం మాడవీధుల విస్తరణలో భాగంగా ఇల్లు కూల్చివేత అనంతరం వంద సంవత్సరాల చరిత్ర గల శ్రీ కుసుమ హరినాథ్ బాబా దేవాలయం చుట్టూ ఉన్నటువంటి మట్టి జారడం జరుగుతుందని, దీని వలన దేవాలయం కూలిపోయే ప్రమాదం ఉందని భద్రాచలం శాసనసభ్యులు డా.తెల్లం వెంకటరావు దేవాలయ పాలకమండలి చైర్మన్, కమిటీ సభ్యులు విన్నవించారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు. దేవాలయం అభివృద్ధి గురించి ఎండోమెంట్ కమిషనర్, జిల్లా కలెక్టర్, జిల్లా మంత్రులు కలగజేసుకొని సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాలకమండలి చైర్మన్ ఎక్కండి శ్రీనివాసరావు, పాలకమండలి సభ్యులు తంబళ్ళ కృష్ణార్జున రావు, శ్రీరంగం నరసింహ చార్యులు, పునుగుపాటి సీత, తంగిళ్ళ సుజాత తదితరులు పాల్గొన్నారు.

## సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి

దమ్మపేట, జూలై 7 ప్రభాతవార్త:



కార్మిక చట్టాలు పునరుద్ధరించాలని, లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్‌చేస్తూ ఈనెల 9న జరిగే సార్వత్రిక సమ్మె ను విజయవంతం చేయాలని వామపక్ష కార్మిక సంఘాల నాయకులు పిలుపు నిచ్చారు. ఈ మేరకు సోమవారం వామపక్ష కార్మిక సంఘాలు నాయకులు సీఐటీయు, ఏఐటీయూసీ, టి యు సి ఐ కమిటీల ఉమ్మడి సమావేశం మండలపల్లి సుందరయ్య భవన్‌లో జరిగింది. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు పిట్టల అర్జున్, ధర్మ వీరబాబు మాట్లాడుతూ అనేక పోరాటాల త్యాగ ఫలితంగా తీసుకువచ్చిన చట్టాలను మార్చి మరల కార్మిక వర్గాన్ని బానిసవస్థలోకి తీసుకువెళ్లడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పనిచేస్తున్నాయని అన్నారు. కార్మిక కోడ్‌లను రద్దు చేయాలని కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, కార్మికులకు చట్టబద్ధ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు కొప్పుల శ్రీను, బత్తుల సాయి, తదితరులు పాల్గొన్నారు.

## హోటల్ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలి

**- ఎంపీడీవో రవీందర్ రెడ్డి**

దమ్మపేట రూరల్, జూలై 7 ప్రభాతవార్త :



వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో హోటల్ యజమానులు పరిశుభ్రతను పాటించాలని దమ్మపేట ప్రత్యేక అధికారి ఎంపీడీవో రవీందర్ రెడ్డి సూచించారు. సోమవారం గ్రామంలోని హోటల్స్ ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హోటల్ యజమానులకు హోటల్లోపల బయట పరిశుభ్రంగా ఉంచాలని, తినే పదార్థాలు తయారీకి వాడే నూనె స్వచ్ఛమైనది వాడాలని, వేపుడు పదార్థాలు తయారీకి వాడే నూనె ప్రతిరోజు మార్చాలని సూచించారు. డ్రైనేజీ పైన గాని హోటల్ ఎదురుగా గాని బోర్డులు వెంటనే తొలగించాలన్నారు. హోటల్లో చెత్తను బుట్టలో లేదా గోనె సంచిలో ఉంచి పంచాయతీ ట్రాక్టర్ వచ్చినప్పుడు అందించాలని అలా కాకుండా చెత్త రోడ్డు మీద వేసిన కాల్చిన పంచాయతీ నిబంధన ప్రకారం జరిమానా విధిస్తామని తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సంజీవరెడ్డి పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## గౌడ్ కులస్తుల సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి



కారేపల్లి జూలై 7 ప్రభాతవార్త :

గౌడ్ కులస్తుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సింగరేణి మండల గౌడ్ సంఘం నాయకులు పోల గాని శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమవారం వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గౌడ్ సంఘం నాయకులు పోలగానే శ్రీనివాస్ మాట్లాడుతూమాట్లాడుతూకార్మికుల సంక్షేమం కోసం కాటమయ్య సేఫ్టీ కిట్లు ప్రమాద బీమా పథకం అమలు చేయాలన్నారు. ప్రభుత్వ సొసైటీ సభ్యత్వాలు గీత కార్మికులకు అందజేయాలని అలాగే గౌడ సంఘం మండల కమ్యూనిటీ గదికి ఐదు గుంటల భూమి కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. గౌడ కార్మికులకు మండలంలోని రెండు విభాగాలుగా ఐదు ఎకరాల భూమిని తాటి ఈత చెట్ల కొరకు కేటాయించాలని డిమాండ్ చేశారు. గ్రామం లో జరిగే పరిస్థితులు సమీక్షించారు . ఈ కార్యక్రమంలో చీమలదారి సత్యం రవీందర్ గౌడ్ శ్రీను గౌడ్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## పత్తి పైపాటుగా డిఏపి, కాంప్లెక్స్ ఎరువులను రైతులు వాడొద్దు

**- కామేపల్లి ఏవో బి.తారా దేవి**

కామేపల్లి, జూలై 7 ప్రభాతవార్త:



కామేపల్లి మండలం ముచ్చర్ల రెవెన్యూ పరిధిలో రైతులు సా గు చేస్తున్న పత్తి పంటను మం డల వ్యవసాయ అధికారి బి. తారా దేవి సోమవారం క్షేత్రస్థా యిలో పరిశీలించారు.ఈ సంద ర్భంగా ఆమె రైతులకు పలు సూచనలు చేశారు.పత్తి పంట విత్తిన 20 నుంచి 25 రోజుల లో వచ్చే గడ్డి జాతి వెడల్పాకు కలుపు మొక్కలను నివారించ డానికి క్విజాలో ఫాప్ ఈథైల్ 2 మి. లీ + పైరిథియో బ్యాక్ సోడియం 1.25 మి. లీ లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాల ని,కలుపు మందులతో పాటు గా పత్తిలో సమయానుకూలం గా ప్రతి 15 రోజులకు ఒకసారి గొర్రు గుంటకలతో 60 నుంచి 70 రోజుల వరకు పలు దఫా లుగా అంతర కృషి చేసినట్లు యితే కలుపు నివారణతో పాటు పైరు పెరుగుదల బాగా ఉండి భూమిలో ఎక్కువ తేమ నిల్వ ఉండి తద్వారా అధిక దిగుబడులు పొదటానికి దోహ దపడుతుందని తెలిపారు. పత్తి పంటలో ఎరువుల యాజ మాన్యం కొరకు పత్తి విత్తిన 20,40,60,80 రోజులలో 25 కిలోలు యూరియా 10 మ్యూ రేట్ ఆఫ్ పొటాష్ ఎరువులను 4 సార్లు మొక్కలకు అందించా లని అన్నారు.పైపాటుగా డిఏ పి లేదా కాంప్లెక్స్ ఎరువులను వాడరాదని సూచించారు.ఈ కార్యక్రమంలో రైతులు ధారా వత్ దేవ్ సింగ్,సీతయ్య,రమే ష్,నాగమ్మ,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## కామేపల్లిలో ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం

**- మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు**

కామేపల్లి, జూలై 7 ప్రభాతవార్త:



కామేపల్లి మండల వ్యా ప్తంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సోమవా రం ఘనంగా నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్య క్షులు పాటిబండ్ల ప్రసాద్ మాది గ,జిల్లా నాయకులు పగిడిపల్లి ప్రభాకర్ మాదిగ ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా జెండా ఆవిష్క రించారు.వేడుకల విశిష్టతను వివరించారు.ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ జన్మదిన వేడుక లను కూడా ఘనంగా నిర్వ హించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.కృష్ణ మాదిగ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పాటిబండ్ల ప్రసాద్, పగిడిపల్లి ప్రభాకర్ మాట్లాడారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సాధించిన రిజర్వేషన్ ఫలాలు ఎస్సీ లోని 59 కులాలకు వారి వారి జనా భా నిష్పత్తి ప్రకారం పంచాలని డిమాండ్ చేస్తూ మందకృష్ణ మాదిగ 1994 జులై 7న ప్రకాశం జిల్లా ఈదుముడి గ్రామంలో ప్రారంభమైన దండోరా ఉద్యమం జిల్లాలు, మండలాలు, రాష్ట్రాలు దాటి భారత అత్యున్నత న్యాయస్థా నమైన సుప్రీంకోర్టు ద్వారా ఎస్సీలను ఏ బి సి డి లు గా వర్గీకరించుకోవచ్చని సుప్రీం కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్ర షూట్ తీర్పు ప్రకారం రాష్ట్రంలోని రెండు తెలుగు రాష్ట్రాల్లోని ఏబిసిడి వర్గీకరణ అమల్లోకి వచ్చిందని అన్నారు.ఈ వర్గీకరణ పోరా టం గత 31 సంవత్సరాలుగా జాతి హక్కుల కోసం,ఆత్మగౌర వం కోసం పోరాడుతూ సమా జంలోని అన్ని వర్గాల కోసం నిరంతరం పోరాటం చేసి ఎన్నో విజయాలు సాధించిన ఘనత ఎమ్మార్పీఎస్ ఉద్యమానికే దక్కిందన్నారు.వికలాంగుల పెన్షన్లు ,వృద్ధులు,వితంతుల పెన్షన్లు, ఆరోగ్యశ్రీ పథకం, ఎస్సీ ఎస్టీ ఉద్యోగస్తులకు ప్రమోషన్లు ,రిజర్వేషన్లు,రేషన్ కోట పెంపు దల, ఇతర అనేక డిమాండ్లు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ సా ధించిన విజయమన్నారు. అనంతరం మండలంలో గత 30 సంవత్సరాలుగా ఎమ్మార్పీ ఎస్ ఉద్యమానికి సహాయ సహకారాలు అందించిన పెద్దలకు శాలువాల ద్వారా సన్మానం చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల నాయకులు పగిడిపల్లి కాట య్య,కొండు రాంబాబు,పి. వెంకటేష్,గుండ్ల చిరంజీవి, మోదుగ ఆనందరావు,గుండ్ల వెంకన్న, దాసరి సురేష్,దాసరి వెంకన్న,మంద రవి,పాటిబండ్ల రమేష్,నండ్రు వెంకన్న,చిప్పల పల్లి రఘుపతి,గుండ్ల ఆనంద రావు,అశోక్,రమేష్,రాంబాబు, సుందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పానుగంటి ప్రథమ వర్ధంతి

**- దమ్మపేట ప్రెస్ క్లబ్ ఘన నివాళి**



దమ్మపేట రూరల్ జూలై 7 ప్రభాతవార్త : పానుగంటి సత్యం ప్రథమ వర్ధంతి సందర్భంగా దమ్మపేట ప్రెస్ క్లబ్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించింది. ఈ సందర్భంగా దమ్మపేట ప్రెస్ క్లబ్ చైర్మన్ అక్కం సత్యనారాయణ, సీనియర్ పాత్రికేయులు అడపా లచ్చయ్య దొర, చామర్తి సాయి ప్రసాద్ శాస్త్రి, పిట్టల రాంబాబు మాట్లాడుతూ చిన్న వయసులోనే రాజకీయ అరంగేట్రం చేసిన పానుగంటి ఐదు దశాబ్దాల పాటు మచ్చలేని రాజకీయ నాయకుడిగా ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేశారని ఎప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేశారన్నారు. కార్యక్రమంలో తోట మల్లేశ్వరరావు, ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.